ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
9-2-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 8 పేజీలు: 14 వెల: 8.00

**ఇజ్రాయెల్‌కు అమెరికా భారీ బహుమానం**

**ఈరోడ్ ఉప ఎన్నికలో డిఎంకె గెలుపు**

5లో



# ఢిల్లీకి 'డబుల్ఇంజన్'
## హస్తినలో మళ్లీ విరిసిన కమలం

| బిజెపి | ఆప్ | కాంగ్రెస్ |
|---|---|---|
| 48 | 22 | 0 |

**28 యేళ్ల తర్వాత ఢిల్లీ పగ్గాలు చేపడుతున్న బిజెపి**

**కేజ్రీవాల్, సిసోడియా సహా ఓటమిపాలైన ఆప్ దిగ్గజాలు**

**ఓటర్లపై ఎక్కువ ప్రభావం చూపిన లిక్కర్ స్కాం**

**బిజెపి పంచిన 'ఉచిత హామీల'తో అందలం అందించిన మహిళా ఓటర్లు**

**కేంద్రం, ఢిల్లీలో ఒకే ప్రభుత్వంతో అభివృద్ధి తారస్థాయికి చేరుతుందన్న బిజెపి నేతలు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశరాజధాని అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించింది.దాదాపు 28 ఏళ్ల తర్వాత ఎర్రకోటపై బిజెపి జెండా ఎగిరింది. మొత్తం 70 స్థానాల్లో 48 స్థానాల్లో గెలిచి మెజార్టీమార్కును సైతం దాటి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీకి కేవలం 22 స్థానాలు మాత్రమే దక్కాయి. ఇక పోతే శతాధికవర్షపార్టీ కాంగ్రెస్‌కు ఈసారి కూడా చుక్కెదురయింది. ఢిల్లీ ప్రజలు ఒక్కనియోజకవర్గంలో కూడా ఆదరించలేదు. మూడోసారి జరిగిన ఎన్నికల్లో కూడా ఆపార్టీ జీరోస్థానానికే పడిపోయింది. ఆపార్టీ ఉనికే లేకుండాపోయిందని చెప్పవచ్చు. ప్రధానిమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా అనుసరించిన వ్యూహాలతో బిజెపికి ప్రజలు పట్టం కట్టారు. 40 లక్షల ఓట్లు కలిగిన పూర్వాంచల్ ఓటర్లుకూడా 20 నియోజకవర్గాల్లో మోడీకే మొగ్గు చూపించారు. అందుకు అనుగుణంగా బీహార్,యూపిలకు చెందిన వారే ఎక్కువ ఉండటంతో ఆరాష్ట్రాల అగ్రనేతలను కూడా ప్రచారం లోక ి దించి ఓటర్లను ఆకర్షించారు. అన్నింటికంటే >>2

## అసెంబ్లీ తొలిసభలోనే
# కాగ్ నివేదిక ఇస్తాం

**బిజెపి వేడుకల్లో ప్రధాని మోడీ**

**అవినీతి పాలనకు ఇక విముక్తి**

**రాజధాని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా**

**ఆప్ చేతిలోనే యమున కలుషితం: ప్రధాని**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఢిల్లీప్రజలు దశాబ్దకాలం పాటు సాగిన అవినీతిపాలనకు విముక్తి కల్పించారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. యమునామాయీకిజై అన్న నినాదంతో ప్రధాని బిజెపి కార్యాలయంలో పెద్ద ఎత్తున జరిగిన వేడుకల్లో పాల్గొని అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు.

ఢిల్లీప్రజలు ఇపుడు ఎంతో ఉపశ మనంతో ఉల్లాసంగా ఉన్నార న్నారు. 21వ శతాబ్దంలో ఢిల్లీ ప్రజలు తమకు సేవచేసుకునే భాగ్యం కల్పించారని, ఆవి ధంగానే తాను ఢిల్లీ వాసులందరికీ లేఖరాసా >>2

## ఢిల్లీ సెక్రటేరియట్ సీజ్
### ఎల్‌జి ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశరాజధాని అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ పరాజయం వేళ అనూహ్యపరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ సచివాలయాన్ని సీజ్‌చేయాలని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కీలకనిర్ణయం ప్రకటించారు. ముందస్తు అనుమతి లేకుండా ఫైళ్లు రికార్డులను తొలగించవద్దని అన్నివిభాగాలకు ఆదేశాలు జారీచేసారు. ఆయన సూచనల >>2

## ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం
### ఓటమిపై మాజీ సిఎం కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 8:** ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును శిరసావహిస్తున్నామని ఢిల్లీమాజీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన మాట్లాడుతూ తమపార్టీ అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని ఇక నిర్మాణాత్మక ప్రతి పక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు సేవ లందిస్తుందని కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ ప్రజలతీర్పును శిరసావహించాల్సిందేనని అన్నారు. భారీ మెజార్టీతో విజయం సాధించడంపట్ల >>2

**ఢిల్లీ సిఎం రేసులో పర్వేష్‌సింగ్ వర్మ**

**కుంభకోణాలు, నాయకత్వ లేమితోనే ఓటమి: అన్నాహజారే**

2లో




శనివారం న్యూఢిల్లీలోని బిజెపి కార్యాలయం వద్ద కార్యకర్తల విజయోత్సవ హేల

# పదేళ్ల అరాచకానికి తెర

**ఢిల్లీ ఎన్నికల ఫలితాలు అవినీతి, అక్రమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు**

**డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల వల్ల వేగంగా అభివృద్ధి: సిఎం చంద్రబాబు**



**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ ఎన్నికల ఫలితాలు అవినీతి,అక్రమ ప్రభుత్వంపై సామాన్య,మధ్యతరగతి ప్రజల విజయానికి ప్రతీక అని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో అభివృద్ధి అనుహ్యంగా జరుగుతుందన్నారు. విశ్వవ్యాప్తంగా దేశంలో ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను మెచ్చుకుంటున్నారన్నారు. ప్రపంచపటంలో ఆర్దికంగా, సాంకేతికంగా భారతదేశం అత్యున్నత స్దాయిలో ఉండటానికి ప్రధాని నరేంద్రమోడీ విధానాలే కారణమన్నారు.ఢిల్లీలో అందుకు భిన్నంగా 10 ఏళ్ళకుపైగా అరాచక విధానాలతో, అభివృద్ధి నిరోధక పాలన సాగిందన్నారు.ఆర్థిక నేరాల్లో ఆప్ నాయకులు కీలకంగా ఉన్నారన్నారు. రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచారన్నారు. ప్రపంచ నగరాలకు దీటుగా నిలవాల్సిన ఢిల్లీని కేజ్రీవాల్ కాలుష్యనగరం మార్చారన్నారు. ఢిల్లీలోని తెలుగువారంతా బిజెపి అండగా నిలవడం అభినందనీయమన్నారు.తాము ప్రచారం చేసిన ప్రాంతాల్లో బిజెపికి విజయం అందించిన ఆయా నియోజకవర్గాల ప్రజలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల వలన దేశంలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు.ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం చారిత్రాత్మక ఘట్టంగా చంద్రబాబు అభివర్ణించారు.ఈ విజయం మొత్తం దేశ ప్రజల ను జాగృతం చేస్తోందన్నారు.ఢిల్లీ ఎన్నికల్లో కాం గ్రెస్ కనీస బోణి కొట్టకపోవడం ఆ పార్టీ పట్ల ప్రజలకు ఎంతఏహ్యాత ఉందో అర్ధమవుతుం దన్నారు.

**ఆప్‌ను ప్రజలు తిప్పికొట్టారు: కేంద్రమంత్రి పెమ్మసాని**

ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్‌పై పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకోలేదని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఏబీఎన్‌తో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. సంక్షేమం, తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని కేజ్రీవాల్ చూశారని విమర్శించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని అన్నారు. ఢిల్లీలో వెహికల్ పొల్యూషన్‌తో పాటు పొలిటికల్ పొల్యూషన్ ఉందని అన్నారు. బీజేపీ గెలుపుతో పొలిటికల్, వెహికల్ పొల్యూషన్ పోతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో >>2



## బిజెపి విజయం చరిత్రాత్మకం
### డి.సిఎం పవన్

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో 27 ఏళ్ళ తరువాత బిజెపి చారిత్రత్మక విజయం సాధించడం అపూర్వమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ఆ మేరకు ఆయన 'ఎక్స్' పోస్టులో స్పష్టం చేసారు.2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. నరేంద్ర మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకం. ఈ తరుణంలో ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కూటమి ఘనవిజయం సాధించడం >>2

### రాజధానికి అనుసంధానంగా
# కృష్ణానదిపై 9 వంతెనలు


**గుంటూరు, కృష్ణ, పల్నాడు, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాల్లో కొంతభాగంతో అతిపెద్దనగరంగా అమరావతి**

**ప్రణాళికలు రూపొందిస్తున్న ప్రభుత్వం**

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను దూరాభారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది.అనుసంధానంగా కృష్ణానదిపై మొత్తం తొమ్మిది వంతెనలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది, కృష్ణా, గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్, బాపట్ల జిల్లాల్లో కొంతభాగం కలిపి అతి పెద్దనగరంగా తయారవనున్నాయి. వీటి నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతి కొత్త రైల్వేలైన్‌తో సమానంగా వీటిని కూడా పూర్తిచేయాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలిసింది. అమరావతి ఔటర్ రింగు రోడ్డుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో వీలైనంత త్వరగా మిగిలిన పనులూ పూర్తి చేసుకునేందుకు వీలుగా ప్రణాళికలు రూపొందిస్తోంది. రాజధాని తూర్పుభాగంలో పెనమలూరు మండలం చోడవరం గుంటూరు జిల్లా రామచంద్రాపురం దగ్గర్లో ఇన్నర్‌రింగురోడ్డు వంతెన కట్టనున్నారు. కృష్ణా జిల్లా కాసరనేనివారిపాలెం గుంటూరు జిల్లా పెదకొండూరు మధ్య తూర్పు జాతీయ రహదారి బ్రిడ్జి రానుంది. వల్లూరుపాలెం మున్నంగి మధ్యలో జాతీయ రహదారి వస్తుంది. వీటికి దిగువలో పెనుమూడి వారధి కూడా ఉంది. కృష్ణానదిపై కొత్తగా నిర్మించే వంతెనలన్నీ ఒక్కో దానికి 10లేదా 15 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండనుంది. దీంతో ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం చెబుతోంది.

**కృష్ణానదిలో పర్యాటకానికి ప్రణాళిక**

కొత్తగా నిర్మించబోయే వంతెనలతోపాటు ఒకటీ రెండు బ్యారేజీలు నిర్మించడం ద్వారా నీటిని నిల్వ చేసి కృష్ణానదిలో వాటర్ ఎమ్యూజ్‌మెంట్ ఏర్పాటు చేయాలంటూ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా విడుదల చేసిన విజన్ 2020-21 డాక్యుమెంటులో ప్రస్తావించారు. దీనిలో భాగంగానే ప్రకాశం బ్యారేజీ నుండి అటు కృష్ణాజిల్లా(ప్రస్తుత ఎన్‌టిఆర్), గుంటూరు జిల్లావైపు తాడేపల్లి దగ్గర రిటెనింగ్ వాల్స్ నిర్మించి పర్యాటకం, నీటిలో బోటు షికార్లు ఏర్పాటు చేయాలనేది >>2



9-2pg2exHMNWJQE.qxdO/P:9-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1






శనివారం న్యూఢిల్లీలో ఆర్బీఐ సిబిడి సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

# ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తి రంగంలో 8 ప్రాజెక్టులు: సిఎం చంద్రబాబు

## సౌర, పవన, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ఏర్పాటుకు ఉత్తర్వులు

**విజయవాడ, ఫిబ్రవరి8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 8 సౌర, పవన, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రత్యామ్నయ విద్యుత్తు పునరుత్పత్తి రంగంలో ప్రభుత్వ పలు సంస్థల ద్వారా పెట్టుబడులు రప్పిస్తుందని ఆయన స్పష్టం చేసారు. "ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబు ఈ విషయం వెల్లడించారు. ఈ క్రమంలో సౌర, పవన, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిప్రభుత్వం వేర్వేరు ఉత్తర్వులు జారీచేసింది. ఎకోరెన్ ఎనర్జీకి చెందిన 4 విద్యుత్ ప్రాజెక్టులను ఇతర సంస్థ పేరిట బదలాయించేందుకు ప్రభుత్వం ఆమోదించింది. వైఎస్సార్ జిల్లా పెద్దముడియం, నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలాల పరిధిలోని ఎస్ఏఈఎల్ సోలార్ ఎంపెచ్‌పీ2 లిమిటెడ్ 300 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి, వైఎస్సార్ జిల్లా కొండాపురం మండలంలోని ఎస్ఏఈఎల్ సోలార్ ఎంపెచ్‌పీ 1 లిమిటెడ్ 300 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. అన్నమయ్య జిల్లా నందలూరు మండలం చింతలకుంట, మంటపంపల్లిలో 2 వేల మెగావాట్ల కొమ్మూరు పంప్డ్ హైడ్రో స్టోరేజ్ వపన్ ప్రాజెక్టును, మేఘా, ఇంజినీరింగ్ సంస్థకు కేటాయింపునకు అనుమతించారు. అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం గంగవరం గ్రామ పరిసరాల్లో టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ 400 మెగావాట్ల సోలార్ పవన్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గుజ్జిలిలో 1500 మెగావాట్లు, చిట్టంవలసలో 800 మెగావాట్లు కలిపి మొత్తం 2300 మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటుకు నవయుగ ఇంజినీరింగ్ కంపెనీకి అనుమతించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని కనగానపల్లి, రామగిరి మండలాల్లో కడప రెన్యువబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 231 మెగావాట్ల పవన పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆదేశాలిచ్చారు. అనంతపురం జిల్లాలోని శెట్టూరు, కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం మండల్లాల్లోని 178.20 మెగావాట్ల పవన్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనంతపూర్ రెన్యువబుల్స్ లిమిటెడ్‌కు అనుమతించారు. అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలోని కంబదూరు, రామగిరి మండలాల్లో 118.80 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆస్పరి రెన్యువబుల్స్‌కు ఆదేశాలిచ్చారు. కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలోని ఎకోరెన్ ఎనర్జీకి చెందిన 498.30 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును ఆయన రెన్యువబుల్ పవర్ పేరిట బదలాయిస్తూ ఆదేశాలిచ్చారు. రాళ్లఅనంతపురంలో ఉన్న ఎకోరెన్ ఎనర్జీకి చెందిన 201.30 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును 02 పవర్ ఎస్‌జీ2 లిమిటెడ్ పేరిట బదలాయించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఎకోరెన్ ఎనర్జీకి చెందిన 349.5 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును ఏంఎంపీఐస్ ఎనర్జీ బదలాయించారు. ఎకోరెన్ ఎనర్జీకి చెందిన శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లె మండలం మద్దెలచెరువు గ్రామంలోని 42.90 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును ఎన్ఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ పేరిట బదలాయించి, 50 మెగావాట్ల సోలార్, విండ్, హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతిస్తూ ఉత్తర్వు జారీచేశారు.

**సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ నెల 10 తేదీన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం ఈ నెల 10 తేదీన జరగనుంది. 229వ, 230వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు సచివాలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాది అక్టోబరు 17 తేదీన 228వ ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు సహా, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ సమావేశంలో చర్చించనున్నారు.

ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష చేయనున్నారు. 228వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టుపైనా ఎస్ఎల్‌బీసీలో చర్చించనున్నారు. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వనిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్ష చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్, డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ సమావేశంలో చర్చించనున్నారు. సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు హాజరు కానున్నారు.

# ఢిల్లీకి 'డబులింజన్'

>> ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాలకు బడ్జెట్‌లోచూపించిన తాయిలాలు కట్టిపడేసాయి. మధ్యతరగతి కుటుంబాలకు వార్షిక ఆదాయపన్ను పరిమితి 12 లక్షలకు పెంచుతూ బడ్జెట్‌లో ప్రకటించారు. ఇదే పెద్ద అస్త్రంగా ఢిల్లీలోపనిచేసింది. ఢిల్లీలో ఎక్కువశాతం మధ్యతరగతి వర్గాలే ఎక్కువ. వేతన జీవులకోసం 8వ వేతన సంఘం నియామకంప్రకటించి పెద్ద ఎత్తున ఓట్లు రాబట్టుకుంది. అంతేకాకుండా ఈఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకంగా నిలిచారు. 60 లక్షలపైచిలుకు ఉన్న మహిళా ఓటర్లు బిజెపికే పట్టం కట్టారు. నెలకు రూ.2500 సాయంతోపాటు గర్భిణీలకు 25వేల రూపాయల ఆర్థికసాయం ఓటర్లలో బలంగా నాటుకునిపోయింది. ఢిల్లీలో నిరంతరం కేంద్రంతో వివాదం, లెఫ్టినెంట్ గవర్నర్‌తో వివాదం మద్యం కుంభకోణాలతో నిత్యం వార్తల్లో నిలిచిన ఆమ్ ఆద్మీపార్టీని ప్రజలు ఏవగించుకున్నారు. మహామహులంతా కూడా ఓటమి పాలయ్యారు. జైలుకు వెళ్లి వచ్చిననేతలందరినీ ఓటమి చవిచూపించారు. మాజీ సీఎం పార్టీ అధినేత అరవింద్‌కేజ్రీవాల్, మాజీ డిప్యూటిసిఎం మనిశ్‌సిసోడియా, ఆప్ ప్రభుత్వంలో ఆరోగ్యమంత్రిగాపనిచేసిన సత్యేంద్రజైన్ ముగ్గురినీ కూడా ఢిల్లీ ఓటర్లు ఇంటికి పంపించారు. ఇక అతిస్వల్ప మెజార్టీతో మాత్రమే ఢిల్లీ సిఎం అతిశి మొర్లేనా సింగ్ కల్కాజీ స్థానంలో గట్టెక్కారు. కేవలం నాలుగువేలపైచిలుకు ఓట్లే ఆమె మెజార్టీ సాధించారు. పోలింగ్‌ముగిసిన వెంటనేప్రకటించిన ఎగ్జిట్‌పోల్ సర్వేలు అన్నీ కూడా వాస్తవరూపం దాల్చాయి. 50సీట్లకుపైబడి వస్తాయని ప్రకటించినా ఏకైక అతిపెద్ద పార్టీగా రావడంఖాయం అన్న సర్వేలను ఢిల్లీప్రజలు నిజంచేసారు. అదేవిధంగా ఢిల్లీలో యువ ఓటర్లు, మొదటిసారి ఓటుహక్కుపొందిన ఓటర్లు కూడా కొంత కీలకంగా మారారు. కేంద్రంతో సఖ్యతతో కొనసాగుతూ అభివృద్ధికి పట్టం కట్టే పార్టీయే తమకు ముఖ్యమన్న భావన ఢిల్లీ ఓటర్లలో వ్యక్తం అయింది. అందువల్లనే ఢిల్లీప్రజలు భారతీయ జనతాపార్టీని అఖండమెజార్టీతో గెలిపించడంతో ఆపార్టీలో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. సుష్మస్వరాజ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన తర్వాత మళ్లీ ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాలేదు. దేశంలోని ఇతర రాష్ట్రాలపై ఫోకస్ పెంచిన బిజెపి ఢిల్లీని పెద్దగా పట్టించుకోలేదు. కాగా 2014 నుంచి ప్రధానిగా మోడీ పగ్గాలుచేపట్టినప్పటినుంచి ఆప్‌ప్రభుత్వ పనితీరును గమనిస్తూ వచ్చారు. దేశ రాజధాని పరిసరప్రాంతాలు కేంద్రపాలిత ప్రాంతం కేంద్రం అధీనంలోనే ఉంటున్నందున ఢిల్లీని పార్టీ ఖాతాలోవేసుకుంటే పాలన సౌలభ్యం మరింతమెరుగుపడుతుందని ముందునుంచి భావించారు. ఆదిశగానే వ్యూహాలను అమలుచేసి ఢిల్లీలో కాషాయ జెండాను ఎగురవేసారు.

# ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం

>> బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రజలు ఎంతో విశ్వాసంతో గెలిపించారని, ప్రజల ఆకాంక్షలమేరకు పనిచేస్తుందని ఆశిస్తున్నట్లు కేజ్రీవాల్ పేర్కొన్నారు. గడచిన పదేళ్లలో విద్య, ఆరోగ్యం, మంచినీరు, విద్యుత్ రంగాల్లో గణనీయమైన కృషిచేసామని అన్నారు. ఢిల్లీలో మౌలికవనరులు పెంపొందించేందుకు కృషిచేసామన్నారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి పార్టీకేడర్ మొత్తం అకుంఠిత దీక్షతో పనిచేసిందని అభినందించారు. న్యూఢిల్లీ సెంట్రల్ నియోజకవర్గంలో నాలుగు వేల ఓట్ల తేడాతో ఆయనపై బిజెపి అభ్యర్థి పర్వేష్‌వర్మ గెలిచిన సంగతి తెలిసిందే.

# కాగ్ నివేదిక ఇస్తాం

>> నన్నారు. ఈరోజు ఢిల్లీ ప్రజలంతా నాపై విశ్వాసం ఉంచినందుకు శిరసువంచి అభివాదం చేస్తున్నట్లు మోడీ అన్నారు. అభివృద్ధిలో ఢిల్లీని పరుగులు పెట్టిస్తానని ఈసందర్భంగా ఢిల్లీప్రజలకు హామీ ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. అభివృద్ధి, విజన్, నమ్మకానికి దక్కిన విజయమే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం అన్నారు. ఈ విజయం అవిశ్రాంతంగా పోరాడిన ప్రతి బిజెపి కార్యకర్తకు దక్కుతుందని అభినందించారు. మార్పుకోరుతూ ఢిల్లీప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం సిటీగా పరిమితం కాదని యావద్దేశానికి వర్తించే చరిత్రాత్మక తీర్పు అని మోడీ శ్లాఘించారు. భిన్న సంస్కృతులకు నిలయమైన ఢిల్లీనిమినీ హిందూస్థాన్‌గా భావిస్తామన్నారు. అవినీతికి వ్యతిరేకంగాపార్టీ పెట్టినవారు పూర్తి అవినీతిలో కూరుకుపోయారని అన్నారు. ఢిల్లీ తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే కాగ్ నివేదిక ప్రవేశపెడతామని మోడీ హెచ్చరించారు. వాయుకాలుష్యం పారిశుధ్యసమస్యలు పట్టిపీడిస్తున్నాయని, ఆప్‌ప్రభుత్వంలో యమునా కాలుష్య కాసారంగా మారిపోయిందని, యమునాలో విషం కలిపారంటూ హర్యానపై తప్పుడు ఆరోపణలుచేసారని, యమునాను ఆప్‌ప్రభుత్వం అపవిత్రం చేసిందని కాలుష్యకోరలనుంచి యమునానదిని రక్షిస్తామని ఎంత కష్టమైనా యమునా నదిని ప్రక్షాళనచేస్తామని ప్రధాని అన్నారు.

అలాగేసభలో కాంగ్రెస్‌పైనా ఛలోక్తులు విసిరారు. ఢిల్లీ ఫలితాల్లో కాంగ్రెస్ జీరో హ్యాట్రిక్ కొట్టిందని వ్యాఖ్యానించారు. వరుస ఓటములతో కాంగ్రెస్‌కు గోల్డ్‌మెడల్ ఇవ్వవచ్చని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోవడమే కాకుండా వారి మిత్రులను కూడాముంచేస్తోందని వ్యంగ్యోక్తులు సంధించారు. ఇండియా కూటమిలోని పార్టీలకు కాంగ్రెస్ నిజస్వరూపం తెలిసిపోయిందని ఓటుబ్యాంకు రాజకీయాలను మిత్రులు కూడా గ్రహించారని మోడీ పేర్కొన్నారు. పూర్వాంచల్ ఓటర్లకు ప్రధాని మోడీ ధన్యవాదాలు తెలిపారు. సభకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అధ్యక్షత వహించారు. ఢిల్లీ విజయం బిజెపి క్షేత్రస్థాయిలో పనిచేసిన ప్రతి కార్యకర్త విజయం అని నడ్డా పేర్కొన్నారు.



ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయం పట్ల పాట్నాలో శనివారం సంబరాలు చేసుకొంటున్న ఆపార్టీ మహిళా నేతలు

# బిజెపి విజయం చరిత్రాత్మకం

>> స్వాగతించదగ్గ పరిణామం. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికీ, దేశ రాజధానిలోని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. నరేంద్ర మోదీ ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ప్రజలు విశ్వసించారు. కేంద్ర హోమ్ శాఖామాత్యులు అమిత్ షా దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకొన్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖామాత్యులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డా కూటమిని ముందుకు తీసుకువెళ్లడంలో సఫలీకృతులయ్యారు.

ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో విజయానికి మూలకారకులైన నరేంద్ర మోదీ కి, అమిత్ షా జె.పి.నడ్డా, బీజేపీ, మిత్రపక్ష నాయకులకు హృదయపూర్వక అభినందనలు.

## బిజెపిని మరోసారి గెలిపిస్తున్నందుకు రాహుల్ గాంధీకి అభినందనలు

### ఢిల్లీ ఫలితాలపై సెటైరికల్ ట్వీట్, పాత వీడియోను పంచుకున్న కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ స్పష్టమైన ఆధిక్యం చూపింది. విజయం ఖాయం చేసుకుంది.

ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోషల్ మీడియా వేదికగా స్పం దించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఎద్దే వా చేస్తూ పోస్టు పెట్టారు. 'బీజేపీని మరోసారి గెలిపిస్తున్నందుకు రాహుల్ గాంధీకి అభినం దనలు' అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. దీనికి 2024లో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూ వీడియోను కేటీఆర్ జతచేశారు.

## కృష్ణానదిపై 9 వంతెనలు

>> గతంలో ఉన్న ప్లాను. దీన్ని ప్రస్తుతం అమలు చేసేందుకు వీలుగా ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు రిటైనింగ్ వాల్స్ చేపడుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లావైపు గోడ నిర్మాణం పూర్తి చేయగా, గుంటూరు జిల్లావైపు నిర్మాణానికి ఇటీవల రూ.294కోట్లు కేటాయించారు. దీనిలో భాగంగానే పెదపులిపాక సమీపంలో బ్యారేజీ నిర్మాణం చేపట్టాలనేది గత ప్లాను. ఇటీవల ఇచ్చిన మాస్టర్‌ప్లానులో దీన్ని కూడా చూపించారు.

ప్రసుతం కృష్ణానదిపై కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్యలో ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గ వారధి ఉన్నాయి. కృష్ణా, బాపట్ల జిల్లాలను కలుపుతూ పెనుమూడి వారధి ఉంది. వీటికితోడు త్వరలో రాజధానిలో నుండి వెళ్లే పశ్చిమ జాతీయ రహదారి వంతెన అందుబాటులోకి రానుంది. ఇవి కాకుండా మరో ఆరు వంతెనలు ఏర్పాటు చేయనున్నారు. ఔటర్‌రింగురోడ్డుకు అనుసంధానంగా అమరావతి పశ్చిమ ప్రాంతంలో అమరావతి, మున్నలూరు మధ్య అతిపెద్ద వంతెన నిర్మించనున్నారు. వైకుంఠపురం కేతనకొండ మధ్యలో ఇన్నర్‌రింగురోడ్డుపై మరో వంతెన నిర్మిస్తారు. ఉద్దండ్రాయునిపాలెం, ఇబ్రహీంపట్నం మధ్య రాజధాని ఐకానిక్ బ్రిడ్జి కట్టనున్నారు. వీటితోపాటు వెంకటపాలెం, సూరాయపాలెం మధ్యలో పశ్చిమ జాతీయ రహదారి వంతెన పూర్తవుతోంది. మొత్తం నాలుగు వంతెనలు అమరావతి నూతన నగరంతో కలిసే విధంగా నిర్మించనున్నారు.

## కమలం జోరుకు కంగుతున్న ఆప్ దిగ్గజనేతలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశరాజధాని ఢిల్లీలో కీలకపరిణామం చోటుచేసుకుంది. అధికార ఆప్ అగ్రనేతలకు ఢిల్లీ ఓటర్లు షాకులిచ్చారు. ఆప్ జాతీయ కన్వీనర్ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈ ఎ న్నికల్లో ఓటమిని చవిచూసారు. ఆయనతోపాటు అగ్రనేతలు మనీష్‌సిసోడియా, సత్యేంద్రజైన్‌లు కూడా ఓటమి పాలయ్యారు. న్యూఢిల్లీ సెంట్రల్ నియోజకవర్గంనుంచి పోటీచేసిన కేజ్రీవాల్‌పై బిజెపి అభ్యర్థి పర్వేష్ వర్మ గెలిచారు. అయితే ఈ ముగ్గురునేతలు ఢిల్లీ మద్యం కుంభకోణంకేసులో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. ముగ్గురునాయకులు జైలుశిక్ష అనుభవించి బయటకు వచ్చారు. దీనితో వీరిని ప్రజలు ఓడించారు. మరోవైపు కల్కాజి నియోజకవర్గంలో సీఎం అతిశి మాత్రం విజయం సాధించారు. జంగ్‌పురలో బిజెపి అభ్యర్థి తర్వీందర్‌సింగ్‌చేతిలో మనీష్ సిసోడియా పరాజయం పాలయ్యారు. అలాగే షాకుర్‌బస్తీలో సత్యేందర్‌జైన్‌సైతం ఓటమి పాలయ్యారు. అదేవిధంగా మరో ప్రముఖ ఆప్‌నేత సౌరభ్‌భరద్వాజ్‌మాత్రం గ్రేటర్ కైలాశ్ స్థానంలోమూడోసారి గెలిచారు. బిజెపికి చెందిన శిఖారాయ్‌పై ఆయన గెలిచారు. అదేవిధంగా ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నేత పాఠక్ బిజెపి అభ్యర్థి ఉమంగ్‌బజాజ్‌చేతిలో రాజిందర్‌నగర్‌స్థానంలో ఓటమి పాలయ్యారు.

## ఢిల్లీ సిఎం రేసులో పర్వేష్‌సింగ్ వర్మ

### మహిళ అయితే భాంసురి స్వరాజ్, మీనాక్షిలేఖి,స్మృతి ఇరానీ?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రెండున్నరదశాబ్దాల నిరీక్షణ తర్వాత ఢిల్లీ పీఠంపై ఇపుడు కాషాయం జెండా ఎగిరింది. దేశరాజధాని అధికారాన్ని ఎవరికి అప్పగిస్తుందో అన్న ఉత్కంఠమధ్యజరిగిన ఎన్నికల్లో బిజెపి ఏకైక అతిపెద్దపార్టీగా అవతరించింది. మెజార్టీ మార్కు 36 స్థానాలను దాటి ఏకంగా 48 స్థానాలు కైవసంచేసుకుంది. సీఎం రేసులో ప్రధానంగా ఉన్న పర్వేశ్ సాహిబ్ సింగ్‌వర్మ ఈ విజయంపై మాట్లాడుతూ ఢిల్లీప్రజలకు ధన్యవాదాలుచెప్పారు. ప్రధాని మోడీ నాయకత్వంలోనే డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. ఇక సీఎం పదవి పరంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయమే అందరికీ శిరోధార్యమని ఎవరి అంచనాలు ఎవరికి ఉన్నా హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని ఖరాఖండిగాచెప్పారు. పర్వేశ్ మాజీ సీఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు. 2014నుంచి 2024 వరకూ పశ్చిమఢిల్లీనుంచి లోక్‌సభ సభ్యుడిగా కొనసాగారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఆయన రికార్డుస్థాయిలో 5.78 లక్షల ఓట్ల మెజార్టీతో గెలిచారు. ప్రస్తుతం బిజెపి హైకమాండ్ ఢిల్లీ పాలనపగ్గాలు



పర్వేశ్ సాహిబ్ సింగ్‌వర్మ

పర్వేశ్‌చేతికి అందించే అవకాశాలే ఎక్కువ అని స్పష్టం అవుతోంది. వీరుకాకుండా ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్రసచ్‌దేవాకూడా రేసులో ఉన్నారు. అలా కాకుండా మహిళకే అవకాశం ఇవ్వాలని భావిస్తే బిజెపి ఎంపి మాజీ సీఎం సుష్మస్వరాజ్ కుమార్తె భాంసురి స్వరాజ్ పేరుకూడా వినిపిస్తోంది. అలాగే కరోల్‌బాగ్‌నుంచి పోటీచేసిన దుష్యంత్‌కుమార్ గౌతమ్, ఎంపిలుగా ఉన్న మీనాక్షిలేఖి, అమేథిలో ఓటమి చవిచూసిన కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

## తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు సిద్ధమైన ఇసి

### 15వ తేదీలోగా సంబంధిత సిబ్బందికి శిక్షణ పూర్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి8:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ సిద్ధమవుతోంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించిన ఈసీ, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ అందించడంపై కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 15వ తేదీలోగా సంబంధిత సిబ్బందికి ఎన్నికల తీరుపై శిక్షణ పూర్తి చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మొదలైందని చెప్పవచ్చు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో తమ హవా కొనసాగించేందుకు ఇప్పటి నుండే కసరత్తు ప్రారంభించాయి. మొదటగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉండడంతో అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పార్టీలు సమాయత్తమయ్యాయి. ఈ దశలో ఓవైపు రాజకీయ పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతుండగా, ఎన్నికల కమిషన్ కూడా అదే రీతిలో అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేస్తోంది. ఈనెల 10, 12, 15న పీవో, ఏపీవో లకు శిక్షణ ఇవ్వనుండగా పదవ తేదీలోగా ఎన్నికలకు సిబ్బందిని నియమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది. కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ఖరారంటూ సోషల్ మీడియాలో సమాచారం వైరల్ గా మారింది. గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 10వ తేదీ విడుదల కాబోతుందని, 24న మొదటి విడత ఎన్నికలు, మార్చి మూడో తేదీన రెండో విడత ఎన్నికలు, మార్చి పదవ తేదీన మూడో విడత ఎన్నికలను నిర్వహించేందుకు ఈసీ సిద్ధమైనట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు గ్రామపంచా యతీ ఎన్నికల నోటిఫికేషన్ పై అధికారిక ప్రకటన చేయలేదు. ఇటీవల సీఎల్పీ సమావేశం నిర్వహించిన తెలంగాణ కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికలలో తమ హవా చాటుకునేందుకు నాయకులను సిద్ధం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో విజయాలను సాధించిందని, ఓవైపు రాష్ట్ర అభివృద్ధి తో పాటు, మన వైపు సంక్షేమ పథకాలను కూడా అమలు చేశామన్నారు.

# ఢిల్లీ సెక్రటేరియట్ సీజ్

>>మేరకు సాధారణపరిపాలనశాఖ ఉత్తర్వులు జారీచేసింది. భద్రతాపరమైన సమస్యలు రికార్డుల భద్రతను పరిరక్షించుకునేందుకు ఈ అభ్యర్థన చేసామని జీఎడి పేర్కొంది. సచివాలయంలోని అన్ని శాఖల ఇన్‌ఛార్జిలు సెక్రటేరియట్ కార్యాలయాలు మంత్రుల క్యాంపు కార్యాలయాలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని అన్ని రికార్డులుభద్రపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఈ ఫలితాల వేళ అదీ బిజెపి విజయం సాధించిన తర్వాత ఈనిర్ణయం వెలువడటం తీవ్ర చర్చకు దారితీసింది. అయితేఈ ఉత్తర్వులు సాధారణ పరిపాలనలో భాగమని అధికార మార్పిడి జరగబోతున్న తరుణంలో ముఖ్యమైన ప్రభుత్వ రికార్డులు దుర్వినియోగం కాకుండాచూడటమే వాటి ఉద్దేశ్యమని అధికారులు చెపుతున్నారు. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు నిజంచేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ఓటర్లు బిజెపికి పట్టం కట్టారు. కమలదళం హోరులో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీకొట్టుకునిపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి మ్యాజిక్‌ఫిగర్ 36ను దాటేసింది. హ్యాట్రిక్‌సాధించాలనుకున్న ఆప్ ఆశలకు గండికొట్టింది.

# పదేళ్ల అరాచకానికి తెర

>> ప్రచారం చేసిన చోట బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన వారు ఏం మాట్లాడాలనేది ముందుగానే నిర్ణయించుకుంటారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.

**విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఘనంగా సంబరాలు:** విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. దిల్లీ పీఠాన్ని కమలనాథులు కైవసం చేసుకోవడంతో బీజేపీ శ్రేణులు బాణసంచా కాల్చి, మిఠాయిలు తినిపించుకుని, నృత్యాలు చేశారు. దిల్లీ గడ్డ బీజేపీ అడ్డా అంటూ నినాదాలు చేశారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు. సామాన్యుల పార్టీగా ప్రారంభమై అవినీతిలో ఊబిలో కూరుకుపోయిన ఆప్‌నకు దిల్లీలోని అన్ని వర్గాల ఓటర్లూ గుణపాఠం చెప్పారని, ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్‌తోపాటు ఆమ్‌ఆద్మీ పార్టీకీ ఓ గుణపాఠమని అన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే దిల్లీ అభివృద్ధి సాధ్యమన్న విశ్వాసంతోనే భారతీయ జనతా పార్టీని ప్రజలు ఆదరించారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. దిల్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ విజయభేరి మోగించిన నేపథ్యంలో, ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయంలో వద్ద నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలతో కలిసి బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. అవినీతి, అక్రమాలే ఆప్ పతనానికి కారణమని, ఇవాళ దేశం మొత్తం సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న బీజేపీ వైపు చూస్తున్నాయని చౌదరి అభిప్రాయపడ్డారు. చిట్టచివరి వ్యక్తి వరకూ సంక్షేమ ఫలాలు అందాలన్న కృతనిశ్చయంతో బీజేపీ పథకాలను అమలుచేస్తోందని, అందుకే ఇవాళ దేశం నలు మూలలా పార్టీ విజయకేతనం ఎగురవేస్తోందని ఆయన తెలియజేశారు.

## కుంభకోణాలు, నాయకత్వ లేమితోనే ఓటమి

### ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమిపై అన్నాహజారే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. అరవింద్‌కేజ్రీవాల్ విధానాలు, నిర్ణయాలు మద్యం పాలసీ కుంభకోణాలు, నాయకత్వలోపం వంటివి ఓటమికి కారణాలని విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అరవింద్‌కేజ్రీవాల్ తీరుపై మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పనితీరు సరిగ్గాలేకపోవడానికి కారణం సరిపోని నాయకత్వం కుంభకోణాలు, రాజకీయ వివాదాలపై దృష్టికేంద్రీకరించడమే కారణమన్నారు. ఆప్‌నేతలకు తాను పదేపదే సలహాలు ఇచ్చినా వారు పట్టించుకోలేదని అన్నాహజారే అన్నారు. ఎన్నికల అభ్యర్థులు స్వచ్ఛమైన వ్యక్తిత్వం, స్వచ్ఛమైన మనస్సు, కళంకంలేని ఖ్యాతి కలిగి ఉండాలని ఎప్పుడూ చెపుతూనే ఉన్నానని అయితే ఆప్ దానిని కోల్పోయిందని వారుమద్యం, డబ్బుతో కూడిన కుంభకోణాల్లో చిక్కుకున్నారన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ప్రతిష్టను దెబ్బతీసారని అందుకే ఎన్నికల్లో ఓట్లు సంపాదించడానికి వారు ఇబ్బందిపడ్డారన్నారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ నిరంతరం మంచి వ్యక్తిత్వాన్ని ప్రోత్సహించినా ఎన్నికల్లో పనిచేయలేదని హాజారే అన్నారు. మద్యంకుంభకోణాల్లో ఆయన ప్రమేయం ఉందని ప్రజలు విశ్వసించారన్నారు. ఆరోపణలు రాజకీయాల్లో భాగమే కానీ అమాయకత్వాన్ని వారు కాపాడుకోవాలి. సత్యం ఎప్పుడూ సత్యంగానే ఉంటుందన్నారు. ఆప్‌తో దూరంగా ఉండాలని తాను మొదటి నుంచి నిర్ణయించుకున్నట్లు అన్నా హాజారే అన్నారు. ఒకసమావేశం జరిగితే ఆపార్టీలో చేరకూడదని అనుకున్నానని అప్పటినుంచి దూరంగా ఉన్నానన్నారు. ప్రతిఫలం ఆశిం చకుండా లక్ష్యం సాధించడానికి ప్రయత్నించడం సరైన విధానమని దీన్ని గ్రహించడంలోకేజ్రీవాల్ విఫలం అయ్యారని అందుకే నిండా మునిగి పోయారన్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 9-02-2025, ఆదివారం**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**మాఘమాసం, ఉత్తరాయణం,**
**శిశిర ఋతువు, శుక్లపక్షం,**
ద్వాదశి రా.7.26
ఆరుద్ర సా.5.52
వర్జ్యం : తె.5.56-7.32
దు.సా.4.38-5.24
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం:** పనులలో తొందరపాటు వద్దు. ఖర్చులు పెరుగుతాయి ప్రయాణాలు.

**కర్కాటకం :** ఆలోచనలు స్థిరంగా ఉండవు. దైవదర్శనాలు మిత్రుల కలయిక. పనులు సకాలంలో పూర్తి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఆర్థిక లాభాలు పొందుతారు. నూతన వస్తు లాభాలు.

**కన్య :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**ధనుస్సు:** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వాహన సౌఖ్యం.

**మకరం:** రుణబాధలు ఎదురై అధిగమిస్తారు. మిత్రులతో విభేదాలు ఏర్పడిన పరిష్కరించుకొంటారు.

**కుంభం:** స్వల్ప అనారోగ్యం సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ధన వ్యయం పెరుగుతుంది.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు నిరాశపరుస్తాయి. అనుకోని ఖర్చుల ఎదురైన సమర్థవంతంగా నిర్వహిస్తారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

09-02Pg3exHMNWJQEV.qxd:09-02Pg3exHMNWJQEV.qxd 1/1/02 6:52 AM Page 1





## విజయసాయిరెడ్డి నాటకాలాడుతున్నారు

### - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విజయవాడ.ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** దోపిడీలో,అవినీతిలో భాగస్వాములైనా వైఎస్ జగన్, విజయసాయి రెడ్డిలు కలిసి నాటకాలాడు తున్నారని, ఇద్దరినీ నమ్మటానికి లేదని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. జగన్నాటకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దారుణాలు, దోపిడీలు, దాడులకు కేరాఫ్ అడ్రస్ జగన్ మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. జగన్ 1.0, 2.0 రెండు కూడా ప్రజాధనం దోపిడీనే ప్రధాన లక్ష్యమని దుయ్యబట్టారు. ప్రజా తీర్పును గౌరవించలేని వారు ఇక కార్యకర్తలను ఏం గౌరవిస్తాడని నిలదీశారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం పగటి కలే అని ఎద్దేవా చేశారు. విశ్వసనీయత, నీతి, నిజాయితీల గురించి జగన్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు అల్లినట్లు ఉందని విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏనాడు పరిపాలన చేయని జగన్ అధికారం కోల్పోవటాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రజా తీర్పును గౌరవించడం రాదు కాబట్టే అసెంబ్లీకి రాను అంటున్నాడని ధ్వజమెత్తారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు హరించేలా సొంత డిస్టిలరీలు జగన్ నడిపారని ఆరోపించారు. బీసీలను జగన్ నట్టేట ముంచి రిజర్వేషన్లలో కోత పెడితే, చంద్రబాబు ఏడు నెలల్లో పునరుద్ధరణ చేశారన్నారు.

# నవ్వు ఆరోగ్యానికి దివ్య ఔషధం



### - రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్వి

### - సుమధుర హాస్య నాటికల పోటీలు, వార్షికోత్సవం ప్రారంభం

**విజయవాడ.ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం మనం ఎదుర్కొనే ఒత్తిళ్లను అధికమించి హాయిగా నవ్వుకోవడానికి మనం ప్రయత్నించాలని, మనిషి ఆరోగ్యానికి నవ్వే దివ్య ఔషదం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమీషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్వి అన్నారు. సుమధుర కళా నికేతన్ 27వ తెలుగు హాస్య నాటికల పోటీలు,51వ వార్షికోత్సవం సిద్ధార్థ కళా పీఠం సౌజన్యం తో మొగల్ రాజ్ పురం లోని పి బి సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ప్రారంభమయ్యాయి.ఈ పోటీలకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన పొడపాటి తేజస్వి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ఎదుటి వారిని ఏడిపించడం సులభమే, కాని నవ్వించడం కష్టం అన్నారు. కళాకారులు తమ హాస్యనటనతో మనల్ని ఆనందింపజేయడం అభినందనీయం అన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని నాటకరంగ అభివృద్ధికి కృషి చేద్దాం. ప్రభుత్వం తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం నాటకరంగానికి ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో కళలకు వంచి ప్రోత్సాహం ఉంది అని తేజస్వి అన్నారు. ఇటువంటి కళలకు ప్రజల ప్రోత్సాహం అవసరం అన్నారు. సుమధుర గౌరవా ధ్య క్షులు డాక్టర్ యం సి దాస్ స్వాగతం పలు కుతూ నేటి సినిమాల్లో వస్తున్న వెకిలి, బూతు హాస్యాన్ని నిరసించాలన్నారు. కుటుంబ సమేతంగా చూడతగ్గ హాస్యనాటికలను ప్రత్సహించాలని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన సామంతపూడి నరసరాజు తాము అత్యంత వ్యయప్రయాసలతో పోటీలను నిర్వహించేది ప్రజల ఆనందం కోసమేనన్నారు. కళా పరిషత్ చైర్మన్ డాక్టర్ ఎన్ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి పసుమర్తి విజయ భాస్కర శర్మ సంస్థ ఆశయాలను వివరిస్తూ పేద కళాకారులకు చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. సిద్ధార్థ కళా పీఠం అధ్యక్షులు పి లక్ష్మణ రావు ప్రసంగిస్తూ యువతను ఈ కళలపట్ల ఆకర్షితులను చేయాలన్నారు. సభలో కళావిపంచి, హైదరాబాదు అధ్యక్షులు బొప్పన నరశింహారావు, బాలోత్సవ్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు, గాంధీ కొ ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ వేమూరి వెంకటరావు ప్రసంగించారు. ప్రముఖ రంగస్థల సినీనటులు, రచయిత ఎస్ కె మిశ్రో కు జి రాధాకృష్ణ మూర్తి(జిఆర్కె) స్మారక పురస్కారం అందించి ఘనంగా సత్కరించారు. సత్కార అనంతరం మిశ్రో మాట్లాడుతూ తన కష్టాలను మర్చిపోయి ప్రేక్షకులను వినోదపరుస్తున్న కళాకారుడు ధన్యజీవి అన్నారు. అనంతరం హాస్య నాటిక పోటీలలో తొలి ప్రదర్శనగా కళాంజలి, హైదరాబాదు వారిచే వీడేం మగాడండి బాబూ నాటిక ప్రదర్శనతో ప్రేక్షకులను నవ్వించారు. చదువు, ఉద్యోగం రాకపోయినా, ఆటల్లో ఓడినా,సకాలంలో పెళ్ళి కాకపోయినా వీడేం మగాడండి బాబూ అంటారు. మగాడి అవస్థలను చక్కటి హాస్యంతో ప్రదర్శించారు. దీనిలో శోభారాణి, సురేంద్ర, కొల్లా రాధాకృష్ణ, తిరుమల, దర్శకుడు జి ఎస్ చలపతి నటించగా, పి టి మాధవ్ రచన చేశారు. తదుపరి సహృదయ, ద్రోణాదుల వారు వర్క్ ఫ్రం హోమ్ నాటిక, అద్దేపల్లి భరత్ కుమార్ రచనను, కె మహేంద్ర దర్శకత్వంలో ప్రదర్శించారు. ఇందులో దర్శకుడు డి మహేంద్ర, కొత్త శివరాం ప్రసాద్, ఆళ్ళ హరిబాబు, షేక్ షఫీ ఉజ్మా, వి నాగేశ్వరరావు, లహరి పాల్గొన్నారు. కాఫీ కలపడం కూడా రాని భార్యతో కొత్త కాపురం పెట్టి, అన్ని సపర్యలూ చేస్తుంటాడు సాఫ్ట్ వేర్ ఉద్యోగి సుధీర్. వర్క్ ఫ్రం హోమ్ పర్మిషన్ తీసుకుని ఇంటి పని, ఆఫీస్ పని తో సతమతమయ్యే ఇబ్బందులను నవ్వుల నజరానాగా అందించారు. తొలుత సింగారమణి సి హెచ్ అజయ్ కుమార్ శిష్య బృందం స్వాగత నృత్యాలతో అలరించారు. ఇంపైన నాదస్వరం వినిపించారు. సుమధుర సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి కైలాసరావు చక్కటి వ్యాఖ్యానం అందించగా, కోశాధికారి డి వి శివరాం, కార్యనిర్వాహక కార్యదర్శి పి ఎస్ ఎన్ మూర్తి, బి ఆంజనేయ రాజు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## మహానాడు రోడ్డు పేరు యధాతథం, ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** మహానాడు రోడ్డు పేరును యధాతథంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు.

## పేదరిక నిర్మూలనకు ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం అవసరం: సిఎం చంద్రబాబు

### - అన్నక్యాంటీన్‌కు విజయవాడ కానూరుకు చెందిన గుమ్మడి నాగేశ్వరరావు రూ.5 లక్షల విరాళం



**విజయవాడ, ఫిబ్రవరి8, ప్రభాత వార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యం అవసరమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అన్నక్యాంటీన్‌కు విజయవాడ కానూరుకు చెందిన గుమ్మడి నాగేశ్వరరావు రూ.5 లక్షల విరాళం ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని కుటుంబ సభ్యులతో కలిసి రూ.5 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును సీఎం అభినందించారు.ఇదే విధంగా అన్న క్యాంటీన్ నిర్వహణకు దాతలు మరింతగా ముందుకు రావాలన్నారు.అమరావతి నిర్మాణంలోను ప్రజా సహకారం అవసరమన్నారు.ప్రభుత్వానికి ఆయా కార్యక్రమాలకు ప్రజలందించే విరాళాలు,ఇతర సహకారాలను పారదర్శకంగా వెల్లడిస్తామన్నారు.

## గూడ్స్ రైలు ప్రమాదంపై విచారణ!

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఈ నెల 4వ తేదీన జరిగిన గూడ్స్ రైలు ప్రమాదంపై రైల్వే అధికారులు విచారణ చేపట్టారు. ఈ నెల 4న మంగళవారం సాయంత్రం 6.7గంటల ప్రాంతంలో గుంతకల్లు జంక్షన్ సౌత్ క్యాబిన్ ఎదురుగా కిలోమీటర్ నెంబర్ 442/26-28,పాయింట్ నెంబర్ 84వద్ద,తోరణగల్లు నుంచి గుత్తి వైపు వెళ్తున్న బిఓబిఆర్/ఎన్ గూడ్స్ రైలుకు చెందిన 26వ వ్యాగన్ నెంబర్ ఇసిఆర్ 73121189916 వ్యాగన్‌కు చెందిన అన్ని చక్రాలు పట్టాలు తప్పగా,27వ వ్యాగన్ నెంబర్ ఎస్‌డబ్ల్యుఆర్ 73150805924వ్యాగన్‌కు చెందిన ఒక ట్రక్ చక్రాలు పట్టాలు తప్పాయి.

ఈ ప్రమాదంపై డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా విచారణకు ఆదేశించారు. దీంతో శనివారం నుంచి విచారణ ప్రారంభమైంది.

# తిరుమల సమాచారం

## 12న రామకృష్ణతీర్థముక్కోటి భక్తులకు సకల సౌకర్యాలు

### అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో అత్యంత ముఖ్యమైన తీర్థాలలో రామకృష్ణతీర్థముక్కోటి 12వతేదీ బుధవారం జరగనుంది. ఇందుకు తరలివచ్చే భక్తులకు గోగర్భమ్‌డ్యామ్ పాయింట్ వద్దనుండి యాత్రికులను ఆర్టీసి బస్సుల్లో తరలిస్తామని తెలిపారు. ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు భక్తులను అనుమతిస్తారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో భద్రత ఏర్పాట్లు చేయాలని చౌదరి ఆదేశించారు. రామకృష్ణతీర్థముక్కోటి ఏర్పాట్లు, భద్రతపై శనివారం అన్నమయ్యభవనంలో ఇఇ సుబ్రమణ్యం, విఎస్ఒ సురేంద్ర ,డిఎస్ఒ శ్రీనివాసులు, పోలీసు అధికారులతో సమీక్షించారు.భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని, భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అదనపు ఇఒ ఆదేశించారు.

## భగవంతుని నామస్మరణతోనే ముక్తి

### - అందరికీ శుభాలు కలగాలని వేడుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** నిరంతరం దైవనామస్మరణతోనే ముక్తికలుగుతుందని, ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని ప్రముఖులు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని వాళ్ళు ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ప్రముఖ గాయని శోభారాజ్, రాష్ట్రమంత్రి సవిత, జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో ఆనంద నిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. కలియుగ వైకుంఠం తిరుమల కొండపై రెండవశనివారం నాదనీరాజనం వేదికపై శ్రీవేంకటేశ్వరస్వామికి గాయని డాక్టర్ శోభారాజ్ అన్నమయ్యకీర్తనలు ఆలపించారు. వేలాదిమంది భక్తులు ఎంతో భక్తిభావంతో, ఆధ్యాత్మికతతో ఈ కీర్తనలు ఆలకించారు. అన్నమయ్య కీర్తనలు స్వామివారి సహస్రదీపాలంకార సేవలో ఆలపించారు.

## కన్నులపండుగగా 12న గరుడసేవ



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడసేవకు ఎంతో విశిష్టత ఉంది. గరుడసేవలో స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షిస్తారు. ప్రతినెలా పౌర్ణమిరోజున గరుడసేవ నిర్వహిస్తారు. ఈనెల 12వతేదీ బుధవారం పౌర్ణమిన గరుడసేవ జగరనుంది. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. రాత్రి 7గంటలకు మలయప్ప వాహనంపై అధిరోహించి భక్తులకు అభయమిస్తారు.

## ఎన్ఆర్ఐలకు ఇక గోవిందుని విఐపి బ్రేక్ దర్శనం

### - ప్రతిరోజూ తల్లిదండ్రులతోనూ వందమందికి అవకాశం

**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న ఎన్ఆర్ఐ భక్తులకు ఇకనుండి వందమందికి విఐపి బ్రేక్ దర్శన భాగ్యం కల్పించేందుకు టిటిడి నిర్ణయించింది. ఎన్ఆర్ఐలు వారి తల్లిదండ్రులతో కలసి వచ్చినా వారికి అవకాశం కల్పించనుంది. ఈ మేరకు గతనెలలో ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి (పొలిటికల్)నుండి అందిన లేఖమేరకు టిటిడి పాలకమండలిలో చర్చించిన అధికారులు తాజాగా శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఈ కోటాలో 50మంది భక్తులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు. ఇకనుండి ఈ కోటాను పెంపుదలచేస్తూ అదనంగా మరో 50మంది ఎన్ఆర్ఐలు ఆయారోజుల్లో తిరుమలకు చేరుకుని ముందురోజు ఆధారాలతో ఫారమ్ పూర్తిచేసి దాఖలుచేస్తే విఐపి బ్రేక్ దర్శన భాగ్యం కల్పిస్తారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణకు ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ఏపిఎన్ఆరక్ఐలు బ్రేక్ టిక్కెట్లు కొనుగోలుచేసి ఈ సదవకాశం వినియోగించుకోవచ్చు.

## జాగ్రత్తలతో విధులు నిర్వహించండి

### - శుచిగా లడ్డూతయారీ చేయాలి - బూందీపోటులో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీవారి లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన బూందీపోటులో పనిచేసే కార్మికులు, సిబ్బంది జాగ్రత్తలతో విధులు నిర్వహించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. బూందీ తయారీలో నెయ్యివినియోగం, ఇతరత్రా ముడిసరుకులు వినియోగంలో మెళకువగా ఉండాలన్నారు. బూందీపోటులో ఇటీవల అత్యాధునిక పరికరాలు ఏర్పాటుతో జాగ్రత్తలపై సూచనలు చేస్తూ ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధంతో కలసి శనివారం రాత్రి కార్మికులతో ఆప్యాయంగా పలకరించారు. బూందీపోటులో కార్మికులు అన్ని విధాలా జాగ్రత్తలు తీసుకుని శుచిగా తయారుచేయాలన్నారు. అనంతరం లడ్డూల కౌంటర్‌లను తనిఖీ చేశారు. భక్తులకు నాణ్యతతో సేవలందించాలని సూచించారు.

## న్యాయ వ్యవస్థపై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉంది

### - సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణ భట్



జ్యోతిప్రజ్వలనం చేసిన హైకోర్టు న్యాయమూర్తి దృశ్యం

**పలమనేరు,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** న్యాయ వ్యవస్థపై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణ భట్ తెలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణంలో నూతనంగా రూ.15.18 కోట్లతో నిర్మించిన కోర్టు భవనాని సుప్రీం కోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణ భట్ శనివారం ప్రారంభిచారు.ఈ మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావ్,చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు,న్యాయమూర్తులు వారిని ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణ భట్ మాట్లాడుతూ ప్రజలలో న్యాయవ్యవస్థపై నమ్మకం పెంచే బాధ్యత న్యాయవాదులకు ఉందని గుర్తుచేశారు.10 సంవత్సరాలలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పలు కోర్టు భవనాలను ప్రారంభించాను అయితే మదనపల్లె,పలమనేరు కోర్టులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.పలమనేరులో గతంలో చిన్న గదులలో ప్రజలకు న్యాయ పరిష్కారం జరిగేదని, నేడు నూతన భవనం నిర్మాణం జరగడం ఆ భవనాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సమస్యలతో వచ్చే ప్రజలకు న్యాయం అందించి ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు. చట్టాల ద్వారా ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడుతూ న్యాయ వ్యవస్థపై నమ్మకం పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తిలు బి.కృష్ణ మోహన్,టి.సి.డి శేఖర్,తిరుమతి మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి గురునాథ్,చిత్తూరు అడిషనల్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎస్.పి.డి వెన్నెల,డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ భారతి,పలమనేరు సివిల్ కోర్టు న్యాయమూర్తి ఆది నారాయణ,సివిల్ కోర్టు న్యాయమూర్తి లిఖిత,స్పెషల్ కోర్టు న్యాయమూర్తి రాధమ్మ,ఆర్డీఓ భవానీ,ఏపి బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకనాథరెడ్డి,పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మిపతి,న్యాయవాదులు పాల్గొన్నారు.

## రెండునెలల్లో బిసి యూనిట్లు వందశాతం పూర్తవ్వాలి :మంత్రి సవిత



**తిరుపతి,ఫిబ్రవరి 8ప్రభాత వార్తప్రతినిధి:** ప్రస్తుత ఆర్థికసంవత్సరం ముగిసేలోపు బిసి కార్పొరేషన్ల ఆధ్వర్యంలో అందజేస్తున్న స్వయం ఉపాధిపథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి, వందశాతం గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రబిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత అధికారులను ఆదేవించారు. బిసిలను ఆర్థికంగా అభివృద్ధిచేసేందుకు, బిసి, ఈడబ్ల్యుఎస్, కాపుకార్పొరేషన్ల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధి పథకాలు అమలుచేస్తున్నారన్నారు. శనివారం మధ్యాహ్నం తిరుపతి పద్మావతి విశ్రాంతిభవనంలో ఆమె జిల్లాలోని బిసి కార్పొరేషన్, జౌళి,చేనేతశాఖ అధికారులతో సమీక్షించారు. పాడి,గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు, మహిళలకు కుట్టుమిషన్లతోబాటు ఈవెంట్‌మేనేజ్‌మెంట్ నిర్వహణపై ఆర్థిక సాయం అందించున్నట్లు తెలిపారు. జనరిక్ మందులషాపుల ఏర్పాటుకు ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. అన్ని కులవృత్తులవారికి ఆర్థిక భరోసా కలిగించేలా యూనిట్లు ఏర్పాటుకు సబ్సిడీతో రుణాలు అందజేస్తున్నట్లు మంత్రి చెప్పారు.బిసి స్వయం ఉపాది యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తుల గడువు ఈనెల 12వరకు పొడిగించిన విషయాన్ని ఆమె అధికారులకు సూచించారు. లక్ష్యంమేరకు యూనిట్లు గ్రౌండింగ్ చేయాలన్నారు. చేనేతకు పెద్దపీట వేయాలన్నారు.

ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఇడి శ్రీదేవి, చేనేతజౌళిశాఖ ఏడి వరప్రసాద్, ఆప్కో జిల్లా మార్కెటింగ్ అధికారి కోటేశ్వరరావు, ఖాదీవిలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఏడి వెంకట్రావు, లేపాక్షి మేనేజర్ రవి పాల్గొన్నారు.

## దక్షిణ కైలాసంలో కన్నుల పండువగా భీష్మఏకాదశి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి దివ్య క్షేత్రంలో శనివారం అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో భీష్మఏకాదశి పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో రాజేష్,సూరి గురుకుల్స్ స్వామి అమ్మవార్లతో పాటు వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామని అందంగా ఆలంకరించారు. అక్కడ ఇఒ డి.బాపిరెడ్డి పూజలు జరిపి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. స్వామి అమ్మవార్లను పాతాళ వినాయకుని ఆలయం ఎదురుగా ఉన్న గోపురం నుంచి రాజగోపురం ద్వారా ఆలంకార మండపం వద్దకు చేర్చారు. అక్కడ సప్పరాలపై ప్రతిష్టించి ఉభయదారులు వెంటరాగా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో స్వామి అమ్మవార్లను కన్నుల పండు వగా భక్తులు దర్శించుకుం టుం డగా గ్రామోత్సవం నిర్వహించారు. తేరు వీధిలోని అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామి నాథన్, ఎస్ఎంకె పరశురాం (అచ్చితా) గురుకుల్ చే హారతులందించారు. అక్కడే గల షణ్ముఖ స్వామి ఆలయం వద్ద హారతులిస్తూ ఊరేగింపు సాగింది. నెహ్రూవీధి, సినిమావీధి, బాబూ అగ్రహారం కోనేరు వద్ద నుంచి స్వామి అమ్మవార్లను విజ్ఞాన గిరి వద్ద నిర్మించిన మండపం వద్దకు చేర్చారు.

## స్వమిత్వ పథకం పనులు రాష్ట్రంలో తిరిగి ప్రారంభం

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ కంఠాల్లోని ఇండ్లు, ఖాళీ స్థలాలపై ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం పనులు ఏపీలో తిరిగి ప్రారంభించారు. మే నెలాఖరుకల్లా 10 లక్షల ఆస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో సర్వే పూర్తిచేసి, యాజమాన్య హక్కు పత్రాలు అందజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వ హయంలో ఈ పథకం నత్తనడకన సాగిందనే అభియోగాలున్నాయి,ఎన్నికల ముందు ఈ పథకం కార్యచరణకు బ్రెక్ పడింది.ఇక రాష్ట్రంలో కోటికిపైగా ఆస్తులుంటే ఐదేళ్లలో ఐదు లక్షలకే యాజమాన్య హక్కులను నిర్ధారించారు. అందులోనూ 3 లక్షలు మాత్రమే ధ్రువపత్రాలు (ప్రాపర్టీ కార్డులు) పంపిణీ చేశారు.ఈ పథకం ఆగిన నేపథ్యంలో సర్వే ప్రాధాన్యాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించింది. స్వమిత్వ పథకంలో ఇచ్చే యాజమాన్య హక్కు పత్రాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. దీనికోసం సర్కార్ చట్ట సవరణ చేయనుంది. కీలకమైన ఇలాంటి పథకానికి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిధులివ్వకుండా తూట్లు పొడిచింది. 17,554 రెవెన్యూ గ్రామాల్లో కోటికిపైగా గ్రామకంఠం ఆస్తులుంటే గత ఐదు సంవత్సరాల్లో 1410 గ్రామాల్లో 5 లక్షల ఆస్తులను మాత్రమే డ్రోన్ చిత్రాల ద్వారా సర్వే చేశారు. వీటికి సంబంధించి ముద్రించిన మూడు లక్షల ధ్రువపత్రాల్లో అప్పటి సీఎం జగన్ ఫొటో ఉండడంపై విమర్శలు వచ్చాయి.

## మిర్చిని కేంద్రం కొనాలి: కేంద్ర వ్యవసాయ మంత్రికి టిడిపి విజ్ఞప్తి

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఏడాది చివరి త్రైమాసికంలో కురిసిన వర్షాల కారణంగా మిరప పంట తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు క్వింటాల్‌కు రూ.11,600 చొప్పున చెల్లించి కేంద్ర ప్రభుత్వం మిర్చిని కొనాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు,తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. ఈ అంశంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాసిన లేఖను వారు కేంద్రమంత్రికి అందచేశారు.

## క్రీడాస్ఫూర్తిని, సమష్టితత్వాన్ని, రాష్ట్ర ఉనికిని చాటనున్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈనెల 10 నుండి 13వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 పోటీలు జరగనున్నాయి. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) కార్యాలయం నేతృత్వంలో తొలిసారి సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ లో దక్షిణాది నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు పాల్గొని తలపడనున్నాయి. తొలిసారిగా ఈ క్రీడలను ఆంధ్రప్రదేశ్ లో నిర్వహిస్తోండటం గర్వించదగ్గ విషయం. ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ కు అర్హత పొందేందుకు ఈ టోర్నమెంట్ ఉపయోగపడనుందని ఆడిట్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన క్రీడాకారులు జాతీయస్థాయిలో వారి రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని పొందుతారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవం 10 ఫిబ్రవరి, 2025న ఉదయం 8 గం.లకు జరుగుతుంది.

# కుల గణనపై దుమారం

**కుల గణనపై రాజకీయ దుమారం రేగుతోంది. కుల,మత, ప్రాంత వైషమ్యాలు లేని తెలంగాణ రాష్ట్రంలో కుల గణన కొత్తగా కులాల కుంపట్లు పెట్టినట్టు అవుతుంది. గత ప్రభుత్వ హయంలోని సమగ్ర కుటుంబసర్వే, ప్రస్తుత కులగణనసర్వే రెండు సర్వేలగురించి వాటి మధ్యఉన్న వ్యత్యాసాల గురించిప్రజల్లో ఉన్నఅపోహల్ని తొలగించే ప్రయత్నం చేయాలి. 2014 సర్వేలో బీసీ జనాభా శాతంలో ముస్లిం, మైనార్టీ జనాభాశాతాన్ని లెక్కించకుండా ఓసీ జనాభాశాతం 21ఉంటే అందులో నుండి13ముస్లిం మైనార్టీలను తీసేసి ఓసీ జనాభా పదిశాతంలోపు మాత్రమే అని ప్రచారం చేస్తున్నారు. అయితే అది వాస్తవ దూరమని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఓసీల్లో ఉన్నముస్లిం,మైనార్టీల జనాభా శాతాన్ని తీసివేసినప్పుడు, బీసీల్లో ఉన్న ముస్లిం, మైనార్టీల (బీసీఈ)జనాభా శాతాన్ని తీసి వేసినపుడే అసలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. 2024కులగణన సర్వేలో బీసీజనాభా ముస్లిం మైనార్టీలను మినహాయించి 46.25 ఓసీ జనాభా 13.31. వాస్తవానికి బీసీజనాభా శాతం ఎక్కువగా ఉంటుందని కొంతమంది, లేదు ముస్లిం, మైనార్టీలను మినహాయించి ఓసీ జనాభా ఎక్కువగా ఉంటుందని కొన్ని కుల సంఘాల వారు వాదిస్తున్నారు. ఎవరికీ ఇష్టం వచ్చినట్టువాళ్లు మాట్లాడుతుంటే ప్రభుత్వం చేసిన ఈబృహత్తర కార్యక్రమంబూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. అందుకే ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలి. వివరాలపై ప్రజల్లో ఉన్నఅనుమానాలను నివృత్తి చేయాలి. ప్రజల్లో ఉన్న అపోహలుతొలగించి, ప్రభుత్వమే ఈ వివాదానికి తెరదించాలి. తమ పరిధిలో ఉన్న అన్నిఅంశాలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు న్యాయంచేస్తామనిచెబుతూ పంచాయితీ ఎన్నికలకు వెళ్లాలనేది కాంగ్రెస్ ప్లాన్. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ వైపు జనం మొగ్గుచూపుతారా లేదా అన్నదే ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.**

సిహెచ్ వి వి రఘుబాబు

బీసి రిజర్వేషన్ల రచ్చ తెలంగాణ పాలిటిక్స్‌లో హీట్ క్రియేట్ చేస్తోంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేకు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేసిన కుల గణన నివేదికలకు తీవ్ర వ్యత్యాసం ఏర్పడంతో రాష్ట్ర ప్రజల్లో గందరగోళం ఏర్పడింది. అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని, కులాల లెక్కలు తేలుస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అందుకు తగ్గట్లుగా కులగణన సర్వేచేసింది. కానీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ రిజర్వేషన్ల పెంపు పాజిబుల్ అయ్యేలా కనిపించడం లేదు. అయితే సాధ్యమైనంత త్వరగా స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటోంది ప్రభుత్వం. అందుకే ఇప్పుడు రిజర్వేషన్స్ ఇష్యూ హాట్ టాపిక్ అయింది. మరోపక్క తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో రాష్ట్రంలో బిసి జనాభా 46.25 శాతమని తేల్చారు. ముస్లిం మైనార్టీలకు చెందిన బీసీలు 10.08 శాతంగా ఉన్నారని నివేదిక చెబుతోంది. అంటే తెలంగాణలో మొత్తం బీసీల జనాభా 56.33శాతంగా తేలింది. ఇక తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకున్నాక మొదటిసారి 2014లో బిఆర్ఎస్ హయంలో ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే జరిగింది. ఈ సర్వేలో దాదాపు 3.63 కోట్ల జనాభా ఉన్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇందులో సామాజిక వర్గాల వారీగా జనాభా శాతం చూస్తే ఓసి21, బీసీ51, ఎస్సీ18, ఎస్టీ10 శాతంగా తేల్చగా, ఇందులో ముస్లిం, మైనార్టీలు దాదాపు 14 ఉన్నట్టు తెలిపింది. ఇందులో కూడా బీసీ, ఓసీలు ఉంటారు. కానీ ప్రత్యేకంగా ముస్లిం మైనార్టీ బీసీ, ముస్లిం మైనార్టీ ఓసీ లని ప్రత్యేకించి చెప్పలేదు. ఈ సర్వే నివేదికతో తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనను బేరీజు వేసుకుంటే కొన్నివర్గాల జనాభ తగ్గడంతో ఈ సర్వేలు ప్రజలు, రాజకీయ పార్టీల్లో గందరగోళాన్ని కలిగిస్తున్నాయి. ఇకకాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సి న సమయం వచ్చింది. కానీ సుప్రీంకోర్టు తీర్పుప్రకారం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదు. అంటే ప్రస్తుతమున్న 22 శాతం బీసీ రిజర్వేషన్లను పెంచడానికి వీల్లేదు. ఇక్కడే కాంగ్రెస్ ప్రభుత్వం ఓ స్ట్రాటజీని ఫాలో అవుతోందనేది అర్థమవుతోంది. బీసీ రిజర్వేషన్లను పెంచుకునేలా పార్లమెంట్‌లో చట్ట సవరణ చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించనుంది. అప్పుడు బీసీ రిజర్వేషన్ల బాల్ బీజేపీ సర్కార్ కోర్టులోకి వెళ్తుందని, తమ పరిధిలో ఉన్నంత వరకు చేశామని ప్రజలకు చెప్పుకోవచ్చని కాంగ్రెస్‌ప్లాన్ అనే చర్చ సాగుతోంది. ఇదే సమయంలో 42శాతం బీసీ రిజర్వేషన్ హామీని చట్ట పరంగా కాకుండా, పార్టీ పరంగా నిలబెట్టుకుంటామని సీఎం



రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. స్థానికసంస్థల ఎన్నికల్లో 42శాతం సీట్లు డెడికేటెడ్‌గా బీసీలకే ఇచ్చి మాట నిలబెట్టుకుంటామంటున్నారు. అయితే ఇది స్థానిక సంస్థల వరకే పరిమితమా లేక అసెంబ్లీ, పార్లమెంట్ ఇతర ఎన్నికలకు కూడా పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇస్తారా అనేదానిపై మాత్రం స్పష్టత లేదు. ఇక మిగతా పార్టీలు కూడా బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే ఉన్న 22 శాతం రిజర్వేషన్ ప్రకారం ఆ సీట్లు బీసీలకు ఇస్తూనే, జనరల్ స్థానాల నుంచి మరో 20శాతం సీట్లు బీసీ కోటాలో చేర్చేలా ఆలోచనచేస్తోంది. సాంకేతిక కారణాలతో ప్రభుత్వ పరంగా 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యం కాకపోయినా పార్టీపరంగా ఎక్కువ సీట్లు బీసీలకు ఇచ్చామని చెప్పుకోవాలన్నది రేవంత్ సర్కార్ ఆలోచన. తాము బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వడానికి రెడీగా ఉన్నాం మీ సంగతి ఏంటంటూ బీఆర్ఎస్, బీజేపీపై ఇప్పటికే సీఎం సవాల్ చేశారు. ప్రభుత్వ పరంగా రిజర్వేషన్లు పెంచాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుందని కేంద్రంలో తమ ప్రభుత్వం లేదు. కాబట్టి ఇప్పుడు అది సాధ్యం కాదని ప్రజలకు చెప్పాలనుకుంటూనే, పార్టీ పరంగా 42శాతం బిసిలకు స్థానికసంస్థల టికెట్లు ఇచ్చి కామారెడ్డి డిక్కరేషన్‌ను తు.చ తప్పకుండా అమలు చేశామని చెప్పేందుకు సిద్ధమవుతోంది. మరోపక్క దేశవ్యాప్తంగా సగటున ప్రతి జనాభా లెక్కల్లో 13 పెరుగుదల కనిపిస్తుంది. కానీ తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కులగణన లెక్కల్లో మాత్రం బీసీ జనాభా తగ్గినట్లు, ఓసి జనాభా పెరిగినట్లు కన్పిస్తుండటంతో వివాదం చెలరేగింది. అయితే ఇందులో ఒక లాజిక్ ఉందంటున్నారు అధికారులు. 2014లో సకుటుంబ సర్వే ఫలితాల్లో మొదటగా ముదిరాజ్, 2వ స్థానంలో మున్నూరు కాపు, 3వ స్థానంలో గౌడ, 4వ స్థానంలో యాదవ సామాజిక వర్గాలున్నాయి. కానీ ఇప్పుడు మాత్రం మున్నూరుకాపు సామాజిక వర్గం 4వ స్థానంలో ఉందనేది అనధికార సమాచారం. ఇందువల్లనే మొత్తం బీసీలు తగ్గిపోయారనే వాదన ఉంది. కాపులు గతంలో ఓసీ కేటగిరీలో ఉండేవాళ్లు. ఇప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్‌లో కాపులు ఓసి క్యాటగిరీలోనే ఉన్నారు. 1950 తర్వాత తెలంగాణలో మున్నూరు కాపులోని కొన్ని వర్గాలను గుర్తించి బీసీలలో చేర్చారు. ఇప్పటికీ తెలంగాణ పల్లెల్లో మున్నూరు కాపులకు, రెడ్లకు పెద్ద తేడా ఉండదు. దీంతో మున్నూరు కాపులు చాలామంది రెడ్డి అని పేరు వెనకాల తగిలించుకున్నారు. తాజాగా జరిగిన సర్వేలో రెడ్డి అనే పేరు చివరి అక్షరాన్నిచూసి వాళ్ళందరినీ సర్వేయర్లు ఓసి జాబితాలో చేర్చినట్లు తెలుస్తోంది. రెడ్డి అని పేరుచివర్లో తగిలించుకున్న వారంతా మున్నూరు కాపులే అయి ఉండడంతో వారి జనాభా తగ్గిపోయింది. కానీ సాంకేతికంగా పేరు చివర రెడ్డి ఉన్న వాళ్లంతా బీసీ సర్టిఫికెట్ పొంది ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గం. సర్వే చేసేందుకు వెళ్లిన సర్వేయర్లకు ఈ విషయం పూర్తిస్థాయిలో తెలియకపోవడంతో వారిని ఓసిక్యాటగిరీలో చేర్చారు. ఇందువల్లనే తెలంగాణలో బీసీ జనాభా తగ్గి ఓసి జనాభా పెరిగినట్లుగా కనిపిస్తుంది అనేది ఒక ప్రచారం. అసలు మొత్తం జనాభా తగ్గింది అనేది మరో ఆరోపణ. ఇందులో కూడా ఓటర్ లిస్టును ఇప్పుడున్న కులగణ సర్వేతో పోల్చిచూడడం వల్ల వస్తున్న ఇబ్బంది అని కొంత మంది అధి కారులు చెబుతున్నారు. ఇక బీసీల్లో బీసీ ఏ, బీసీ బి, బీసీడి లు మాత్రమే హిందూ బీసీలు. బీసీ సి వర్గంలో ఎస్సీ సామాజిక వర్గంలోని ప్రజలెవరైనా క్రైస్తవ మతంలోకి వెళ్తే వారు బీసీ సి కింద పరిగణింపబడతారు. బీసీ ఈలోముస్లిం, మైనార్టీల్లో సామాజిక, ఆర్థిక వెనకబాటు ఉన్నవారు వస్తారు. దాదాపుగా బీసీ ఏలో 68 కులాలు, బీసీ బిలో 28 కులాలు, బీసీ సీలో ఒకటి, బీసీ డిలో 51 కులాలున్నాయి. ముస్లిం మైనార్టీలకు సంబంధించి బీసీలైన బీసీ ఈ వర్గంలో 14 కులాలు ఉన్నాయి. మొత్తంగా బీసీ సామాజిక వర్గంలో 162 కులాలు ఉన్నాయి. ఇప్పుడు పదేళ్ల తర్వాత 2024లో జరిగిన కులగణన సర్వేలో పాల్గొన్న మొత్తం జనాభా 3.54 కోట్లు అయితే సర్వేకు దూరంగా ఉన్న జనాభా దాదాపు 16 లక్షలని ప్రభుత్వం తెలిపింది. అంటే మొత్తం జనాభా 3.70 కోట్లు. 2011 జనగణనలో తెలంగాణ జనాభా 3.51 కోట్లు. 2014 నాటికి సమగ్ర సర్వేలో పెరిగిన జనాభా 3.63 కోట్లు అంటే దాదాపు మూడు ఏండ్లలో 12 లక్షలు పెరిగింది. అంటే ఏడాదికి సగటున 4 లక్షల జనాభా పెరిగింది. ఈ సగటును పరిగణనలోకి తీసుకున్నా 2014 నుండి 2024 వరకు జనాభా దాదాపు 35 40 లక్షలు పెరగాలంటే 4 కోట్లకు పైగా ఉండాలి. కానీ లక్షల్లో జనాభా తక్కువగా నమోదైంది. అంటే సర్వేలో పాల్గొన్నది 97 శాతం కాదు. అంత కంటే తక్కువే. దాదాపు 56 మంది ప్రజలు సర్వేకు దూరంగా ఉండి ఉంటారు. ఇదే సమయంలో రాష్ట్రంలో గతంతో పోలిస్తే బీసీ జనాభా పెరిగిందని కులగణన సర్వేపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 51.09 గా నమోదైన బీసీ జనాభా శాతం ఇప్పుడు 56.33కు పెరిగినట్లు లెక్కలు చెప్పారు. అలాగే షెడ్యూల్డ్ జనాభా 9.8నుండి 10.45కు, ఇతర కులాల జనాభా 21.55 నుండి 15.79 కు తగ్గిందని తేల్చారు. ఏది ఏమైనా ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇచ్చే వరకూ బీసీ జనాభాపై ఆందోళన తగ్గే అవకాశం కనిపించడం లేదు. ●

# ‘కల్లల’ దారిలో..

పంజాబ్

జీవితం కొత్త బంగారు లోకంలా మారుతుందని కన్న కలలు ఒక్కక్షణంలో పగిలిపోయాయి. ఏదో విధంగా అమెరికా చేరితే అక్కడ కనీసం ఏ హోటల్ లోనో, ఫాంహౌస్‌లోనైనా పనిదొరకకపోతుందా! అనే ఆశతో అడ్డదారులగుండా వెళ్లి హాయిగా బతకొచ్చనుకొన్న చాలా మంది చేతులకు బేడీలు, కాళ్లకు సంకెళ్లు వేయించుకొని ‘ప్రత్యేక సైనిక విమానం’లో తిరిగి వచ్చారు. వాళ్లని అలా తోసేసింది అమెరికాప్రభుత్వం. ట్రంప్‌తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొన్న అనేకానేక ‘విపరీత చర్యల’లో ఇది ఒకటి. అన్ని అనుమతులు, అధికార పత్రాలతో వెళ్లి ఉద్యోగాలు సంపాదించుకొని ఇక అక్కడ స్థిర పడతామనుకొన్న వారికి కూడా ఆందోళనకర పరిస్థితి ఏర్పడుతున్నప్పుడు అడ్డదారిలో, అక్రమంగా అమెరికా చేరుకొన్న వారి పరిస్థితి ఎలా ఉంటుంది? నయవంచన చేసే ఏజెంట్లకు 20 నుంచి 80లక్షల దాకా సమర్పించుకొని అక్రమంగా అమెరికా చేరిన భారతీయులు దాదాపు 18 వేల మంది ఉన్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. వారందరిని వెనక్కి పంపడం కోసం అమెరికా ప్రభుత్వం కంకణం కట్టుకొంది. అలాగే మరికొన్ని దేశాల నుంచి అక్రమంగా వలసవచ్చిన వారిని కూడా. అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించడానికి అడ్డదారులు చూపిన ఏజెంట్లు దాదాపు 12వేల కోట్లు జేబులో వేసుకొన్నట్లు తెలుస్తోంది. ఒక్క పంజాబ్‌లోనే ఎనిమిదివేల మంది యువకులు దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలు పోగొట్టుకున్నట్లు సమాచారం. గత బుధవారం (5,ఫిబ్రవరి) అమృత్‌సర్‌లో వాలిన అమెరికా ‘లోహ విహంగం’ లోంచి 104మంది అక్రమవలసదారులు వెర్రిముఖాలు వేసుకొని దిగారు. వారిలోచాలా మంది చేతులకు, కాళ్లకు సంకెళ్లు కనిపించాయి. విమానంలో కదలడానికి కూడా అవకాశం లేకుండా వారిని కూర్చోబెట్టారుట. అమెరికా దృష్టిలో వారు తప్పుచేసినవారైతే కావచ్చు! కానీ వాళ్లు మనుషులే కదా! అమృత్‌సర్‌లో దిగిన ‘సి-17’ ఒక సైనిక విమానం. ఆ విమానంలో సంకెళ్లు వేసి పంపించిందంటే ‘బందీ’లుగా వారిని పరిగణించిందని అర్థం. అంటే బందీలకు ఎలాంటి ‘శిక్ష’లు వేస్తారో వారు కూడా అవన్నీ అనుభవించివచ్చారన్నమాట. కొన్ని లక్షలు పోగొట్టుకుని

ఎ.వి.వి ప్రసాద్

అక్కడికి వెళ్లడమేకాక, ఎంతో దీనావస్థలోఅక్కడి నుంచి వచ్చారంటే వారి జీవితం ఎంత దుర్భరంగా మారిందో చెప్పడానికి ఇంకేం కావాలి! 15 లక్షల మంది ఇతర దేశాల వారిని ఇలాపంపించి వేయడానికి అమెరికా రూపొందించిన వ్యూహంలో ఇదొక అంకం మాత్రమే. అమెరికాలో అక్రమవలసదారులు ఎంతమంది ఉన్నారనే అంశంపై రకరకాల లెక్కలు చెబుతున్నారు. రోజుకోకథ చెబుతున్నారు. మొత్తం అక్రమ వలస దారులు 7.25లక్షలని మరోలెక్క. దాని ప్రకారంభారతీయుల సంఖ్యకూడా పెరుగుతుంది. రానున్న రోజుల్లో అటువంటి ‘విమానాలు’ మరికొన్ని మన ఎయిర్ పోర్టుల్లో దిగవచ్చు. మొన్న అమృత్ సర్‌కు వచ్చిన విమానం లో పంజాబ్‌కు చెందిన వారు 30మంది



సైనిక విమానం

ఉండగా, హర్యానా-33, గుజరాత్-33, మరికొన్ని రాష్ట్రాల వారుఉన్నారు. వారిలో కొందరు మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. నిజానికి ఇది మొదటిసారికాదు. అక్రమ వలసదారులంటూ ముద్రవేసి గతంలో కూడా వందల సంఖ్యలో భారతీయుల్ని వెనక్కిపంపిన సందర్భాలున్నాయి. గత అక్టోబర్‌లో 100 మంది అమెరికా నుండి తిరిగొచ్చారు. అంతకుముందు 2023 అక్టోబర్ నుంచి గత సెప్టెంబర్ దాకా 1100మందిఅక్రమ వలసదారులు వెనక్కి వచ్చారంటే నిత్యం ఎంత మంది అక్కడికి అక్రమంగా చేరుతున్నారో అర్థం చేసుకోవచ్చు. దీనంతటికి ప్రధాన కారణం దళారులు. వారు చెప్పేమాటలు నమ్మే అమాయకులు. ఉన్న కాస్త ఇల్లు, కొద్దిపాటి పొలం అయిన కాడికి అమ్మేసి, దళారుల మాటలు నమ్మి వారి వెనుక అమెరికా వెళ్తున్నవారే ఎక్కువ. కొడుకులు అమెరికావెళ్తే బాగా డబ్బుసంపాదించి తమ కష్టాలు తీరుస్తారనే గంపెడాశతో ఉన్న ఆస్తులన్నీ కుదువబెట్టి పంపించే తల్లిదండ్రులే ఎక్కువ మంది. టెన్త్ పాసవ్వగానే చాలా మంది ఈ ఏజెంట్ల చేతిలో పడుతు న్నారు. పేదరికంలో మగ్గుతున్నవారిని దళారులు తేలికగా ఆకర్షించి రకరకాల మార్గాల ద్వారా అమెరికా చేరుస్తున్నారు. వారిదగ్గర ఎటువంటి అనుమతులు, అధికార పత్రాలు ఉండవు. వాటి గురించి తెలియనివారే వారిలోఎక్కువ. రకరకాల అడవి మార్గాల ద్వారా ప్రయాణించి వారందరిని తీసుకువెళ్తుంటారు. కొంత మంది డ్రగ్స్, దోపిడీ ముఠాలలో చేరి ఆ వక్రమార్గం కూడా పడుతుంటారు. ముఖ్యంగా పనామా, గ్వాటెమాలా, కోస్టారికా వంటి దేశాల నుంచి అమెరికాకు అక్రమంగా చేర్చడానికి ఏజెంట్లు ప్రయత్నిస్తుండగా, మార్గమధ్యంలో వారిలో కొందరు యువకులను డ్రగ్స్ ముఠాలు ఆకర్షించి తమతో చేర్చుకుంటాయి. ఎంతో ప్రతికూల వాతావరణం ఎదురైనా ఎలాగోలా అమెరికా చేరుతామనే ఆశవారిని ముందుకు నడిపిస్తూఉంటుంది. తీరాఅక్కడికి చేరాక ఏజెంట్లు వదిలే యడంతో దిక్కుతోచని పరిస్థితిలోపడి బిచ్చమెత్తుకునేస్థాయికి చేరుకుంటారు. కొందరు అలవాటైనదోపిడీలు, అక్రమపనులకు పాల్పడుతూ పోలీసులకు దొరికిపోయి జైళ్లపాలవుతుంటారు. ఉన్నతవిద్య కోసం కెనడా, అమెరికా వెళ్లినదాదాపు 20వేలమంది భారతీయ విద్యార్థులు అక్కడ కళాశాలల్లో చేరలేదని ఇటీవల ఓ నివేదిక వెల్లడించింది. మరి వారంతా ఏమయినట్లు? పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తున్నామంటూ చెప్పేకొందరు నేరస్తులుగా మారినట్లు వార్తలు వినిపిస్తుంటాయి. ఇటువంటి విచారకర ఘటనలు అనేకానేకం. అమెరికాను ఒక భూతల స్వర్గంగా భావించేవారు ఉన్నంతవరకు ఇలాంటి ఘోరమైనపరిస్థితులే ఏర్పడుతుంటాయి. సగటు భారతీయుడు అమెరికా కలలుకంటూ కూర్చుంటే ముందు ముందు ఇంకా ఘోరమైన ఉదంతాలు వినవలసి వస్తుందేమో! సురక్షితమైన వలసలను ప్రోత్సహించేలా కేంద్రం పటిష్టమైన చట్టం రూపొందిస్తే కొన్నివేలమంది భారతీయులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పుడున్న చట్టాలను చాలా మెరుగుపరచవలసి ఉంది. ●

# ప్రధానికి ఎన్నికల పరీక్ష

కొసావో

ఆగ్నేయ యూరోప్‌లోని చిన్న దేశం ఆఇప్పుడు సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సిద్ధం అవుతోంది. నాలుగేళ్ల క్రితం అద్వితీయ మెజార్టీతో గెలిచిన ప్రస్తుత ప్రధాని ఆల్బిన్ కుర్తి మళ్లీ తన అదృష్టం పరీక్షించుకోనున్నాడు. ఎన్నికల బరిలో మరో ఇద్దరుముగ్గురు నిలిచినా ప్రధానంగా కుర్తిపేరే ఎక్కువ వినిపిస్తోంది. పాలనాపరంగా సంస్కరణలు తీసుకురావడం తోను పొరుగుననే ఉన్న సెర్బియాతో ఉన్న వివాదాలను పరిష్కరించుకునే దిశగా ఆయన వేసిన అడుగులు అక్కడి ప్రజలను ఆకర్షించాయి. తొమ్మిదో తేదీ జరిగే ఎన్నికలు ఆ దేశ సార్వభౌమత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. 2008లో స్వాతంత్ర్యం ప్రకటించుకున్న తర్వాత ప్రపంచ దేశాలు ప్రత్యేకించి ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించిన ఈ దేశాన్ని సెర్బియా మాత్రం గుర్తించలేదు. ఎందుకంటే మెజార్టీ ప్రాంతాలన్నీ సెర్బియా భాష మాట్లాడే ప్రజానీకమే ఎక్కువ నివసిస్తుంటారు. యూరోప్ కూటమిలో ఎగువ మధ్యతరగతి కేటగిరీ దేశంగా గుర్తించినాకొసావో ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం అత్యంత పేద దేశంగానే కొనసాగుతోంది. మొత్తం 26రాజకీయ పార్టీలు ఒక స్వతంత్ర అభ్యర్థి తమతమ అభ్యర్థులను ఎన్నికల్లో పోటీకి దించాయి. మొత్తం 120 మందిని పార్లమెంటుకు ఎన్నుకోవడం ఆపై మెజార్టీ సాధించిన పార్టీకి అధికార పగ్గాలు కట్టబెట్టడం రివాజుగానే వస్తోంది. సెర్బ్ మైనార్టీలకు పది, మరో పది ఇతర మైనార్టీలకు స్థానాలు రిజర్వుచేసారు. కొసావోకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పూర్తికాలం పనిచేసిన పార్టీగా అల్బిన్ కుర్తి పార్టీకి పేరుంది. అందువల్లనే ఈసారికూడా పాలనా పగ్గాలుచేపట్టే దిశగా ఆయన వ్యూహాలు అమలు చేస్తున్నారు. అల్బేనియా, మాంటెనెగ్రో, సెర్బియా, ఉత్తర మెసిడోనియా దేశాలు సరిహద్దులుగా ఉన్న ఈ చిన్నదేశంలో ఈ సరిహద్దు దేశాల ప్రభావం కూడా ఎక్కువగానేకనిపిస్తుంది. 18 లక్షల జనాభా ఉన్న ఈ దేశ జిడిపి 9.4 బిలియన్ డాలర్లుగా ఉంది. యూరో కరెన్సీనే వినియోగిస్తున్న ఈదేశం స్వతంత్రంగా ఆవిర్భవించిన తర్వాత ఇప్పుడు ఐరోపా కూటమిలో సభ్యత్వం తీసుకోవాలని నిర్ణయించుకుంది. దేశంలో రాజకీయ అనిశ్చితిని పారద్రోలి ఏకపార్టీ పాలననే తీసుకురావాలన్న లక్ష్యంతో కుర్తీ

గన్ని మోహన్


ఎన్నికల బరిలో నిలిచారు. అల్బేనియా వేర్పాటువాదులు, సెర్బియా ప్రభుత్వదళాల మధ్యఏడాది కాలంపాటు జరిగిన యుద్ధం తర్వాత జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలుకావడంతో ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాలకు సైతంవీటిపై ఆసక్తి పెరిగింది. వామపక్ష వెటెవెండోస్తే పార్టీ అధినేతగా కుర్తీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక ఇతరత్రా డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ కొసావో పిడికే దేశంలోని అత్యంత పురాతన పార్టీ లిబరల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ కొసావో ఎల్డీకే ఈ రెండూ కూడాకుర్తీ వామ పక్ష పార్టీకి గట్టిపోటీఇస్తున్నాయి. వీటిలో పిడికే పార్టీనాయకులకు యుద్ధ నేరాలకు పాల్పడినట్లు అంతర్జాతీయ న్యాయ స్థానంలో అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇక



అల్బిన్‌కుర్తి

మరోపార్టీ ఎల్డీకే నేత ఇబ్రహీం రుగోవా 2006 లో మరణించిన తర్వాత ఆపార్టీకి ప్రాభవం తగ్గిపోయింది. పింఛన్లు పెంచుతామని, విద్య, ఆరోగ్య సేవలు సమూలంగా ప్రక్షాళనచేసి మరింతచేరువ చేస్తామని ఉద్యోగుల జీతభత్యాలు కూడా పెంచుతామని వాగ్దానాలు చేస్తున్నాయి. అయితే ఇందుకు నిధులు ఎలా సమకూరుస్తారు. ఎక్కడినుంచి తెస్తారు అన్న వివరాలేమీ లేకపోయినా కొసావోలో మెరుగైన జీవితాన్ని ఇస్తామని మాత్రం అటు పిడికె, ఇటుఎల్డీకే పార్టీలు ముమ్మర ప్రచారంతో దూసుకువస్తున్నాయి. దేశంలోని ప్రతినగరంలోను, ప్రతి కుటుంబంలోను తమ పార్టీకి మెరుగైన మద్దతు కనిపిస్తోందని భావిస్తున్నా చివరినిమిషంలో కుర్తీకే ఎక్కువ అవకాశాలుంటాయని సర్వేలు చెపుతున్నాయి. విదేశీ సాయంపై ఎక్కువ ఆధార పడిన ఈ దేశానికి ఇప్పుడు ట్రంప్ రద్దుచేస్తానని చెపుతున్న యుఎస్ ఎయిడ్ సంస్థ నుంచి 200 కోట్ల డాలర్లవరకూ పెట్టుబడులసాయంఅందింది. అయితే కుర్తీ మాత్రం సెర్బియన్ దినార్ కరెన్సీ వినియోగంపై నిషేధం ప్రకటించారు. దీనితో ఐరోపాకూటమి రెండేళ్ల క్రితం కొన్ని ప్రాజెక్టులకు నిధులు కూడా నిలిపివేసింది. తాత్కాలికఆంక్షలు, చర్యలను పక్కనపెట్టి ఎన్నికలపై దృష్టికేంద్రీకరించిన కుర్తీ భవిష్యత్తు ధోరణి ఎలా ఉంటుందన్న దానిపై సెర్బ్ మైనార్టీలు ఎక్కువ ఆసక్తిచూపుతున్నారు. ఉత్తరప్రాంత సెర్బ్‌మైనార్టీల పట్ల అనుసరించే వైఖరిని స్పష్టం చేయాలంటూ అమెరికా, యూరోపియన్‌కూటమి ఒత్తిడితెస్తున్నాయి. ఈయూతో భాగస్వామ్యం పునరుద్ధరించుకోడానికి కొత్తప్రభుత్వం నిర్మాణా త్మక చర్యలు చేపట్టాల్సి ఉంటుందని ఆ దిశగానేవచ్చే ప్రభుత్వానికి మద్దతు కూడాఉంటుందని ఐరోపా కూటమి తెగేసి చెప్పింది. సెర్బియాతో సత్సంబంధాలు నెలకొల్పేందుకు రెండుదేశాల మధ్య సాధారణ స్థితిరావాలని అటు ఐక్యరాజ్యసమితితోపాటు యూరోపియన్ యూనియన్, అమెరికా దేశాలు అభిలషిస్తున్నాయి. షరతుల్లో భాగంగా సెర్బ్‌జనాభా మెజార్టీ ఉన్న మున్సిపాలిటీలకు ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన తెరపైకివస్తోంది. ముందు సెర్బియా తమదేశాన్ని గుర్తించినట్లు అధికారిక ప్రకటన చేసిన తర్వాతనే ఎలాంటి చర్చలైనా అనిప్రధాని కుర్తీ తెగేసి చెపుతున్నారు. ఈతరుణంలో జరు గుతున్న ఎన్నికలు ప్రపంచ దేశాలను ఆకర్షిస్తు న్నాయి. అంతేకాకుండా ఈ ఎన్నికలను పరిశీ లించేందుకు యూరోపియన్ యూనియన్ నుంచి 100 మంది పరిశీలకుల బృందం, యూరోప్ మండలినుంచి 18 మంది, అంతర్జాతీయంగా ప్రపంచస్థాయి సంస్థలనుంచి మరికొందరితో కూడిన ప్రతినిధుల బృందం తొమ్మిదోతేదీ జరిగే ఎన్నికలను పరిశీలించి నివేదికలు ఇస్తుంది. ఆ తర్వాతనే ఎన్నుకునే ప్రభుత్వాన్ని, దేశాన్ని యూరోపియన్ యూని యన్ ఐక్యరాజ్యసమితిలు ప్రత్యేక గుర్తింపు నివ్వడంతోపాటు సభ్యత్వం ఇస్తాయని తెలుస్తోంది. అందువల్లనే ఇప్పుడు కొసావోకు జరిగే ఈపార్లమెంటు ఎన్నికలు అక్కడిప్రజలకు అధికార పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకం అయ్యాయి. ●

# ప్లాస్టిక్ విష వలయంలో ప్రపంచం..



సుంకవల్లి సత్తిరాజు

పెరుగుతున్న ప్లాస్టిక్ వాడకం ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల్లో ఒకటి. ప్లాస్టిక్ వాడకం అత్యంత ప్రమాదకరమైన సమస్యగా మారిన నేపథ్యంలో పర్యావరణానికి పెను ప్రమాదం ఏర్పడింది. ప్రకృతి, పర్యావరణం, వాతావరణ మార్పులు, కాలుష్యం, భూతాపం వంటి సమస్యలపై దశాబ్దాల తరబడి అనేక అంతర్జాతీయ సంస్థలు పోరాడుతూనే ఉన్నాయి. కాని వీటిన్నింటినీ తలదన్నే విధంగా జన వాహినిలోకి నిశ్శబ్దంగా చొచ్చుకొచ్చిన ప్లాస్టిక్ భూతం తన పంజా విసిరి, సకల జీవరాశుల మనుగడపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. పర్యావరణ సమస్యలకు, వాతావరణంలో అవాంఛనీయమైన మార్పులకు ప్లాస్టిక్ వాడకం కారణం కాబోతున్న విషయం ప్లాస్టిక్ ఉత్పత్తులు ప్రారంభమైన తొలిదశలో అంతగా ఎవరూ పట్టించుకోలేదు. కాని రానురాను ప్లాస్టిక్ వాడకం“ ఇంతింతై వటుడింతై...“అన్న మాదిరిగా పెరిగి పెద్దదై మానవాళితోపాటు, ఇతర జీవరాశుల మనుగడను మట్టుబెట్టడానికి సంసిద్ధంగా ఉంది. ఇంతటి ప్రధానమైన సమస్యను ఈనాటికీ ప్రపంచం సరిగా గుర్తించకుండా నాన్పుడిధోరణి అనుసరించడం భవిష్యత్తును విస్మరించడమే కాగలదు. ప్లాస్టిక్ వలన జీవవైవిధ్యం దెబ్బతింటున్నది. పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్లాస్టిక్ వలన ఏర్పడే గ్రీన్ హౌస్ ఉద్గారాల వలన వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. భూతాపంలో కూడా ప్లాస్టిక్ ప్రధాన భూమిక పోషించడం ఆందోళనకరం. సముద్రాల్లో సుమారు 200 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలున్నట్టు కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఏటా సముద్ర జలాల్లో కోటి టన్నుల ప్లాస్టిక్ కలుస్తుందని ఒక అంచనా. ఇలా ఉండగా కొన్నిసర్వేల ప్రకారం సముద్రాల్లో 5 ట్రిలియన్లకు పైగా ప్లాస్టిక్ వ్యర్థాలున్నాయని, ఈ సంవత్సరం ఈ పరిమాణం మూడు రెట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. మనం వినియోగించి అవతలపారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు వివిధ మార్గాల్లో తిరిగి తిరిగి మన దగ్గరకే చేరుతున్నాయి. మైక్రోప్లాస్టిక్, నానోప్లాస్టిక్ రూపాల్లో మనం తినే ఆహారంలో కలిసి మన ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నది. సముద్రాల జలాల్లో కలుస్తున్న ప్లాస్టిక్ వలన సముద్ర జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. దట్టమైన మంచులో కూడా అత్యంత సూక్ష్మమైన ప్లాస్టిక్ పదార్థాలను కనుగొన్నట్టు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సముద్ర జీవుల ఉదరాల్లో ప్లాస్టిక్ ఉన్నట్టు తెలిసింది. మిలియన్ల సంఖ్యలో సముద్ర జీవులు ప్లాస్టిక్ వ్యర్థాల వలన మరణిస్తున్నట్టు తెలిసింది. జల జీవులను ఆహారంగా తినడం వలన మానవాళి అనేక ఆరోగ్యం పరమైన దుష్పరిణామాలను ఎదుర్కోవడం జరుగుతున్నది. చైనా, థాయిలాండ్, ఇండోనేషియా వంటి దేశాలు అత్యధికంగా ప్లాస్టిక్‌ను సముద్ర జలాల్లోకి విడుదల చేస్తున్నాయి. సముద్ర వ్యర్థాల్లో 85 శాతం భాగాన్ని ప్లాస్టిక్ ఆక్రమించింది. ప్లాస్టిక్ వలన ఏర్పడుతున్న అనర్థాలు తెలిసికూడా అనేక దేశాలు ప్లాస్టిక్ ఉత్పత్తిని, వినియోగాన్ని, ఎగుమతులను విరివిగా పెంచేశాయి. ఆసియా ప్లాస్టిక్ ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. చైనా, ఇండో నేషియా, జపాన్ మెక్సికో, వియత్నాం వంటిదేశాలు ప్లాస్టిక్ ను అధికంగా వినియోగిస్తున్నాయి. చైనా, ఉత్తర అమెరికా దేశాలు ప్లాస్టిక్‌ఉత్పత్తిలో ముందంజలో ఉన్నాయి. ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, రష్యా తదితర దేశాలు కూడా ప్లాస్టిక్ ఉత్పత్తిలో ముందుకు దూసుకుపోతున్నాయి. 2025 నాటికి సముద్రాల్లో కలిసే ప్లాస్టిక్ వ్యర్థాలు 250 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకునే అవకాశముంది. ఒక వైపు ప్లాస్టిక్‌ను వాడకూడదని ప్రభుత్వాలు నియంత్రణ పెడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్లను వాడితే జరిమానాలు విధిస్తామని ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వాలేప్లాస్టిక్ ఉత్పత్తులకు అనుమతులు మంజూరు చేస్తున్నాయి. ఎగుమతులు చేస్తున్నాయి. ప్లాస్టిక్ వినియోగించని ప్రభుత్వ కార్యాలయాలంటూ ఉన్నాయా? ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో



పౌరసరఫరాల శాఖలు ప్రజాపంపిణీ వ్యవస్థలో వివిధరకాల వస్తువులకు ప్లాస్టిక్ సంచులనే వినియోగించడం హాస్యాస్పదం. ప్రజలను ప్లాస్టిక్ వాడొద్దని చెబుతూనే ప్రభుత్వాలే ప్లాస్టిక్‌ను వినియోగించడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం. పర్యావరణంపై పలు అంశాలు తీవ్రప్రభావంచూపుతున్నాయి. ఒకవైపు కాలుష్యం, మరో వైపు చెట్లనునరికి పచ్చదనం లేకుండా చేయడం, ఇంకోవైపు పారిశ్రామిక వ్యర్థాలు పంట పొలాల్లో పురుగు మందులను విచక్షణా రహితంగా వినియోగించడం వలన ప్రకృతిలో ఏర్పడుతున్న ప్రమాదకరమైన మార్పులు తీవ్రమైన కలతకు గురిచేస్తున్నాయి. ప్రకృతి రచయితగా, ప్రపంచ పర్యావరణ ఉద్యమంలో అమెరికాకు చెందిన రాచెల్ లూయిస్ కార్సన్ ప్రసిద్ధి గాంచిన విషయం లోకవిదితమే. జీవావరణం, పర్యావరణం, సముద్రాలను కాలుష్యం నుండి రక్షించడానికి ఉద్యమించిన కార్సన్ తరహాలోనే సుమారు అర్థశతాబ్దం క్రితం అప్పటి అమెరికా సెనేటర్ “గేలార్డ్ ఆంటోన్ నెల్సన్“ పర్యావరణ పరిరక్షణ గురించి, మనం నివసించే భూమి గురించి, మానవ నిర్లక్ష్యం వలన రాబోయే విపత్తుల గురించి ఈ ప్రపంచాన్ని ముందే హెచ్చరించాడు. అతని ఆలోచనలకు, ఉద్యమాలకు ప్రజల్లో మంచి స్పందన లభించింది. గేలార్డ్ నెల్సన్ కోట్లాదిమంది అమెరికన్లతో భారీ పర్యావరణ ఉద్యమాన్ని నిర్మించాడు. మనం నివసించేభూమిని కాపాడుకోవాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ప్రజల్లో అవగాహన కలిగించాడు. పర్యావరణ కార్యశీలతలో కదం తొక్కిన కెరటంగా“ గేలార్డ్ నెల్సన్“ పేరొందాడు. ప్రస్తుత ఆధునిక యుగంలో ఇలాంటి ఉద్యమాలు ఎంతో అవసరం. ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువులు హోరెత్తుతున్న నేటి కాలంలో రాబోయే విపత్కర పరిణామాల గురించి అట్టడుగు స్థాయి వరకు అవగాహన అవసరం. 2050 నాటికి సముద్రాల్లో నివసించే జీవజాలం కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే అధికంగా ఉంటాయని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. ప్రపంచంలో సముద్ర కాలుష్యంలో 80శాతం వ్యవసాయ వ్యర్థాలు, పురుగు మందుల అవశేషాల వలన ఏర్పడుతున్నది. దాదాపు వెయ్యిరకాల సముద్ర జీవజాతులు ప్లాస్టిక్ వలన ప్రభావితం అవుతున్నాయి. ప్రపంచంలో సగానికి పైగా జీవజాలం అనుకూల పరిస్థితుల్లో ఈ శతాబ్దాంతానికి అంతరించిపోయే అవకాశముంది. ప్రపంచంలో 60 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలకు సుమారు 12 దేశాలు కారణమవుతున్నాయని కొన్ని సర్వేల వాదన. చైనా, అమెరికా, భారత్, బ్రెజిల్, మెక్సికో దేశాలు అత్యధిక ప్లాస్టిక్ వ్యర్థాలకు కారణంగా పేర్కొంటున్నారు. కోకోకోలా, పెప్సీ వంటి ఉత్పత్తుల వలన ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. చైనా బంగారంలోనే కాదు ప్లాస్టిక్ తయారీలో కూడా ప్రథమ స్థానంలోఉంది. ప్రపంచంలో అత్యధిక ప్లాస్టిక్ తయారీ చేస్తూ కేవలం 17శాతం మాత్రమే రీసైక్లింగ్ చేస్తున్న దేశంగా చైనా పేర్కొనబడుతున్నది. సమస్యను సృష్టించడం సులభం. సమస్యను పరిష్కరించడం చాలాకష్టం. మనకు తెలియకుండానే మనం సమస్యల వలయంలో కూరుకుపో యాం. వీటి పరిష్కారం చేతగాక దాదాపుగా చేతులెత్తేశాం. అయినా పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ, ప్రజలకు అవగాహన పేరుతో తూతూ మంత్రంగా ఏవేవో కార్యక్రమాల ను నిర్వహిస్తూ, ఏదో జరిగిపోవాలని, సమస్యలు పరిష్కా రమైపోవాలనిఆశిస్తున్నాం. ఆధునికంగా జీవించాలనే పేరుతో లేనిపోని అలవాట్లను మనజీవితానికి అన్వయింప చేసుకున్నాం. ప్రకృతిని విధ్వంసం చేసుకున్నాం. పర్యావరణాన్ని చేజేతులా నాశనం చేసుకున్నాం. కాలుష్యాన్ని కొని తెచ్చు కున్నాం. మానవ స్వార్థం జీవవైవిధ్యాన్ని దెబ్బతీసింది. అందమైన ప్రకృతిని అంధవికారంగా మార్చి, వాతావరణాన్ని విష వాయువులతో ప్లాస్టిక్ వ్యర్థాలతో నింపి, మనం నివ సించే భూగ్రహాన్ని మానవాళి అస్థిత్వానికి అననుకూలంగా మార్చేశాం. భూతల ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోతు న్నాయి. గ్లోబల్ వార్మింగ్ ఒక క్లిష్టమైన సమస్యగా మారిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో భూఉష్ణోగ్రతలు తగ్గించడానికి కుదిరిన పారిస్ ఒప్పందం నుండిఇటీవల అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం తప్పుకోవడం బాధ్యతారాహిత్యం. మానవ అవసరాల కోసం సృష్టించుకున్న అనేక విధానాలు మానవ విధ్వంసానికి దారితీస్తున్నాయి. ప్లాస్టిక్ వినియోగం నిత్యజీవితంలో పెనవేసుకుపోయింది. వినియోగం ఇలాగే కొనసాగితే భూగోళం ప్లాస్టిక్ నిలయంగా మారి, అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయి. ప్లాస్టిక్ విషవలయంలో చిక్కుకుని విలవిల్లాడుతున్న ప్రపంచాన్నికాపాడాలి. ●

9-2Pg5exH.qxd:9-2Pg5exH.qxd 1/1/02 6:56 AM Page 1



# ఇజ్రాయెల్‌కు అమెరికా భారీ బహుమానం!

## 7.4 బిలియన్ డాలర్ల ఆయుధాల విక్రయానికి ఆమోదం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** ఇజ్రాయెల్, గాజా యుద్ధం తాజా పరిస్థితిపై చర్చించడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే టెల్‌అవీవ్‌కు అమెరికా భారీ గిఫ్ట్‌ను ప్రకటించింది. అగ్రరాజ్యం తయారుచేసిన 7.4 బిలియన్ డాలర్ల విలువైన బాంబులు, క్షిపణులను ఇజ్రాయెల్‌కు విక్రయించేందుకు ఆమోదం తెలిపింది. అమెరికా డిఫెన్స్ సెక్యూరిటీ కో ఆపరేషన్ ఏజెన్సీ (డిఎస్‌సిఎ) ఈ విషయాన్ని ఓ ప్రకటనలో పేర్కొంది. 600 మిలియన్ డాలర్ల హెల్‌ఫైర్ క్షిపణులతోపాటు 6.75 బిలియన్ డాలర్ల బాంబులు, మార్గదర్శక కిట్‌లు విక్రయించేందుకు నిర్ణయించినట్లు తెలిపింది. 'ఇజ్రాయెల్ ప్రస్తుత, భవిష్యత్తు బెదరింపులను ఎదుర్కొనేందుకు, దాని మాతృభూమి రక్షణ బలోపేతానికి ఇది ఉపయోగపడుతుంది. సరిహద్దులు, కీలకమైన మౌలిక సదుపాయాల రక్షణకు ఐడిఎఫ్ సామర్థ్యాన్ని ఇది మెరుగుపరుస్తుంది' అని డిఎస్‌సిఎ పేర్కొంది. ప్రస్తుతం నెతన్యాహు అమెరికాలో పర్యటిస్తున్న క్రమంలోనే ఇంత మొత్తంలో ఆయుధాల విక్రయానికి ఆమోదం రావడం గమనార్హం.



ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణకు ముందు రఫాలో పౌరుల భద్రత, వారికి మానవీయ సాయంపై అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్‌కు అందాల్సిన కీలక ఆయుధాల షిప్‌మెంట్‌ను అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ నిలిపివేశారు. అయితే, తాజాగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వెంటనే ట్రంప్ ఆ దేశానికి ఆయుధాలను ఇచ్చేందుకు ఆమోదం తెలపడం గమనార్హం.

2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్ హమాస్ మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 1200 మందికిపైగా ఇజ్రాయెల్ పౌరులు చనిపోగా, 250 మందిని హమాస్ మిలిటెంట్లు బందీలుగా చేసుకున్నారు. దీంతో హమాస్‌పై ఇజ్రాయెల్ భీకరంగా విరుచుకుపడింది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా, అక్టోబరు 7 నాటి ఘటనకు సూత్రధారి యహ్యా సిన్వార్‌తోపాటు కీలక నేతలను హతమార్చింది. టెల్‌అవీవ్ దాడుల్లో గాజాలో 46,000 మందికిపైగానే పాలస్తీనీయులు మృతి చెందారు. ఈ నేపథ్యంలో అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిత్వంతో పాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.



# టిక్కెట్లు దక్కని వారు ఫిరాయించి పగ తీర్చుకున్నారు!

## ఆ 8 స్థానాలు బిజెపికి ఎలా దక్కాయంటే..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశరాజధాని ఢిల్లీలో దాదాపు 26 యేళ్ల తర్వాత బిజెపి అధికార పీఠం దక్కించుకుంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఈ ఎన్నికల్లో బిజెపి నాయకత్వం తోపాటు కార్యకర్తలు కూడా చెమటోడ్చి పని చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని విభేదాలు కూడా రచ్చకెక్కి ఓటమికి కారణమయ్యాయి. గతేడాది ఆప్ ఎంపి స్వాతిమలివాల్ చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం రేకెత్తించాయి. అలాగే ఆప్ నుంచి బిజెపిలోకి ఫిరాయించిన 8 మంది ఎమ్మెల్యేలు కూడా బిజెపి విజయానికి కూడా పనిచేశారు. దీంతో ఆ మొత్తం 8 నియోజక వర్గాల్లోనూ బిజెపి అభ్యర్థులే గెలుపొందారు. ఢిల్లీలో పాలం, త్రిలోక్‌పురి, మదిపుర్, కస్తూర్బా నగర్, ఉత్తమ్‌నగర్, బిజ్వాసన్, మెహ్రౌలీ, ఆదర్శ్‌నగర్ అసెంబ్లీ స్థానాలను 2020 ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుచుకుంది. అయితే తాజా ఎన్నికల్లో ఆప్ పార్టీ అధినాయ కత్వం ఈ 8 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చింది. మొత్తం 8మంది సిట్టింగ్ ఎమ్మెల్యే లను పక్కన పెట్టంది. దీంతో ఆ ఎనిమిది మంది ఆప్ పార్టీకి రాజీనామా చేసి చేసి బిజెపిలో చేరిపోయారు. బిజెపి వారిలో ఒక్కరికి కూడా సీటు ఇవ్వలేదు. కానీ, వారి సేవలను వినియోగించుకుంది. దీంతో తాజా ఎన్నికల్లో ఆ 8నియోజక వర్గాల్లోనూ బిజెపి జయకేతనం ఎగురవేసింది. అలా 2020లో ఆప్ పార్టీకి కంచుకోటగా నిలిచిన ఆ 8నియోజకవర్గాలు తాజా ఎన్నికల్లో బిజెపి చెంతకు చేరాయి. తాజా ఎన్నికల్లో న్యూఢిల్లీ సీటు నుంచి పోటీ చేసిన కేజ్రీవాల్ కూడా ఓడిపోయారు. అలాగే డిప్యూటీ సిఎం మనీష్ సిసోసియాతో పాటు పలువురు కీలక నేతలు కూడాఓటమి పాలయ్యారు. పదేళ్ల అధికారంలో కొనసాగిన ఆప్ పార్టీలో అంతర్గత విభేదాలు కూడా బిజెపి ఘన విజయానికి తోడ్పాటునందించాయి.



# 'యమునా' శాపమే ఆప్‌ను ఓడించింది

## బిజెపి ఎంపి మనోజ్‌తివారి విమర్శ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో బిజెపి దూసుకుపోతోంది. ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్ దాటి జోరు ప్రదర్శిస్తోంది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సిఎం మనీష్‌సిసోడియా పరాజయం పాలయ్యారు. వెనుకంజలో ఉన్న ఆప్‌పై కాషాయపార్టీ విమర్శలు గుప్పిస్తోంది. యమునా నది శాపం తగలడంవల్లే వారు ఓడిపోయారంటూ వ్యాఖ్యానించింది. ఢిల్లీలో బిజెపి విజయం ఖరారైంది. త్వరలో రాజధానిలో మా ప్రభుత్వం కొలువుదీరనుంది. కేజ్రీవాల్ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. మంచినీటికి బదులుగా మద్యం పంపిణీ చేశారు. యమునా నది శాపం వారికి తగిలింది. కాంట్రాక్టు కార్మికులు, ఉపాధ్యాయులు జీవితాలను అతలాకుతలం చేశారు. బస్సు డ్రైవర్లను తొలగించి వారి పెన్షన్‌ను నిలిపివేశారు. ఆయుష్మాన్ భారత్ ప్రయోజనాలను ప్రజలకు అందనివ్వకుండా అడ్డుపడ్డారు.

బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాయక తొలి కేబినెట్ సమావేశంలో ఆరోగ్య పథకాల అమలుపై దృష్టిసారిస్తుంది అని బిజెపి ఎంపి మనోజ్ తివారి పేర్కొన్నారు. మా పార్టీ యమునా నదిని పరిశుభ్రంగా మారుస్తుంది. ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు నదీ తీరాలకు వెళ్లేలా సౌకర్యాలు కల్పిస్తుంది. నీటిలో మునిగేలా శుభ్రపరుస్తాం. ఢిల్లీ సిఎం అభ్యర్థి అంశంపై బిజెపి అతి త్వరలో నిర్ణయం తీసుకుంటుంది. 20 ఏళ్ల పాటు ప్రభుత్వాన్ని నడిపించే సామర్థ్యం ఉన్న వ్యక్తినే నియమించే అవకాశం ఉంటుంది.

ఇక కేజ్రీవాల్ పంజాబ్‌కు పారిపోక తప్పదు అని ఎద్దేవా చేశారు. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో బిజెపి అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ పరాజయం పాలయ్యారు. జంగ్‌పురలో మనీష్‌సిసోడియా ఓడిపోయారు. ఈ స్థానంలో బిజెపి అభ్యర్థి తర్వీందర్‌సింగ్ గెలిచారు. మరోవైపు, కాషాయ పార్టీ అభ్యర్థి రమేష్ బిధూరిపై స్వల్ప తేడాతో సిఎం అతిశీ విజయం సాధించింది. ముందునుంచి వెనుకంజలో కొనసాగిన అతిశీ చివరి రౌండ్‌లో పుంజుకున్నారు.

# జోబైడెన్‌కు దేశరహస్య సమాచారం తెలుసుకునే అనుమతి రద్దు

## యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ దేశ రహస్య సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం లేదని ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయా అనుమతులను రద్దు చేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ట్రూత్ సోషల్ వేదికగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 'ప్రస్తుతం జో బైడెన్ రహస్య సమాచారం పొందాల్సిన అవసరం లేదు. అందువల్ల మేము వెంటనే ఆయన భద్రతా అనుమతులను రద్దు చేస్తున్నాం. ఆయన రోజువారీ ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్‌లను నిలిపివేస్తున్నాం. 2021లో నాకు ఇంటెలిజెన్స్ కమ్యూనిటీ నుంచి జాతీయ భద్రతా సమాచారం తెలుసుకోవడాన్ని నిలిపివేశారు. దానికి ప్రతిగానే నేను ఈ చర్యలు తీసుకుంటున్నా. అంతేకాక.. ఆయన పేలవమైన జ్ఞాపకశక్తితో బాధ పడుతున్నట్లు తెలుస్తోంది. అందువల్ల దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారం విషయంలో జాగ్రత్తలు వహించాలని నిర్ణయించుకున్నా. నేను ఎల్లప్పుడూ జాతీయ భద్రతను రక్షిస్తా' అని ట్రంప్ రాసుకొచ్చారు. కాగా, ట్రంప్ నిర్ణయంపై బైడెన్ ఎలాంటి ప్రకటన చేయలేదు. అమెరికా సంప్రదాయం ప్రకారం అక్కడి మాజీ అధ్యక్షులకు జాతీయ భద్రతకు సంబంధించిన రహస్య సమాచారం తెలుసుకునే అధికారం ఉంటుంది. 2020 అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌పై జోబైడెన్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన గెలుపునకు



వ్యతిరేకంగా ట్రంప్ మద్దతుదారులు 2021 జనవరి 6న క్యాపిటల్ భవనంపై దాడి చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌నకు అప్పటివరకు ఉన్న ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ అనుమతులను బైడెన్ తొలగించారు. దీనికి ప్రతీకారంగానే ట్రంప్ తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

# విసిగిపోయిన ఢిల్లీ జనం మార్పునకు ఓటేశారు

## కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి ప్రియాంకగాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించింది. ఆప్ భారీ ఓటమిని చవిచూసింది. ఈ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రియాంకాగాంధీ స్పందించారు. ఢిల్లీ ప్రజలు పదేళ్లుగా ఒకే ప్రభుత్వాన్ని చూసి విసిగిపోయారని, అందుకే మార్పు కోసం ఓటేశారని వ్యాఖ్యానించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్న విషయం ఎన్నికలకు ముందు కాంగ్రెస్ సమావేశాల సందర్భంగానే తేలిపోయిందని ఆమె చెప్పారు.

'స్థానిక పరిస్థితులతో ప్రజలు విసిగిపోయారు. వారు మార్పును కోరుకున్నారు. మార్పు కోసమే ఓటేశారని అనుకుంటున్నా. ఈ ఎన్నికల్లో గెలిచిన అందరికీ నా శుభాకాంక్షలు. మిగిలిన వారు మరింతగా శ్రమించాలని ఈ ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి. నేతలు స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై స్పందించాలి' అని కేరళ పర్యటనలో ఉన్న ప్రియాంకగాంధీ సూచించారు.



కాగా, ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకుగాను బిజెపి 48 స్థానాల్లో గెలిచింది. అధికారపార్టీ కేవలం 22 స్థానాలకు పరిమితమైంది. ఇక కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్క ఎమ్మెల్యే సీటైనా గెలుచుకోలేకపోయింది. ఎన్నికల్లో గెలిచిన బిజెపి న్యూఢిల్లీలో కేజ్రీవాలను ఓడించిన పర్వేష్‌వర్మకు సిఎం పదవి కట్టబెట్టే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# ఓడినా బిజెపిపై మా పోరాటం కొనసాగిస్తాం

## కల్కాజీ ఎమ్మెల్యే, మాజీ సిఎం అతిశి మర్లేనాసింగ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కల్కాజీ స్థానంనుంచి బిజెపి ఎంపి రమేష్ బిదూరిపై విజయంసాధించిన సీఎం అతిశి మొర్లేనా తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తాను గెలిచినప్పటికీ సంబరాలుచేసుకునే తరుణం ఇది కాదని, ఎన్నికల ఫలితాలు తమ పార్టీకి గట్టి ఎదురు దెబ్బలేనని ప్రజల తీర్పును గౌరవిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో తాను కల్కాజీనుంచి గెలిచానని కానీ వేడుకలు చేసుకునే సమయం కాదని, నాపై విశ్వాసం ఉంచి గెలిపించిన కల్కాజీ ప్రజలకు ధన్యవాదాలనిఎన్నికల ఫలితాలు ఆప్‌కు గట్టి షాక్ అని ప్రజల తీర్పును తలవంచాల్సిందేనని అతిశి వ్యాఖ్యలుచేసారు. బిజెపిపై మా పోరాటం ఆగదని ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. బిజెపి సీనియర్ నాయకుడు రమేష్ బిదూరిపై ఆమె 3521 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇదేస్థానంనుంచి కాంగ్రెస్ తరపున అల్కాలాంబ పోటీచేసారు. గతంలో 2020లో జరిగిన ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి అతిశిమర్లేనాసింగ్ 52శాతం ఓట్లతో ప్రజల మద్దతును పొందారు.



# మిల్కిపూర్‌లో బిజెపి విజయం

**లక్నో, ఫిబ్రవరి 8:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యజిల్లా మిల్కిపూర్ ఉప ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించింది. సమాజ్‌వాదీపార్టీ పై జరిగిన పోరులో బిజెపని అభ్యర్థి చంద్రభాన్ పాశ్వాన్ గెలిచారు. ఎస్పీ అభ్యర్థి అజిత్‌ప్రసాద్‌ను 60వేల ఓట్లతేడాతో ఓడించారు. 2027లో జరగనున్న ఉత్యరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు మిల్కిపూర్ అసెంబ్లీ ఉప ఎన్నిక ఫలితాలు కేవలం ట్రైలర్ అని డిప్యూటిసిఎం కేశవ్‌ప్రసాద్ మౌర్య అన్నారు.

ఇది కేవలంట్రైలర్ మొత్తం చిత్రం 2027లో విడుదలవుతుందని సమాజ్ వాదీపార్టీ జీరో అవుతుం దని ఆయన అన్నారు. ప్రతి ష్టాత్మక రామాలయాన్ని నిర్మించిన అయోధ్య జిల్లాలోని ఫైజాబాద్ లోక్‌సభ స్థానంలో సమాజ్‌వాదిపార్టీ అభ్య ర్థి అవధేష్‌ప్రసాద్ బిజెపి అభ్యర్థిపై విజయం సాదించారు. పార్లమెంట్‌కు ఆయన ఎంపిక కావడంతో ఎస్సీలకు రిజర్వు చేసిన అయోధ్య జిల్లాలోని మిల్కిపూర్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అయింది. ఆధిపత్య పాసీ వర్గానికి చెందిన అవధేష్ కుమారుడు అజిత్ ప్రసాద్‌ను ఎస్పీ పోటీకి దించింది. అయితే ఇరు పార్టీల మధ్య జరిగిన ప్రతిష్టాత్మకపోరులో అదేవర్గానికి చెందిన బిజెపి అభ్యర్థి చంద్రభాను పాశ్వాన్ ఘనవిజయం సాధించారు.



# ఇంకా కొట్టుకుంటూనే ఉండండి..

## ఆప్, కాంగ్రెస్‌పార్టీలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపతోంది. అధికార ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీలు వెనుకంజలో ఉన్నాయి. దీనిపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. ఢిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనుకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎన్నికల విషయంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆప్ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తం చేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న ఢిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర , హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ అందుకు అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి.

# 54వేల ఓట్ల మెజార్టీతో ఈరోడ్ డిఎంకె అభ్యర్థి గెలుపు



**ఈరోడ్, ఫిబ్రవరి 8:** తమిళనాడులోని ఈరోడ్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో అధికార డిఎంకె అభ్యర్థి విసి చందిరకుమార్ భారీ విజయం నమోదుచేసారు. ఈరోడ్ ఈస్ట్ స్థానానికి శనివారం ఉప ఎన్నిక పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే ఎన్టీకే అభ్యర్థి ఎంకె సీతాలక్ష్మిని భారీ ఆధిక్యంతో ఓడించారు.

మాజీ ఎమ్మెల్యే కూడా అయిన చంధిరకుమార్ మొద టిరౌండ్‌నుంచే ఆధిక్యంలో నిలిచారు. నియోజక వర్గంలో డిఎంకె ఆధిపత్యాన్ని చాటిచెప్పింది. కనీసం ఎన్నికల్లో సీతాలక్ష్మి తన ధరావత్తు అయినా దక్కించుకుంటుందా అన్న భావన నియోజకవర్గనేతల్లో కనిపించింది. చంధిరకుమార్‌కు లక్షోట్లకుపైగా రాగా సీతాలక్ష్మి కేవలం 23 వేల ఓట్లతోనే వెనకబడిపోయారు. ఈ ఉప ఎన్నికలు తమిళనాడులో 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు రిఫరెండమ్ వంటివని డిఎంకె నేతలు హర్షం ప్రకటించారు. ఈరోడ్ తూర్పునుంచి 54వేల ఓట్ల ఆధిక్యంతో తమ అభ్యర్థి గెలవడం డిఎంకెపార్టీకిప్రజల్లో ఉన్న ఆదరణను రుజువుచేస్తుందని డిఎంకె అధినేత సీఎం ఎంకె స్టాలిన్ అన్నారు. మొత్తం 46 మంది అభ్యర్థులు పోటీచేసారు.

వీరిలో 44 మంది స్వతంత్ర అభ్యర్థులే ఉన్నారు. ఎన్‌టికె, డిఎంకె ఎఐఎడిఎంకెతోపాటు ఇతర విపక్ష పార్టీల అభ్యర్థులు కూడా పోటీచేసారు.

ఈరోడ్ ఒకప్పటి ప్రముఖ నేత ఈవీ రామస్వామి పెరియార్ సొంత నియోజకవర్గం కావడం గమనార్హం.

# హ్యాట్రిక్ సున్నాలతో తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడోసారి కూడా కాంగ్రెస్ ఒక్కస్థానం కూడా సాధించలేకపోయింది. ఒకప్పుడు హ్యాట్రిక్ విజయంతో ఢిల్లీ పీఠాన్ని పాలించిన హస్తంపార్టీ ఇపుడు కనీసం ఒక్కస్థానం కూడా గెలవలేని స్థితిలో నిలిచిపోయింది. ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత బిజెపి విజయం సాధించింది. 1998లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మొదటిసారి అధికారంచేపట్టింది. అప్పటినుంచి ప్రతి ఎన్నికల్లోను ఆ పార్టీ విజయం సాధించింది. సీఎంగా షీలాదీక్షిత్ నేతృత్వంలో ఆపార్టీ హస్తినలో తిరుగులేని శక్తిగా మారింది. 2003, 2008 ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసింది. ఆ సమయంలో కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం ఉండటం ఢిల్లీ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్‌పార్టీ హవా చూపించింది. ఆమ్ ఆద్మీపార్టీ రాకతోనే కాంగ్రెస్‌కు కష్టకాలం ప్రారంభం అయింది. 2013 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఉన్న ఓటుబ్యాంకు చాలావరకూ ఆప్‌కు వెళ్లిపోయింది. దీనితో ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎనిమిది స్థానాలతోనే సరిపెట్టుకుంది. 2015 ఎన్నికల్లో ఉన్న సీట్లుకూడా కోల్పోయింది. సున్నాకే పరిమితం అయింది. 2015, 2020 ఎన్నికల్లోను కాంగ్రెస్ ఓటర్లు కాంనరగెస్‌చేతిలో ఒక్కస్థానం కూడా గెలిపించి ఇవ్వ లేదు. ఉన్న ఓటు బ్యాంకు కూడా ఎగిరి పోయింది. ఉత్తరాదిరాష్ట్రాల్లో ఆప్ క్రమేపీ విస్తరించింది. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా మారిపోయింది. కాంగ్రెస్ ఓటుబ్యాంకును మొత్తం సాధించుకోవడం కనిపించింది. ఢిల్లీ సహా సరిహద్దురాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టం కాసాగింది. కాంగ్రెస్ వ్యతిరేక ఓటర్లు, బిజెపి తీరు నచ్చనివారంతా ఆప్‌వైపు మళ్లారు. కాంగ్రెస్ ఓటుబ్యాంకు దారుణంగా పడిపోయింది. అందుకే ఈసారి ఎన్నికల్లో వేరు



వేరుగా ఇండియా కూటమి తరపున కాకుండా వేరువేరుగా పోటీ చేసాయి. అయినా కూడా తన ఓటు బ్యాంకును కాపాడు కోలేకపోయింది. దీనికితోడు కాంగ్రెస్ కు దేశరాజధానిలో బలమైన నాయకుడేలేడు. షీలాదీక్షిత్ తర్వాత ఆపార్టీకి సరైన నాయకుడు లేకుండాపోయాడు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడం చేయకపోవడం, కేంద్రంలో బిజెపిని ఎదిరించేందుకు ఆప్‌తో చేతులు కలిపిన కాంగ్రెస్ రాష్ట్రంలో ఆపార్టీని దూషించడం ఆపార్టీని ఓటర్లు హర్షించలేకపోయారు.

దీనికితోడు ఇపుడు ప్రభుత్వం ఏంచేస్తోంది, తమ ప్రభుత్వ లక్ష్యాలేమిటి అనేవి స్పష్టంగా చెప్పలేకపోయింది. మహిళలకు ఉచితాలు, 25 లక్షల ఆరోగ్యబీమా ప్రకటించినా ఓటర్లు ఆపార్టీని ఎన్నికల్లో పక్కన పెట్టేసారు.

# భారీ రాకెట్లలో ఉపయోగించే క్రయోజనిక్ ఇంజన్‌కు సరికొత్త పరీక్ష

## మహేంద్రగిరిలో విజయవంతంగా పూర్తి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు


## ఎన్‌జిఎల్‌వి రాకెట్లకు ఇది కీలకం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అతిపెద్ద రాకెట్లను ప్రయోగించే సమయంలో క్రయోజనిక్ ఇంజన్‌ను సరికొత్తగా ఉపయోగించుకోవడానికి స్థిర పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం ఎల్‌విఎం3 బాహుబలి రాకెట్లలో మూడవ దశలో సిఇ20 పేరుతో ఈ ఇంజన్‌ను ఉపయోగిస్తున్నారు. అయితే దీన్ని ప్రజ్వలన చేసిన ఆగిన తర్వాత కూడా మళ్లీ మండుకునే విధంగా సరికొత్త ఇంజన్‌ను రూపుదిద్దారు.

తమిళనాడు లోని మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో హై ఆటిట్యూడ్ టెస్ట్ (హెచ్‌ఎటి) తరహాలో ఈ పరీక్ష నిర్వహించారు. ఇది భవిష్యత్‌లో జరిగే న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ (ఎన్‌జిఎల్‌వి) రాకెట్ల తయారీకి కూడా కీలకం అవుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. టర్బో పంపులను ఉపయోగించి ప్రత్యేక ట్యాంకులో నిల్వ చేయబడిన ప్రెషరైజ్డ్ గ్యాస్ (స్టోర్డ్ గ్యాస్ సిస్టం) ఎంతో ఉపయోగపడనుంది. రాకెట్ ప్రయాణిస్తున్నప్పుడే క్రయోజనిక్ ఇంజన్‌ను మళ్లీ పునఃప్రారంభించే కొత్త తరహా ప్రయోగంగా దీన్ని పేర్కొంటున్నారు. గగన్‌యాన్ మిషన్‌కు కూడా 19 టన్నుల నుంచి 22 టన్నుల క్రయోజనిక్ ఇంధనాన్ని వాడే సౌలభ్యం ఉంది.

ఈ విధానాన్ని ఇస్రో అమల్లోకి తీసుకురావడంతో భవిష్యత్ ప్రయోగాలపై మరింత దృష్టి పెట్టినట్లయింది.





పెద్ద రాకెట్లలో ఉపయోగించే సిఇ20 క్రయోజనిక్ ఇంజన్ జ్వలన పరీక్ష

ఇస్రో విజయవంతంగా పరీక్ష పూర్తి చేసిన స్వదేశీ సిఇ20 క్రయోజనిక్ ఇంజన్

# శ్రీకాళహస్తిలో శివరాత్రి తిరునాళ్లకు ముస్తాబులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్ళుకు ముస్తాబౌతుంది. ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి.ఇప్పటికే దేవస్థానం ఇంజనీరంగ్ అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. ఆలయ ఇఓ డి.బాపిరెడ్డికు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయన రేయింబవళ్ళు నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. మరో వైపు కూటమి ప్రభుత్వ శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డికి ఇది మొదటి శివరాత్రి.దాంతో భారీ ఎత్తున నిర్వహించాలనే అంచనాలతో పరుగులు తీస్తున్నారు.అధికారులను పరుగులు తీయిస్తున్నారు. సకాలంలో పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, కొత్తగా సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలు, అలాగే మరుగుదొడ్లు నిర్మాణం వేగంగా చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు ఓ కొలిక్కి వచ్చాయని చెప్పవచ్చు. గతంలో పని చేసిన ఇఓల హాయం కన్నా ప్రస్తుత ఇఓ హాయాంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది వేగంగా పనుల నిర్వహణలో చొరవ చూపుతున్నారు. ఓ వైపు దాతలతో చర్చించుకుంటూ పనులు చేస్తున్నారు. సిబ్బంది సంఘం ఇచ్చిన మాట ప్రకారం ఎవరి పరిధిలో వారు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. పట్టణంలోని నాలుగు మాడా వీధుల్లో గల మండపాల వద్ద శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లు ఊరేగించే కృష్ణారెడ్డి మండపం,పెండ్లిమండపం,బేరివారి మండపం వద్ద ఆకట్టుకునే విధంగా పందిళ్ళు వేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే ట్రాఫిక్ సమస్యతో ప్రారంభానికి ముందు ఏర్పాటుకు పోలీసులు సూచించారు.. ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి ఎప్పటి కప్పుడు చెల్లింపుల్ని చేస్తూ ఓ వైపు ఫైళ్ళపై సంతకాలు మరో వైపు సమీక్షలు ఇంకొక వైపు అతిథుల్ని ఆహ్వానించే కార్యక్రమాల్లో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డితలమునకలై ఉన్నారు. పరుగులు తీస్తున్నారు. ఇక ఇంజనీరింగ్ విభాగం పనుల్ని ఇఇ మురళీధర్‌రెడ్డి సారథ్యంలో రథాలు, నారదపుష్కరిణిలో తెప్పలకు సంబంధించి పరిశీలన జరుపుతున్నారు. శివరాత్రి అంటే చుట్టుపక్కల గ్రామాలకు పండగ. మరో రెండు రోజుల్లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి.దాంతో అధికారులు ఎవరి పరిధిలో వారు పరుగులు తీస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.ఓవైపు భారీ ఏర్పాట్లు మరోవైపు నిధుల అందుబాటును పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటున్నారు.ఇప్పటికే విస్తృతంగా సమీక్షలు జరిపి ఏర్పాట్లను పలుమార్లు పునఃసమీక్షించుకున్నారు. ఇద్దరు మంత్రులు ఈ నెల 1న వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లు గురించి చర్చించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకున్నారు.



ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో అరటి మొక్కల ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీత

# గొందిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సమస్యలు పరిష్కరించండి

### - ఎమ్మెల్యే పరిటాల సునీతకు పారిశ్రామిక వేత్తల విజ్ఞప్తి

### - అధికారులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరిస్తానని హామీ

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలోని రాప్తాడు మండలంలోని గొందిరెడ్డిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఏపిఐఐసి ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు చిరు పారిశ్రామిక వేత్తలు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో ఉన్న ఎలైట్ బయోటెక్నాలజీస్ వారి అరటి మొక్కల ల్యాబ్‌ను ఎమ్మెల్యే సునీత సందర్శించారు. అరటి మొక్కలను తయారు చేసే విధానాన్ని, అది రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఇజ్రాయెల్ నుంచి దిగుమతి చేసుకున్న వాటితో ఇక్కడ అరటి మొక్కలు తయారు చేస్తున్నట్టు ఎలైట్ ఛైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. మొత్తం 8 రకాల అరటి మొక్కలను ఇక్కడ తయారు చేసి 10 నెలలపాటు పెంచుతామని, ఆ తర్వాత నర్సరీలో మూడు నెలలపాటు పెంచి, ఒక సంవత్సరానికి సుమారు 30 లక్షల వరకు అరటి మొక్కలను రైతులకు అందిస్తామని తెలిపారు. అరటి మొక్కలు తయారీ విధానాన్ని ఆమె ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో ఉన్న పారిశ్రామిక వేత్తలతో ఆమె సమావేశ మయ్యారు. ప్రస్తుతం ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లో ఉన్న పరిస ఇథతి గురించి తెలుసుకున్నారు. మొ త్తం 50 ఎకరాల్లో ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ఉండ గా, ఇందులో 26.6 ఎకరాలు వినియో గంలో ఉందన్నారు. 319 ప్లాట్లు వేశారని, 239 ప్లాట్లు వినియోగిస్తున్నట్లు తెలిపారు. 18 యూనిట్లు ఇప్పటికే నడుస్తున్నాయని మరికొన్ని యూనిట్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అయితే ఇక్కడ 30 మంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు నడిపేపందుకు రకరకాల సమస్యలు ఉన్నట్లు చెప్పారు. ఇందులో ప్రధానంగా నీరు, విద్యుత్ సమస్యలు ఉన్నట్టు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పరిశ్రమలకు అవసరమైన నీరును బోర్ల ద్వారా తీసుకుంటున్నామన్నారు. అయితే భూ గర్భ జలాలు తగ్గిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. గొందిరెడ్డి పల్లి చెరువుకు పూర్తి స్థాయిలో నీరు వస్తే భూగర్భ జలాలు పెరగడంతోపాటు పైప్‌లైన్ వేసుకోవచ్చన్నారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే విద్యుత్ ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. తరచూ పవర్ కట్, లో ఓల్టేజీ సమస్య వస్తోందన్నారు. దీని వలన పరిశ్రమలు పూర్తి స్థాయిలో నడపటం లేదన్నారు. అందుకే ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడితే మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉ ందన్నారు. ఇండస్ట్రీయల్ ఏరియా లోకల్ అథారిటీ( ఐలా) ఆమోదం గత సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉందని, పంచాయితీరాజ్ విభాగంలో ఈ ఫైల్ ఉందని తెలిపారు. దీనిని త్వరగా పూర్తి చేస్తే, మాకు సొంతంగా హక్కులు వస్తాయన్నారు. గతంలో టైటిల్ డీడ్‌ల డిపాజిట్‌పై చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ వెయ్యి రూపాయలు మాత్రమే ఉండేది, కానీ ఇప్పుడు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కానీ, జీఓ లేనప్పటికీ, రిజిస్ట్రేషన్ శాఖ అధికంగా ఫీజు వసూళ్ల చేస్తోందన్నారు. దీనిపై స్పష్టమైన ఆదేశాలు వచ్చేలా చూడాలన్నారు. మరోవైపు రామినేపల్లి గ్రామం నుంచి ఇండస్ట్రీయల్ ఎస్టేట్ వరకు 80 అడుగుల అప్రోచ్‌రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం ఉన్న రోడ్డు చాలా చిన్నదిగా ఉండటం వలన రవాణాకు ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. వీటన్నింటిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కొత్తగా మరో ఇండస్ట్రీయల్ పార్కు వచ్చేలా చూస్తామన్నారు. అయితే ఇక్కడ ఏర్పాటు చేస్తున్న యూనిట్స్‌లో స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# రైలు మార్గం పనులు

### - తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ రైల్వే డివిజన్,కాజీపేట- విజయవాడ సెక్షన్‌లోని ఖమ్మం రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న రైలు మార్గం అనుసంధాన,సాంకేతిక పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల మీదుగా విశాఖ పట్నం నుంచి ముంబై ఎల్‌టిటి వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను 10నుంచి 20 వరకు, ముంబై ఎల్‌టిటి నుంచి విశాఖ పట్నం వెళ్లే ఎక్స్‌ప్రెస్‌ను 12నుంచి 22వ తేదీ వరకు రద్దు చేశారు.

# వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

### బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత

**సచివాలయం. ఫిబ్రవరి 8. ప్రభాతవార్త:** ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యార్థులకు అందజేస్తున్నట్లుగా తమకూ స్టయిఫండ్ ఇచ్చేలా కృషి చేయాలని ఏపీ వెటర్నరీ వైద్య విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను కోరారు. శనివారం బీసీ సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై సమీక్షించడానికి వచ్చిన మంత్రిని తిరుపతిలోని పద్మావతి గెస్ట్ హౌస్‌లో వెటర్నరీ వైద్య విద్యార్థులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున స్టయిఫండ్ ఇస్తుందని, వారి మాదిరిగా తమకూ స్టయిఫండ్ వచ్చేలా కృషి చేయాలని, ఈ విషయం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాని మంత్రిని కోరారు. అనంతరం పలు సమస్యల పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధిలో తమ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.

దీనిపై మంత్రి స్పందిస్తూ వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీ వెటర్నరీ వైద్య స్టూడెంట్స్, గ్రాడ్యుయెట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పి.నస్వర్‌ఖాన్, కేవీ ధర్మతేజ, ఎం.గుణ కౌశిక్, లోకేష్ సాయి, రమేష్, జితేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ 2.0 వద్దంటూ ప్రజలు ఎదురు దండాలు పెడుతున్నారు

### మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**విజయవాడ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంత్రిగొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఐసీయూలో పెట్టిన ఆరోగ్యశ్రీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊపిరి పోసిందని చెప్పారు. జగన్ 1.0కే ప్రజల బెంబేలెత్తి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. జగన్ 2.0 ఎంత దారుణంగా ఉంటుందో అని ప్రజలు ఆయనకు ఎదురు దండాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లతో అయినా జగన్ రెడ్డి యుద్ధం చేయాలని చెప్పారు. పిరికి వాడిలా అసెంబ్లీలో మైకె ఇవ్వడం లేదని సమయంఇవ్వడం లేదని ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని జగన్ కుంటి సాకులు చెబుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. 30 ఏళ్ల అధికారం అంటూ కలలు కనడం మానాలని హితవు పలికారు. జగన్ చేసిన ఆర్థిక నేరాలకు 30 సంవత్సరాలు జైలు శిక్ష మాత్రం ఖాయమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. రక్త సంబంధీకులు, ఆత్మ బంధువులే జగన్ కార్యక్టర్, క్యాపబులిటీని వేలెత్తి చూపుతున్నారని గుర్తు చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అడ్డంకులు సృష్టించినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు లబ్దిదారులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై 20న హైకోర్టు తీర్పు



**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడి ఘటనకు సంబంధించి పోలీసులు పెట్టిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వేసిన పిటిషన్‌లో హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

ఈ కేసులో ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును ఈ నెల 20న వెలువరిస్తామని జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయవాది వి దేవి సత్యశ్రీ వాదిస్తూ, పిటిషనర్‌పై ఎస్‌సి, ఎస్‌టి చట్టం కింద కేసు నమోదు చెల్లదని, కాబట్టి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. పోలీసుల తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా ప్రతివాదన చేస్తూ, ఎస్‌సి, ఎస్‌టి చట్టం కింద కేసు నమోదై నప్పుడు ముందస్తు బెయిల్ హైకోర్టు ఇవ్వడానికి వీల్లేదన్నారు.

ప్రత్యేక కోర్టు ఇచ్చే ఉత్తర్వులపై దాఖలయ్యే అప్పీళ్లపై మాత్రమే హైకోర్టు జోక్యం చేసుకోవచ్చునని చెప్పారు.

# కనకదుర్గ ఆలయంలో వేదోక్తంగా భీష్మ ఏకాదశి పర్వదినాన సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** దుర్గమ్మ వారి ఆలయంలో మాఘమాసం శుద్ద ఏకాదశి (భీష్మ ఏకాదశి) సందర్భంగా వేదపండితులు మంత్రోచ్చారణల నడుమ సూర్యోపాసన సేవను నిర్వహించారు. ఆదిత్యహృదయం, అరుణ పారాయణ, సూర్యాష్టకం పఠిస్తూ పూజాదికాలు నిర్వహించిన అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగ ఇఓ కె రామచంద్రమోహన్ మాట్లాడుతూ దుర్గమ్మ ఆలయంలో లోకకళ్యాణార్థం మాఘమాసం సందర్భంగా వేదోక్తంగా నిర్వహించే సూర్యోపాసన సేవలో పాల్గొనాలని ఈ సూర్యోపాసన సేవలను ఈనెల 9వ తేదీ ఆదివారం మాఘశుద్ధ ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం, 24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్ధశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు అరుణ పారాయణ, సూర్య నమస్కారాలు, ఆదిత్య హృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహిస్తారని, రు.1000ల ఉభయంతో దంపతులు పూజలో పాల్గొనవచ్చని తెలిపారు.

**- నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానపథకానికి రు.1లక్ష విరాళాన్ని విజయవాడకు చెందిన కొల్లి వేంకట రమణరావు, విజయలక్ష్మి లు శనివారం డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి మెమంటో, ప్రసాదం, శేషవస్త్రంలను డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



నిత్యాన్నదాన పథకానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# నేటి నుంచివిజయవాడ గుణదల లూర్ధుమాత మహోత్సవాలు

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ లోని గుణదల లూర్ధుమాత మహోత్సవాల కోసం నిర్వాహకులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 9 నుండి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల కోసం గుణదల మాత పుణ్యక్షేత్రాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నారు. కార్యక్రమ నిర్వాహకులు శుక్రవారం ఉత్సవాల గోడ ప్రతులను ఆవిష్కరించారు. విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు మాట్లాడుతూ సుమారు 10 లక్షలకు పైగా భక్తులు వచ్చే ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా నల్గొండ,ఖమ్మం పీఠాధిపతులు కరణ దమన్‌కుమార్,ఎస్.ప్రకాష్ తదితరులు హాజరవుతారన్నారు.

పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ కతోలిక సంప్రదాయ పద్ధతిలో ప్రార్థనలు,ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు,సామాజిక సేవల కేంద్రం డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని కీలక ఆర్థిక వనరుగా తీర్చిదిద్దుతాం : సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయాన్ని కీలక ఆదాయ వనరుగా, పరిశ్రమగా తీర్చిదిద్దే దిశలో చర్యలు చేపట్టినట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.కీలకంగా ఆర్థికంగా సాగుదారులకు ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటల ఆక్వాకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. మాగాణి సాగులో ప్రజలు తినే వంగడాల సేద్యం టెక్నాలజీతో సాగు కొత్త పద్దతులు అనుసరిస్తామన్నారు. ఉద్యాన,వ్యవసాయ. ఆక్వా,పశు సంవర్ధక శాఖలపై సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించి.పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సీఎం చంద్రబాబు సమీక్షాంశాలను సమాచార పౌరసంబంధాలశాఖ సవివరంగా వెల్లడించింది. రైతులకు ఆదాయం వచ్చే పంటలనే ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి తెలిపారు. అందుకోసం అగ్రివాచ్‌తో ఎప్పటికప్పుడు అధ్యయనం చేయించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని అధికారులను కోరింది. రైతులు ఇష్టానుసారం పంటలు సాగు చేస్తున్నారని, ఈ పాత పద్ధతులు మారాలని సూచించింది. ఉద్యానవన పంటలను, ప్రకృతి సేద్యాన్ని పెంచాలని ఆదేశించింది. వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటును తప్పనిసరిగా 20 శాతానికి పెంచాలని, రాబోయే ఐదేళ్లలో వృద్ధి రేటును 30 శాతానికి తీసికెళ్లాలని, అందుకనుగుణంగా ప్రణాళికలు, లక్ష్యాలు నిర్ణయించాలని కోరింది. వ్యవసాయ అనుబంధ రంగాలపై ఒక కార్యాచరణతో ముందుకు వెళ్దామన్నారు.ప్రస్తుతం వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటు 15.86 శాతంగా ఉందని. ఎట్టి పరిస్థితుల్లో 20 శాతానికి తక్షణం పెంచాలన్నారు. వ్యవసాయ పంటల కంటే హార్టికల్చర్ పంటలపై రైతులకు ఆదాయం రావట్లేదన్నారు. 18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ వలన స్థూల ఆదాయం 1.52 లక్షల కోట్లు కాగా, వ్యవసాయ పంటలు ఖరీఫ్, రబీ కలుపుకొని 52 లక్షల హెక్టార్ల సాగు ద్వారా 57 వేల కోట్ల ఆదాయం వస్తోంది. అందుకే పామాయిల్, డ్రాగన్ ఫ్రూట్స్ వంటి వాటిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.

పామాయిల్ పరిశ్రమలను పిపిపి పద్ధతిలో నెలకొల్పుతామని. తక్షణం 50 వేల ఎకరాల్లో సూక్ష్మ సేద్యాన్ని అదనంగా ప్రవేశపెడతామన్నారు. సబ్సిడీ లిస్తామని చెప్పారు. కుప్పంలో హార్టికల్చర్ పంటలను నిల్వ చేసేందుకు కూలర్లు ఏర్పాటు చేయడంతో. ఆ ప్రయోగం విజయవంతమైం దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం సబ్సిడీ ఇచ్చి ఈ విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. అనంతపురంలో పైలెట్ ప్రాజెక్టు కింద హార్టికల్చర్ హబ్‌గా నిర్ణయించాం.. అటువంటి వాటిని రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాల వారీగా నిర్వహిస్తాం. హార్టికల్చర్ కోసం గ్రామీణ ఉపాధి హామీ నిధుల వాడకాన్ని రూ.200 కోట్ల వరకు పెంచుతాం. పురుగుమందులు, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించేందుకు ప్రకృతి సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రవేశపెడతాం. అందుకోసం అదనంగా కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాం. ఒకప్పుడు ధాన్యం పండించిన రైతులు ధనవంతులుగా ఉండేవారు. ప్రస్తుతం పరిస్థితి రివర్స్ అయింది. హార్టికల్చర్ పంటలు పండించే రైతులు ధనవంతులవుతున్నారు. ఆక్వానూ ప్రోత్సహిస్తాం. తృణ ధాన్యాలను ప్రోత్సహిస్తాం. పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ అవుతోంది. అందుకోసం ప్రజలు ఏ రకాలను ఇష్టపడతారో వాటినే రైతులు పండించేలా చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ అనుబంధ రంగాల్లో రానున్న ఐదేళ్లలో 30 శాతం వృద్ధి రేటు సాధన లక్ష్యంగా పటిష్టమైన చర్యలను చేపట్టనున్నట్లు తెలిపారు.



# తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలపై బిజెపి మేధోమథనం



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### విజయమే లక్ష్యంగా వ్యూహరచన
### ప్రచార కార్యాచరణపై ప్రణాళికలు
### ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై హర్షం

**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి ఆరోపించారు. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల తరుణంలో బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ గోల్కొండ హోటల్‌లో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, ఎమ్మెల్సీ అభ్య ర్థులు, కీలక నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమా వేశంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ, బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, పార్టీ ఎన్నికల అభ్యర్థులు, ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు. మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహరచన రూపొందించేలా ప్రచార కార్యాచరణపై సమగ్రంగా చర్చించి కీలక సూచనలు చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల పక్షాన ఎండగ ˊడుతూ, కాంగ్రెస్ సర్కారు మోసాలను ప్రజలకు వివరించేలా ప్రచారాన్ని ఉధృతం చేయడంపై ప్రధానంగా దృష్టి సాధించాలన్నారు. రానున్న రోజుల్లో కర్ణాటక, తెలంగాణలో జరగనున్న ఎన్నికల్లో స్వతంత్రంగా అధికారకంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుందన్నారు.

బిజెపి రాష్ట్ర శాఖ తరపున, ప్రజలందరి తరపున ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆప్‌ను ఊడ్చి పారేశాం.. ఢిల్లీ మాదే

### తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లూ మావే.. మేధావులారా.. ఆలోచించి ఓటేయాలి

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అక్రమ దందాలకు పాల్పడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలు చీపురును ఛీ కొట్టి ఊడ్చిపారేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ మాదే.. తెలంగాణసహా దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయబోయేది బిజెపియే అన్నారు. ఇక్కడ 3 ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకోబోయేది కూడా బిజెపియే అన్న ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ చీపురుతో ఛీ కొట్టారు. చేతిని చిదిమేశారు. కమలాన్ని వికసింపజేశారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపితోనే మనసంతా, ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీతోనే మేమంతా అని చాటిచెప్పిన ప్రజలకు కృతజ్ఞతలు అని తెలిపారు.

అక్రమ దందాలతో, అక్రమాలతో జైలుకు పోయిన నాయకుడు మాకొద్దు, నీతివంతమైన మోడీ పాలన ఢిల్లీలోనూ రావాలని ప్రజలు ఆకాంక్షించారు.

# కొంపముంచిన బిఆర్ఎస్‌తో కేజ్రీవాల్ స్నేహం

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కెసిఆర్ సార్థ్యంలోని బిఆర్ఎస్ పార్టీతో కేజ్రీవాల్ స్నేహం ఆయన కొంపముంచిందని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి భాష్యం చెప్పారు. కెసిఆర్ కుమార్తె కవితతో కేజ్రీ అండ్ కో లిక్కర్ వ్యా పారం ఆరోపణలు ఆయన పతనానికి పునాదులు వేశాయని ఆయన అపహాస్యం చేశారు. అన్నాఅజారే చేపట్టిన అవినీతిరహిత భారతదేశం నినాదాన్నే తన పార్టీ సిద్ధాంతంగా మార్చుకుని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ ఇంతింతై వటుడింతై అన్నట్టుగా, మొదట ఢిల్లీలో అధికారం, తర్వాత పంజాబ్ ను కైవసం చేసుకోవడం ద్వారా దేశ స్థాయిలో తన పేరు మారుమోగేలా చేశారని చరిత్రను టిపిసిసి నెమరేసుకున్నారు. తాజా ఢిల్లీ ఎన్నికల ఫలితాలతో ఆప్ ను కోలుకోలేని దెబ్బ తీశాయని ఎకసెక్కాలు చేశారు. ఈ పరిస్థితికి కేజ్రీవాల్ స్వయంకృతాపరాధమే కారణమని విమర్శించారు. కేజ్రీ పతనానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. అందులో ఒకటి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీతో కేజ్రీవాల్ స్నేహం ఆయన కొంప ముంచిందనే చెప్పాలి. కేసీఆర్ కుమార్తె కవితతో కేజ్రీ అండ్ కో లిక్కర్ వ్యాపారం ఆరోపణలు ఆయన పతనానికి పునాదులు వేశాయి. ఏ అవినీతిరహిత నినాదంతో కేజ్రీవాల్ దేశ స్థాయిలో ఇమేజ్ తెచ్చుకున్నారో దానికి లిక్కర్ స్కాం తూట్లు పొడిచిందని ఆయన పేర్కొన్నారు . ఆప్ కు అప్పటి వరకు ఉన్న క్లీన్ ఇమేజ్‌ను లిక్కర్ స్కాం ఆరోపణలు ఊడ్చిపారేశాయి. అవినీతికి కేజ్రీవాల్ అతీతుడు కాదు అన్న అభిప్రాయం ప్రజల్లో కలగడానికి కేసీఆర్ ఫ్యామిలీ కారణమైందని అయన దుయ్యబట్టారు. రెండు దఫాలు ఢిల్లీని ఏలిన కేజ్రీ పాలనలో లిక్కర్‌స్కాం తప్ప మరో అవినీతి ఆరోపణలేదు. కవిత లిక్కర్ వ్యాపార కాంక్ష కేజ్రీ పార్టీ సిద్ధాంతానికే తూట్లు పొడిచిందని అన్నారు. దేశ స్థాయిలో కేజ్రీ ఇమేజ్‌ను ఈ స్కాం పైకి కనిపించనంత కుళ్లబొడిచిందనే చెప్పాలి. ఇక రెండో అంశం కాంగ్రెస్ పార్టీని శత్రువుగా పరిగణించడం తాజా ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీ పతనానికి మరో కారణమైందని అన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు వద్దు అన్న ఆయన నిర్ణయం.



గీతా మందిరంలో శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు

## మోదీ పట్ల తిరుగులేని నమ్మకం

**విశాఖపట్నం ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్ష బీజేపీ విజయం ప్రధాని మోదీ పాలన పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకానికి తిరుగులేని సంకేతం అని మాజీమంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిన ఆప్ అధినేత కేజ్రీవాల్ సైతం ఓటమి చెందడం ఆ పార్టీపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనం. ఢిల్లీలో తెలుగు ప్రజలున్న ప్రాంతాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రచారం అద్భుతమైన ఫలితానిచ్చింది అని తెలిపారు. మిత్రపక్ష బీజేపీ నాయకులు, కార్యకర్తలకు శు భాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.






విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

ఆదివారం 09 ఫిబ్రవరి 2025






## నేడు నగరంలో ఏపీ డీజీపీ పర్యటన...

**విశాఖపట్నం ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదివారం నగరంలో పర్యటించనున్నారు. మూడు రోజులపాటు ఈ పర్యటన ఉంటున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు ఆయన శనివారం రాత్రి కే విశాఖ విమానాశ్రయం చేరుకొని అక్కడ నుండి రోడ్డు మార్గాన బీచ్ రోడ్లో గల నోవటల్ హొటల్ చేరుకున్నారు. ఆయన అక్కడే బస చేయనున్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలి

### నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ కుమార్ బేరీ - నిధుల వినియోగంపై అరా



**పాడేరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** ఆకాంక్ష జిల్లాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలని నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ కుమార్ బేరీ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఆకాంక్ష బ్లాక్ల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్ కుమార్ బేరీ మాట్లాడుతూ మారు మూల గ్రామాలను మరింత వేగంగా అభివృద్ధి చెందాలన్నారు. వైద్య ఆరోగ్య సేవలు, పోషకాహారం, వ్యవసాయం నీటిపారుదల సదుపాయాలు, ఆర్థిక చేకూర్పు, నైపుణ్యాభివృద్ధి, మారుమూల గ్రామాలకు కనీస సౌకర్యాలపై సమీక్షించారు. నీతి ఆయోగ్ మంజూరు చేసిన నిధుల వినియోగంపై అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రి ప్రసవాలకు ప్రజలు స్వయంగా వస్తున్నారా లేదా ఇంటి వద్ద ప్రసవాలకు ఆసక్తి చూపిస్తున్నారాని అధికారులను ప్రశ్నించారు. అటవీ హక్కు పత్రాలు జారీ చేసిన భూముల్లో రైతులు ఎటువంటి పంటలు వేస్తున్నారని ఆరా తీసారు. మారేడుమిల్లి, గంగవరం, వై.రామవరం ఆకాంక్ష మండలాల లబ్దిదారులతో పర్చువల్గా మాట్లాడి ప్రభుత్వ వైద్య సేవలు, పోషకాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసారు. అంగన్వాడీ, వైద్య సిబ్బంది మారుమూల గ్రామాలలో పర్యటించి ఆసుపత్రి ప్రసవాలపై అవగాహన కల్పించడం వలన ఆసుపత్రి ప్రసవాలు పెరిగాయని అధికారులు ఆయనకు వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని

- తరువాయి 8లో..



## గీతం డీమ్డ్ యూనివర్సిటీలో

# కేంద్ర బడ్జెట్‌పై నిపుణుల చర్చ



**విశాఖపట్నం ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** గీతం బిజినెస్ స్కూల్, విశాఖ లో శనివారం జరిగిన సమావేశంలో నిపుణులు పాల్గొని తాజా కేంద్ర బడ్జెట్ ప్రైవేట్ రంగ పెట్టుబడులు తోపాటు సమగ్ర అభివృద్ధిపై ఎలా ప్రభావం చూపుతుందో చర్చించారు. బడ్జెట్‌లో దీర్ఘకాలిక పారిశ్రామిక వృద్ధి, చిన్న మధ్యతరహ పరిశ్రమలకు మద్దతు, పరిశోధన, అభివృద్ధి, మూలధన వస్తువులపై ఎక్కువ దృష్టి పెట్టడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి ఊతం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు .సమావేశంలో నిపుణులు ప్రైవేట్ రంగ పెట్టుబడులు, సమగ్ర అభివృద్ధి పై దాని ప్రభావాన్ని విశ్లేషించారు. విశాఖపట్నం పోర్ట్ ఛీఫ్ అకౌంటింగ్ ఆఫీసర్ శరగడం శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలు డ్యూటీ వ్యత్యాసాలను తగ్గించి దేశీయ తయారీదారులను ప్రోత్సహించడంతోపాటు దిగుమతులపై ఆధారపడటం తగ్గిస్తాయి అని తెలిపారు. సింబయోసిస్ టెక్నాలజీస్ సిఇ.ఓ.నరేష్ కుమార్ ఒరుగంటి మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ లకు ఉన్న గ్యారంటీ పరిమితిని రూ. 5 కోట్లు నుంచి రూ. 10 కోట్లకు పెంచడం వల్ల వచ్చే 5 ఏళ్లలో అదనంగా రూ. 1.5 లక్షల కోట్ల మేర రుణాలు లభిస్తాయి అని చెప్పారు. స్టీల్ సిటీ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ సతీష్ కుమార్ ఆర్యఎమాట్లాడుతూ ఆదాయపన్ను మినహాయింపులు మౌలిక వసతులపై పెట్టుబడులు దేశీయ డిమాండ్‌ను పెంచి పెట్టుబడులను ఆకర్షిస్తాయి అని చెప్పారు. ఐఐఎమ్-విశాఖ ప్రొఫెసర్ డాక్టర్ కల్యాణ్ కొలుకులూరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 50 లక్షల అటల్

- తరువాయి 8లో..

# అంగరంగ వైభవంగా రామాలయ ప్రారంభం

### ప్రత్యేక పూజలు చేసిన స్పీకర్ దంపతులు





**మాకవరపాలెం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి నూతన ఆలయం ను మాకవరపాలెం మండలం లచ్చన్న పాలెం గ్రామంలో ప్రారంభించారు. శనివారం భీష్మ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని, సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ట చేశారు. టిడిపి సీనియర్ నాయకులు లచ్చన్నపాలెం గ్రామ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పోతల రాంబాబు పెద్దలు ప్రజలు సహకారంతో నూతన రామాలయం నిర్మించి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లచ్చన్నపాలెంలో గత మూడు రోజులుగా అనుభవజ్ఞులైన పురోహితుల సారధ్యంలో ప్రత్యేక హోమ క్రతులు చేయించి, సంప్రోక్షణ కార్యక్రమాలు పూర్తి చేశారు. రామాలయం ప్రారంభంతో పాటు దేవదేవుని విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం అత్యంత

- తరువాయి 8లో..

## సామర్లకోట టౌన్ వార్డు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జీల సమావేశం



**విశాఖపట్నం ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట టౌన్ లో శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కర్రి సాయికృష్ణ నేతృత్వంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం, వ్యూహ రచన, ఓటింగ్ విధానం గురించి చర్చించారు. ఈ సందర్భంగా టౌన్ వార్డు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎన్డీయే అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇంటింటా ప్రచారాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా విజయం సాధించగలమని తెలిపారు. ఓటర్లకు ఓటింగ్ సరళిపై స్పష్టమైన అవగాహన కల్పించడం చేయాలని సూచించారు.

## రజక సంఘాల ఆధ్వర్యంలో బల్లల పండుగ

### మహోత్సవంలో పాల్గొన్న - కె.కె రాజు



- వార్త 8లో..



## మాఘ పౌర్ణమి ఏర్పాట్లను పరిశీలించిన డి.ఎస్.పి శ్రీనివాస్



**నక్కపల్లి, ప్రభాతవార్త..** మాఘ పౌర్ణమి ఏర్పాట్లు పైన డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఎస్ రాయవరం మండలం రేవు పోలవరం తీరంలో ఈ నెల 12వ తేదీన జరిగే జాతరకు సంబంధించి వచ్చే భక్తులు ఏ ప్రాంతాల నుంచి వస్తారు అనేది సీఐ రామకృష్ణ తెలియజేశారు. వేలాది మంది భక్తులు వచ్చే అవకాశాలు ఉంటుంది. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామస్తుల సహకారంతో కలిసికట్టుగా జాతర పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని అటు గ్రామస్తులకు ఇటు పోలీసులకు డీఎస్పీ ఆదేశించారు. జెట్టి వైపు ఎవరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అవసరాల మేరకు ఎప్పటికప్పుడు మైకులు ద్వారా హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేస్తున్నారని వీటితోపాటు డోన్ కెమెరాలు ఏర్పాటు చేశామని ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని డిఎస్పీకి సీఐ రామకృష్ణ ,ఎస్సై విభీషణరావులు తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఈ జాతర విజయవంతంగా జరిగేటట్లు ప్రత్యేక నిఘాతో పనిచేయాలని ఆదేశించారు. డిఎస్పి జాతర జరిగే ప్రదేశాన్ని పుణ్య స్నానాలు చేసే ప్రాంతాన్ని వాహనాల పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు.

## డిగ్రీ కాలేజీ నిర్మాణం కోసం

# భూమి కేటాయింపు

### మాజీ మంత్రి ఎమ్మెల్యే గంట ట్వీట్

**విశాఖపట్నం ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** డిగ్రీ కాలేజి నిర్మాణం కోసం ఆనందపురం మండలం 309, 276 సర్వే నెంబర్లలో జిల్లా కలెక్టర్ 5 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని మాజీమంత్రి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ట్విట్టర్ ద్వారా తెలిపారు. తగరపువలస కస్తూరిబా బాలిక విద్యాలయం హాస్టల్ భవనంలో తాత్కాలికంగా నడుస్తున్న డిగ్రీ కాలేజ్ భవన నిర్మాణానికి పీఎం - యు ఎస్ హెచ్ ఏ - ఆర్ యు ఎస్ ఏ . పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులిచ్చింది. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మరికొన్ని రోజుల్లో ఈ నిధులు మురిగిపోయే పరిస్థితి నెలకొంది. ఈ విషయం నా దృష్టికి వచ్చిన వెంటనే ఆనందపురం హైస్కూల్ పక్కనే ఉన్న

- తరువాయి 8లో..



### హైకోర్టు ఆదేశాలతో..

### భీమిలి బీచ్‌లో ఆక్రమణలు, కట్టడాలపై

# జీవీఎంసీ సర్వే



**విశాఖపట్నం ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** సీఆర్డ్ నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్ లో నిర్మాణాలు చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైకోర్టు ఆదేశాలతో భీమిలి బీచ్ లో జీవీఎంసీ అధికారులు శనివారం

- తరువాయి 8లో..

# రజక సంఘాల ఆధ్వర్యంలో బల్లల పండుగ

## మహోత్సవంలో పాల్గొన్న - కె.కె రాజు



విశాఖపట్నం ఫిబ్రవరి8,ప్రభాతవార్త: రజక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బల్లల పండుగ ను శనివారం ఘనంగా నిర్వహించారు . ఉత్తర నియోజకవర్గం సీతమ్మదార బాలయ్యశాస్త్రి లేఔట్ నిర్వహించే ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు కేకే రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మహోత్సవం శ్రీ కనక మహాలక్ష్మీ రజక సేవా సంఘం,శ్రీరామ రజక సంక్షేమ సేవా సంఘం,శ్రీ లోవతల్లి రజక సేవా సంఘం,శ్రీ వీరాంజనేయ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగింది. .ఈ కార్యక్రమంలో మాజీ బి కే పి సి పి ఐ ఆర్ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు ,14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు ,రజక సంఘం పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలి

'7వ పేజీ తరువాయి)

రానున్న ఐదేళ్లో పూర్తి స్థాయిలో రహదారులు నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. 250 మంది జనాభా కలిగిన పివిటిజి గ్రామాలకు రహదారులు నిర్మిస్తామన్నారు. అటవీ హక్కు పత్రాలు జారీ చేసిన భూముల్లో రైతులు ఎటువంటి పంటలు వేస్తున్నారని ఆరా తీసారు. మారేడుమిల్లి, గంగవరం, వై.రామవరం ఆకాంక్ష మండలాల లబ్దిదారులతో పర్చువల్గా మాట్లాడి ప్రభుత్వ వైద్య సేవలు, పోషకాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసారు. అంగన్వాడీ, వైద్య సిబ్బంది మారుమూల గ్రామాలలో పర్యటించి ఆసు పత్రి ప్రసవాలపై అవగాహన కల్పించడం వలన ఆసుపత్రి ప్రసవాలు పెరిగాయని అధికారులు వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో రహదారి సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామని రానున్న ఐదేళ్లో పూర్తి స్థాయిలో రహదారులు నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. 250 మంది జనాభా కలిగిన పివిటిజి గ్రామాలకు రహదారులు నిర్మిస్తామన్నారు. స్వయం సహాయ సంఘాలకు ఆర్థిక చేకూర్పు,రుణాలు అందించడం జరుగుతోందన్నారు. అదే విధంగా స్వయం సహాయ సంఘాలు రుణాలను తిరిగి సకాలంలో చెల్లిస్తున్నాయని చెప్పారు. 1537 సెల్ టరవర్లు మంజూరు చేయగా 965 పూర్తి చేసి మొబైల్ కనెక్టవిటీ సౌకర్యాన్ని కల్పించడం జరుగు తోందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నామన్నారు. బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. విడివికే ఉత్పత్తులు బ్రాండింగ్ పై వివరించారు. 2.46 లక్షల మంది గిరిజన రైతులు 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారని వివరించారు. మరో లక్ష ఎకరాలలో కాఫీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశించిందన్నారు. గిరిజన రైతులు ప్రధానంగా కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం, సీతా ఫలాలు, పైనాపిల్, రాజ్మా పంటలను సాగు చేస్తున్నారని స్పష్టం చేసారు. మార్గదర్శిని, బేస్ లైన్ ఎగ్జామ్స్, సూపర్ 50 కార్యాక్రమాల గురించి వివరించారు. గిరిజన విద్యార్థులకు అందిస్తున్న ఆశ్రమ విద్యా వసతి సదుపాయలను తెలియజేసారు. నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు ముందుగా స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ నీతి ఆయోగ్ బృందానికి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ బృందం సభ్యులు పార్థసారధి రెడ్డి, ఎ. ఎ. ఎం. కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్. సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, రంప చోడవరం ఐటిడి ఏ పి. ఓ కట్టా సింహచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, ఐసి డి ఎస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఇంచార్జి ఎల్.రజని, నీతి ఆయోగ్ కో-ఆర్డినేటర్ నారాయణరెడ్డి, వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# గీతం డీమ్డ్ యూనివర్సిటీలో కేంద్ర బడ్జెట్పై నిపుణుల చర్చ

'7వ పేజీ తరువాయి)

టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు, 2వ జన్యు బ్యాంకు స్థాపన వంటి చర్యలు పరిశోధన వనరుల సంరక్షణకు తోడ్పడతాయన్నారు. ఆర్థిక నిపుణుడు టి. శ్రీకాంత్ మాట్లాడుతూ 80 సి సి డి (1బి) కింద ఎన్.పి.ఎస్. వాత్సల్య ఖాతాల్లో పెట్టుబడులు పెట్టే తల్లిదండ్రులకు అదనపు పన్ను మినహాయింపులు లభిస్తాయి అని పేర్కొన్నారు. ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ అవినాష్ కుమార్ మాట్లాడుతూ పొదుపు పథకాలలో పెట్టుబడిదారులకు డబ్బు ఉపసంహరణపై పన్ను మాఫీ ఉండడం దీర్ఘకాలిక పొదుపులను ప్రోత్సహిస్తుంది. గీతం అకౌంటింగ్ ఫైనాన్స్ విభాగం అధిపతి డాక్టర్ జివికే కస్తూరి మాట్లాడుతూ బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని 74 శాతం నుండి 100 శాతం కి పెంచడం దేశ ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుందన్నారు. గీతం అంతర్జాతీయ వ్యాపార విభాగ సీనియర్ అధ్యాపకురాలు డాక్టర్ రాధా రఘురామ పాత్రుని మాట్లాడుతూ ఈ ఏడాది బడ్జెట్ ప్రైవేట్ రంగ పెట్టుబడులను వేగవంతం చేయడంతోపాటు సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. నిపుణులు భారత్‌లో పెరుగుతున్న మధ్యతరగతి శక్తిని ఉపయోగించుకోవడం, చిన్న మధ్యతరహ పరిశ్రమలు లను బలోపేతం చేయడం, దీర్ఘకాలిక పారిశ్రామిక వృద్ధికి వీలుగా చేసే చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశవ్యాప్తంగా 1 కోట్ల చిన్న మధ్య తరహ పరిశ్రమలు 7.5 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని, ఈ బడ్జెట్ ఆ రంగానికి మరింత మద్దతుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గీతం విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# అంగరంగ వైభవంగా రామాలయ ప్రారంభం

'7వ పేజీ తరువాయి)

సాంప్రదాయం నడుమ నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ లచ్చన్న పాలెం గ్రామంలో శ్రీరామనామ జపంతో ఆ ప్రాంతమంతా మారు మ్రోగింది. అత్యంత ప్రతిష్టాత్మక,ఆధ్యాత్మిక ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు దంపతులు పాల్గొనడం గ్రామస్తులలో మరింత ఉత్సాహాన్ని నింపింది. అయ్యన్న దంపతులకు అర్చక స్వాములు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలోనే లచ్చన్నపాలెం గ్రామానికి తన కుటుంబానికి ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. తన రాజకీయ జీవితాన్ని గత 40 సంవత్సరాలుగా ఎన్నికల సమయంలో ముందుగా ఇదే గ్రామంలో వచ్చి ఈ రామాలయ ప్రాంగణంలోనే పూజ చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం ఆనవాయితీగా మారింది అన్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. లచ్చన్నపాలెం ప్రజల ఆశీర్వాదంతోనే తాను రాజకీయాలలో ఉన్నత స్థానాన్ని అలంకరించినట్లు గుర్తు చేసుకున్నారు. ఇటువంటి గ్రామంలో నూతన రామాలయం ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అయ్యన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణంతో సరికాదని ధూప దీప నైవేద్యాలతో ఆలయంలో జరగవలసిన క్రతులు జరిగే విధంగా గ్రామ పెద్దలు పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకోవాలని స్పీకర్ సూచించారు. కార్యక్రమంలో భాగంగా మాకవరపాలెం మండలంతో పాటు నర్సీపట్నం రోలుగుంట మండలాలు చెందిన పలువురు పెద్దలు హాజరై శ్రీరామచంద్రుని దర్శనం చేసుకున్నాను. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమ నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ పోతల అప్పలనాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కన్నూరి నూకరాజు, పోతల రామ్మూర్తి మాస్టారు, మాజీ ఎంపీటీసీ బొడ్డు దేముడు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీ నిర్మాణం కోసం భూమి కేటాయింపు

'7వ పేజీ తరువాయి)

5 ఎకరాల భూమిని డిగ్రీ కాలేజ్ కోసం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కి సూచించాను. విద్యార్థులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండే సదరు భూమిని ఆయన వెన్వెంటనే కేటాయించడం జరిగింది. భవన నిర్మాణ పనులను మొదలుపెట్టి యుద్ధ ప్రాతిపదికన డిగ్రీ కాలేజ్ ను ప్రజలకు అందజేస్తాం. భూ కేటాయింపుల్లో జిల్లా కలెక్టర్ గారు తీసుకున్న చొరవకు అభినందనలు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# హైకోర్టు ఆదేశాలతో.. భీమిలి బీచ్‌లో ఆక్రమణలు, కట్టడాలపై జీవీఎంసీ సర్వే

'7వ పేజీ తరువాయి)

సర్వే చేపట్టారు. సీఆర్ డ్, ఆర్డీవో, పీసీబీ, మున్సిపల్ అధికారులు సర్వేలో పాల్గొన్నారు. విశాఖ జిల్లా భీమిలి తీర ప్రాంతంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ డ్) పరిధి ఎంతో సర్వే చేయాలని, అక్రమ నిర్మాణాలుంటే కూల్చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై వారంలో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విశాఖ జిల్లాలో సీఆరిడ్ పరిధిని తేల్చి, అందులో అక్రమ నిర్మాణాలను కూల్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక శాఖ అధికారులు మరొక శాఖపై బాధ్యతను నెట్టుకుంటూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇకనైనా మేల్కొనాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. సీఆర్డ్ పరిధిని తేల్చడానికి ఇబ్బందేంటని సూటిగా ప్రశ్నించింది. ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ (ఏపీసీజెడ్ఎంఏ), జీవీఎంసీ కమిషనర్, విశాఖ జిల్లా కలెక్టర్తో కమిటీని ఏర్పాటు చేసింది. నిబద్ధత గల అధికారుల బృందంతో సర్వే చేయించాలని కమిటీకి స్పష్టం చేసింది. ప్రస్తుతం సర్వేను భీమిలికి పరిమితం చేస్తున్నామని, తర్వాత భీమిలి నుంచి విశాఖలోని ఆర్కే బీచ్ వరకు సర్వే చేయిస్తామని తేల్చి చెప్పింది. నివేదిక ఇవ్వడంలో విఫలమైతే తదుపరి విచారణకు హాజరుకావాలని కమిటీ సభ్యులను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో బిజెపి సంబరాలు



ఆనందపురం, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త 26 సంవత్సరాలు తర్వాత ఢిల్లీ పీఠాన్ని దక్కించుకున్న సందర్భంగా ఆనందపురం మండలంలోని వెల్లంకి పార్టీ కార్యాలయంలో శనివారం బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా కిసాన్ మోర్చఅధ్యక్షులు పి.వి.వి.ప్రసాద రావు పట్నాయక్,బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ 1980 లో భారతీయ జనతా పార్టీ స్థాపించిన తర్వాత మొట్టమొదటగా గెలిచిన రాష్ట్రం ఢిల్లీ అని చెప్పారు. ఢిల్లీలో మూడు సార్లు కాంగ్రెస్ , రెండు సార్లు ఆప్ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినా, పార్లమెంట్ ఎన్నికలలో మాత్రం ఎప్పుడు బిజెపికే ఓటు వేసేవారని చెప్పారు. ఢిల్లీ ప్రజలు ఈసారి అసెంబ్లీ ఎన్నికలలో పూర్తి మెజార్టీతో బిజెపిని గెలిపించారని ఇది ప్రజా విజయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆనందపురం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పిల్లా విజయ,మాజీ మండల అధ్యక్షులు మీసాల రాము నాయుడు బిజేపి మండల నాయకులు బోర శ్రీను,పోతిన జీవన్ సంతోష్,మాద బత్తుల బుజ్జి, కె.వి.వి.కృష్ణ రావు(గోపి) చైతన్య వర్మ డి.పి.జె.ఎస్.వి.రత్నం,పిల్లా సూర్య నారాయణ,డి.సుధాకర్ వర్మ,మల్లారపు కృష్ణ,సీపన చరిత, నిమ్మకాయల అప్పలరాజు,ఉప్పాడ శివ,దుర్గా సత్యనారాయణ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత



అగనంపూడి ప్రభాత వార్త. శ్రీ సీతారామాంజనేయ ఆలయ నిర్మాణమ్ కు ప్రజావేగు పట్టా రామ అప్పారావు పదివేలు శనివారం సమర్పించారు. పెదమడక శ్రీ రామాలయం ఆధునికరణ పునః నిర్మాణం చేపట్టిన గ్రామ కమిటీకి ఈరోజు పదివేల రూపాయం చెక్ ఆలయ కమిటీ చెర్మన్ విందుల నారాయణ రావు కు గ్రామ పెద్దలు,యువకులు,ప్రజా సంఘాల నాయకులు,సంగ సేవకుల మధ్య అందచేశారు. ఈ సందర్భంగా చెర్మన్ మాట్లాడుతూ పట్టా రామ అప్పారావు సంక్రాతికి ఓ పదివేలు ఇచ్చి నేడు మరోసారి మరో పదివేలు ఇచ్చి రామాలయం అభివృద్ధికి సహకరించి నందుకు గ్రామ కమిటీ తరఫున కృత్షతలు తెలిపారు. గుదె సుశీలా గజేంద్ర మాట్లాడుతూ ఆధ్యాత్మిక అభివృద్ధి సమాజం లో శాంతి, సహనము,సమాజం లో మంచి వాతావరణం మెరుగు పడుతుందని,అటువంటి దైవ కార్యక్రమంకి పట్టా సహకరించడం ఎంతో అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమం లో కమిటీ చెర్మన్ తో పాటుగా సర్వ హిత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుడే సుశీల గజేంద్ర రావు,శ్రీ వెంకటేశ్వర ఆలయం కార్యదర్శి మెడిశెట్టి ఉమా మహేశ్వర రావు,శివాలయం కమిటీ సభ్యులు కొలిపాక అప్పారావు,దానబాల బుజ్జి,విందుల రాము,కరణమ్ సన్ని,విందుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ వెలకట్టలేనిది

## వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు



గాజువాక,ఫిబ్రవరి 08,ప్రభాతవార్త: ప్రతి మనిషి తన జీవితంలో ఏదో ఒక సేవ చేయడం ద్వారా ప్రజా మన్ననలతో పాటు ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని వసుధ ఫౌండేషన్ ఫౌండర్,చైర్మన్ మంతెన వెంకట రామరాజు అన్నారు. గాజువాక పోలీసు స్టేషన్ సమీపంలోని సీతారామ కల్యాణ మండపంలో విశాఖ జిల్లా మానవత సంస్థల ఆధ్వర్యంలో వెంకట రామరాజు,వరలక్ష్మి దంపతులకు ఆత్మీయ,అభినందన సత్కారం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు దేనంకొండ కృష్ణంరాజు అధ్యక్షతన శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మంతెన మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలన్న ఆలోచనతో స్థాపించిన ఈ సంస్థ ద్వారా నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. తన ఇద్దరు కుమారులతో సమానంగా వసుధ ఫౌండేషన్ కు ఆస్తిలో భాగం కేటాయించామని భవిష్యత్ తరాలకు ఈ సేవలు ఇలానే కొనసాగాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పేదవాడికి కష్టం వచ్చిందన్న సమాచారం తమ దృష్టికి వచ్చిన మరుక్షణమే ఇతోధికంగా సాయం అందిస్తున్నట్లు చెప్పారు. విశాఖ నగరంను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో ఉన్నామని ఈ మహోద్యమానికి అంతా సహకరించి తమతో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు కాశీ విశ్వనాథ్ రాజు,కటారి మురళీకృష్ణ రాజు,సుంకర నారాయణ, అచ్యుతరావు,బలివాడ సత్యారావు స్పందన మానవతా కూర్మన్నపాలెం మానవతా ఉక్కునగరం . మానవతా ఇండస్ట్రియల్ ఏరియా మానవతా గాజువాక మానవతా మాధవధార సత్య సాయి ఆర్గనైజషన్ ఉక్కునగరం. ఆర్ఎస్ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం శ్రీ మాధవ స్వామి కళ్యాణం

## తరలివచ్చిన భక్తజనులు



మాధవధార - ఫిబ్రవరి 8, ప్రభాతవార్త. మాధవ దారలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లీల మాధవ స్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీదేవి, భూదేవి సహిత లీలామాధవ స్వామి కళ్యాణం కమనీయంగా జరిగింది. శనివారం సాయంత్రం ఆలయ ఆవరణలో సింహాచల దేవస్థానం అర్చకులు ఆధ్వర్యంలో మాధవస్వామి అర్చకుల పర్యవేక్షణలో వేదమంత్రాలు నడుము స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అనంతరం రుక్మిణి సత్యభామ సహిత వేణుగోపాల స్వామి ఆలయంలో సింహాచల దేవస్థానం అర్చకులు కళ్యాణం నిర్వహించారు. భక్తులకు ప్రసాద్ వితరణ జరిగింది. ఉత్సవ విగ్రహాలను మాధవధార పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మాధవ యువజన సంఘం భజన కళాకారులు స్వామివారి భక్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సనపల. వరాహ నరసింహం, సనపల. శ్రీనివాసన్, సనపల. గోవిందస్వామి, ఆలయ అనువంశిక అర్చకులు సనపల. రవీంద్ర కుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చురుగ్గా అనంతపద్మనాభస్వామి ఘాట్ రోడ్డు పనులు.



పద్మనాభం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : పద్మనాభం పుణ్యక్షేత్రంలో అత్యంత ఎత్తైన కొండ శిఖరంపై వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఘాట్ రోడ్డు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మార్చి రెండవ వారంలో జరగనున్న అనంతుని ఆలయ పునఃప్రతిష్ఠా కార్యక్రమాలు దగ్గర పడడంతో ఘాట్ రోడ్డు పనులను అధికారులు, కాంట్రాక్టర్ వేగవంతం చేసారు. అయితే ఇప్పటికే తారురోడ్డు సుమారు ఎనభై శాతం పనులు పూర్తయ్యాయి. మరో రెండు రోజులలో ఈ ఘాట్ రోడ్డు ( తారు రోడ్డు)పూర్తివుతుందని అధికారులు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి వేచి చూసిన భక్తుల కళ నెరవేరింది.

# లింగన్నపేట గ్రామంలో ఘనంగా ప్రారంభమైన వేదమాత గాయిత్రి ఆలయ వార్షికోత్సవం.



పద్మనాభం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: మండలంలో లింగన్నపేట గ్రామంలో ఉన్న వేదమాత గాయిత్రి ఆలయ ఆశ్రమ12 వ వార్షికోత్సవ కార్యక్రమాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం దత్తాత్రేయ స్వామి, అనఘాదేవిల నిత్య అగ్నిహోత్రి కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం సాయంత్రం గ్రామంలో గాయిత్రీదేవి,దుర్గాదేవి, లలితాదేవి ఉత్సవమూర్తులను పూలమాలలతో అలంకరించిన పల్లకీలో మేళతాళాలు,కోళాటంతో నూట ఎనిమిది కళశాలతో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. సూర్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ ఉల్లంఘనపై దృష్టి సారించాలి

## -నూతన డైరీ ఆవిష్కరణ




జగదాంబ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బాలల హక్కుల పరిరక్షణ ఉల్లంఘనపై దృష్టి సారించాలని కమిషన్ సభ్యులు గొండు సీతారాం పేర్కొన్నారు. ద్వారాకా నగర్ పౌర గ్రంథాలయంలో శనివారం జరిగిన బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యతని నూతన డైరీ ఆవిష్కరణ సభలో ఆయన పేర్కొన్నారు. చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రూపొందించిన నూతన డైరీ ఆవిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమం ఫోరం అధ్యక్షురాలు జి.ధనలక్ష్మి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ప్రధాన మంత్రి బాల్ పురస్కార అవార్డు గ్రహీత ఆకుల సాయి సంహిత,అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ క్రీడాకారిణి బొల్లాప్రగడ శ్రీ సాహితి,జి.వి.ఎం.సి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వి.వి.వామన రావు,సౌత్ ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ డివిజనల్ కో ఆర్డినేటర్ పి.రామమోహన్ రావు, కే.జి.హెచ్ ఆర్ఎంఓ డాక్టర్ డి.భాస్కర రావు,యూనియన్ సెక్రటరీ జనరల్ వి.వి.వామన రావు పాల్గొని వివిధ పాఠశాలల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం సభ్యులు కె.ఎల్లయ్య, బి.లవకుశ, ప్రవీణ,బి.సంతోష్, కరుణాకర్, ఎం.హరీష్ కుమార్,బచ్చు లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సి నామినేషన్‌కు తరలిరండి

జగదాంబ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ఉత్తరంధ్ర టీచర్ ఎమ్మెల్సిగా పోటీలో ఉన్న విద్యావేత్త డా. సుంకర శ్రీనివాస రావు ఈ నెల 10వ తేదీ తన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని జి వి ఎం సి సమీపంలో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ ప్రైవేట్, ప్రభుత్వ, ఉపాధ్యాయ, అధ్యాపాక సంఘాల, పాఠశాలల సంఘాలు నుండి నాయకులందరు పాల్గొనాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేసారు.

# ఎరుకుమాంబ దేవస్థానంలో ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు.



విశాఖపట్నం ఫిబ్రవరి8,ప్రభాతవార్త: దొండపర్తి లోని శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానంలో శనివారం భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి. రమాభాయి శనివారం ఉదయం శ్రీ అమ్మవారికి నారికేల అభిషేకాలు,విశేష పూజలు నిర్వహించి భీష్మ ఏకాదశి వేడుకలను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో దేవస్థానంను సందర్శించి శ్రీ ఎరుకుమాంబ అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో హరిహర నామ సంకీర్తన ఏకాహ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భజన బృందాలుచే గీతాలాపనలు,సంకీర్తనలు జరిగాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి. రమాభాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జి.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ పితాని సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనంతవరం గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



పద్మనాభం, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త : మండలంలో అనంతవరం గ్రామంలో సర్పంచ్ గొర్రుపాటి లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పారిశుధ్య పనులను పారిశుధ్య సిబ్బంది ముమ్మరంగా చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామంలో బి.సి., ఎస్.సి.కాలనీ తో పాటు ,రాజ్ వీధిలలలో ఉన్న డ్రెయినేజీలలో చెత్తచెదారంను తొలగించారు. అలాగే గ్రామంలో ఉన్న పలు వీధిలను శుభ్రం చేసి చెత్తను తొలగించారు.ఈ పారిశుధ్య పనులను సర్పంచ్ లక్ష్మి నేరుగా పర్యవేక్షించారు. అనంతరం గ్రామంలో బ్లీచింగ్ పౌడరును చల్లారు.

# ఘనంగా 'శిఖరం' సంగీత, నృత్య ప్రదర్శనలు

## -ముఖ్య అతిధి తాళ్లపాక సందీప్ కుమార్




జగదాంబ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త శిఖరం ఆర్ట్ థియేటర్స్ గొల్లా కృష్ణ ఆధ్వర్యంలో ద్వారాకా నగర్ పౌర గ్రంథాలయంలో శనివారం విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి డా.కే. వి రమణచారి టీ టీ డి ఈ ఓ, 73వ జన్మదిన వేడుకల్లో భాగంగా ఘనంగా నిర్వహించారు. భాగంగా సుమారు 20 మంది చిన్నారులు చేసిన సంగీత, నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆయన చేసిన సేవా కార్యక్రమాలలో భాగంగా అనాథలకు ఆనంద నిలయం వద్దులుకు పిల్లలకు సామజిక సేవలో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని ముఖ్య అతిధులుగా విచ్చేసిన నటులు దర్శకులు రాచియిత. ఎయు అసిస్టెంట్ ప్రొఫెసర్ థియేటర్ ఆర్ట్స్ డా. మీగడ శశిభూషణ స్వామి సంగీతం నృత్యాంశాళకు ప్రజ్జలో ఉన్న ప్రాధాన్యత ఆదరణ మెళకువలను వివరించారు.గౌరవ అతిధిగా విచ్చేసిన స్టేట్ చైర్మన్ సోషల్ మీడియా సన్ మూర్తి సంగీతం నృత్య ప్రదర్శనల వలన చిన్నారులు మరింత రాణించగలరన్నారు. అనంతరం చిన్నారులకు జ్ఞాపికలు సౌందర్య సురేష్ వాగ్దేవి నృత్యాలయం. నాట్య మయూరి. నాట్య వసంత విచ్చేసి ప్రముఖ నాట్యచార్యులు తాళ్లపాక సందీప్ కుమార్, నాట్య గురువులు ఏ.కృతిక, కె.కరుణా మోహన్ కు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంను వ్యాఖ్యత, ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ అధ్యక్షుడు ఎం. వి. సుబ్రహ్మణ్యం నిర్వహించారు .

9-2pg7exHMNWJQE.qxd:9-2pg7exHMNWJQE.qxd 1/1/02 7:58 AM Page 1





## ఉపమాక వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

భీష్మ ఏకాదశి సందర్భంగా మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మండలం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున చేరుకొని దర్శించుకున్నారు.

## ఉపమాకలో ఏకాహం

నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక మెరక వీధి రామాలయంలో భీష్మ ఏకాదశి పురస్కరించుకుని శనివారం శ్రీ శ్రీనివాసా భజన సమాజం ఆధ్వర్యంలో ఏకాహం భజన కార్యక్రమం చేపట్టారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ వితరణ..!



నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

యస్.రాయవరం మండలంలోని గోకులపాడు ప్రాథమికోన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ దాతలు అందజేశారు. శుక్రవారం సాయంత్రం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు మత్తి కార్తీక్ అతని సోదరుడు మత్తి శ్రీరఢ్లు ఇరవై రెండువేల రూపాయలు విలువ చేసే వాటర్ ప్యూరిఫైర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శేషారావుకు అందజేశారు. గతంలో ఉన్న త్రాగునీటి వ్యవస్థ మోటారు పాడవడంతో విద్యార్థులు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కార్తీక్ సోదరులు ప్యూరిఫైర్ ను అందించారు. విద్యార్థులకు వీరు అందించిన వితరణతో త్రాగునీటి కష్టాలు తీరనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. వీరిని ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సమ్మెంగి లక్ష్మీనారాయణ, స్కూల్ చైర్మన్ నానేపల్లి నూకరాజు, జనసేన పార్టీ ఎస్.రాయవరం మండలం ఐటి కో-ఆర్డినేటర్ మాలెం రమణబాబు, గోకులపాడు గ్రామ శాఖ అధ్యక్షులు నక్కా శ్రీనివాసు, మాలెం చిన్నరాజు, పిల్లి నాగేశ్వరరావు, గొర్లి సురేష్, గొర్లి శ్రీనివాసరావు, ప్రగడ ప్రసాద్, కలిగట్ల నారాయణమ్మ, ప్రగడ కుమారి, జనసైనికులు ఉన్నారు.

## మైహోమ్ సిమెంట్ ఫ్యాక్టరీలోని కార్మికులకు, ఉద్యోగస్తులకు ఆరోగ్య పరీక్షలు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



మండలంలోని ములకలాపల్లి గ్రామంలో గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) శ్రీనగర్ కాలనీ నందు శనివారం విశాఖ పట్నం వేంకటేశ్వర వాస్కులర్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్డిక్ హెల్త్ చెకప్ నందు మైహోమ్ ఉద్యోగులు, కార్మికులు, ఉద్యోగులు కాలనీ వాసులకు, గుండె సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించామని, వేంకటేశ్వర వాస్కులర్ పౌండేషన్ వారు గుడ్ డైట్ ప్లాన్, డెంటల్ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినదని, ఫ్యాక్టరీ సీనియర్ జిఎం (ఆపరేషన్) బి.రామస్వామి తెలిపారు. అనంతరం కార్డియాలజీ డాక్టర్ ఎల్.హరివర్షన్ మాట్లాడుతూ 40సం.లు దాటిన ప్రతీ ఒక్కరు సంవత్సరమునకు ఒకసారి అయిన తప్పకూండా గుండెకు సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. వైద్యులు ఎల్.వర్ధిని(ఎమ్.డి.ఎస్), ఎల్.జగన్నాధరావు (పిరియాడిటీషియన్) చంద్రశేఖర్, పౌండేషన్ స్టాఫ్, సీనియర్ డి.జి.ఎం(పి.అండ్.ఏ) ఎల్.శ్రీనివాసరావు, ఓ.హెచ్.సి. సీనియర్ ఆఫీసర్ బి.రాజు, ఉద్యోగులు, కార్మికులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉపమాకలో అలరించిన అష్టావధానం

నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ఉపమాక వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తరిగొండ వెంగమాంబ సాహిత్య, ఆధ్యాత్మిక పీఠం వ్యవస్థాపకులు, డా.వేదాల గాయత్రీదేవి, అనంతచ్ఛందం, నానీస్ మహతీ ఛానల్, పద్యగురు సార్వభౌమ తోపెళ్ళ బాల సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ప్రముఖ అవధానం ఉప్పలధడియం భరతశర్మచే నిర్వ హించిన అష్టావధానం పలువురుని ఆకట్టుకుంది. ఈ అవధానంలో వివిధ ప్రాంతాల నుండి ప్రముఖ కవి పండితులు పృచ్ఛకులుగా హాజరయి తమ ప్రతిభతో అవధాన కార్యక్రమాన్ని మరింత రక్తి కట్టించారు. న్యస్తాక్షరి, దత్తపది, అప్రస్తుత ప్రసంగం, కావ్య వర్ణన, నిషిద్ధాక్షరి, ఛందో భాషణం, తదితర అంశాలు చూపరులచేత జేజేలు కొట్టించాయి. ఈ అవధా నం తిలకించడానికి పలువురు పాఠశాలల విద్యార్థులు హాజరయి ఆసక్తి కల్పించు కోవడం విశేషం. ముఖ్య అతిధులుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీపాద సత్యదేవ శర్మ, పృచ్ఛ కులుగా ప్రముఖ కవి పండితులు కంది శంకరయ్య, మెరుగుమిల్లి వేంకటేశ్వర రావు, జొన్నలగడ్డ, డా.లింగాల యాజ్ఞవల్క్యశర్మ, తెలుగు, ఉపాధ్యాయుడు, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఆకుండి శైలజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అవధాని భర్త భరతశర్మను తరిగొండ వెంగమాంబ సాహిత్య ఆధ్యాత్మిక పీఠం, అనంతచ్ఛందం తరపున వివిధకవులు, సాహితీప్రియులు సమక్షంలో ఘనంగా సత్కరించారు.

## ఉపమాకలో ఘనంగా పుస్తకావిష్కరణ

నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ప్రముఖ కవయిత్రి, అభినవ మొల్ల డా.వేదాల గాయత్రీదేవి రచించిన షడ్భుజ వేంకటేశ్వర శతకాన్ని శనివారం తరిగొండ వెంగమాంబ సాహిత్యపీఠం వ్యవస్థాపకులు డా.వేదాల గాయత్రీదేవి అనంతచ్ఛంధం, నానీస్ మహతీ ఛానల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉపమాక వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వివిధ కవి పండితులు, సాహితీ ప్రియుల ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాహితీబంధు, ఛందశాస్త్ర రత్నాకర, పద్యగురుసార్వభౌమ తోపెళ్ళ బాల సుబ్రహ్మణ్య శర్మ ముఖ్య అతిధిగా విచ్చేసి ఆమె సేవలను కొనియాడారు. తెలుగు సాహిత్యంలో ఛందస్సులో నూతన ఒరవడులను సృష్టించి అద్భుతమైన రీతిలో శతకరచన చేశారన్నారు. మొత్తం 32 ఛందాలతో 34 మంది ఆమెతో పాటు అనంతచ్ఛందం కవులు ఈ రచనలో పాలుపంచుకున్నారని, ఈ రచన శతకసాహిత్యరచనలోనే ఒక అపూర్వమైన అద్వితీయ ఘట్టమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపమాక దేవస్థానం ప్రధానార్చకుడు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, ప్రముఖ కవి, పండితులు, విశ్రాంత ఉపాధ్యాయులు డా.లింగాల యాజ్ఞవల్క్యశర్మ, కంది కందిశంకరయ్య, మెరుగుమిల్లి వేంకటేశ్వరరావు, డా.యలమంద శ్రీపాద సత్యదేవ శర్మ, ఆకుండి శైలజ, నరశింహం, ఎన్.వి.ఎస్.ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాకలో ఘనంగా పుస్తకావిష్కరణ



నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ప్రముఖ కవయిత్రి, అభినవ మొల్ల డా.వేదాల గాయత్రీదేవి రచించిన షడ్భుజ వేంకటేశ్వర శతకాన్ని శనివారం తరిగొండ వెంగమాంబ సాహిత్యపీఠం వ్యవస్థాపకులు డా.వేదాలగాయత్రీదేవి అనంతచ్ఛంధం, నానీస్ మహతీ ఛానల్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉపమాక వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వివిధ కవి పండితులు, సాహితీ ప్రియుల ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాహితీబంధు, ఛందశాస్త్ర రత్నాకర, పద్యగురుసార్వభౌమ తోపెళ్ళ బాల సుబ్రహ్మణ్య శర్మ ముఖ్య అతిధిగా విచ్చేసి ఆమె సేవలను కొనియాడారు.తెలుగు సాహిత్యంలో ఛందస్సులో నూతన ఒరవడులను సృష్టించి అద్భుతమైన రీతిలో శతకరచన చేశారన్నారు. మొత్తం 32 ఛందాలతో 34 మంది ఆమెతో పాటు అనంతచ్ఛందం కవులు ఈ రచనలో పాలుపంచుకున్నారని, ఈ రచన శతకసాహిత్యరచనలోనే ఒక అపూర్వమైన అద్వితీయ ఘట్టమని ఆయన పేర్కొన్నారు. ఉపమాక దేవస్థానం ప్రధానార్చకుడు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, ప్రముఖ కవి, పండితులు, విశ్రాంత ఉపాధ్యాయులు డా.లింగాల యాజ్ఞవల్క్యశర్మ, కంది కందిశంకరయ్య, మెరుగుమిల్లి వేంకటేశ్వరరావు, డా.యలమంద శ్రీపాదసత్యదేవ శర్మ, ఆకుండి శైలజ, నరశింహం, ఎన్.వి.ఎస్.ఆచార్యులు పాల్గొన్నారు.

## వైకాపా మాజీ మంత్రులు రోజా, నానీలను కలిసిన వైకాపా నాయకులు..!

నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రులు రోజా పేర్ని నానిలను మర్యాద పూర్వ కంగా విజయవాడలోని ఒక కార్యక్రమంలో నక్కపల్లి పట్టణా నికి చెందిన మాజీ సర్పంచ్ తుమ్మ కల్పన, బీసీ నాయకులు భర్త ఎల్లేటి సత్య నారాయణలు కలిశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడమని వారికి మాజీ మంత్రులు చెప్పారు.

## వైకాపా నాయకులను పరామర్శించిన వీసం





నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల శివారు దొండవాక గ్రామానికి చెందిన పిక్కి లోకనాథం, కోడా మోహన్ రావులను కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ శనివారం పరామర్శించారు. ఇటీవల లోకనాథం మోహన్ రావులు ఆపరేషన్ చేసుకున్న విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న రామకృష్ణ ఇంటికి వెళ్లి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నక్కపల్లిలో బీజేపీ సంబరాలు..!



నక్కపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ఢిల్లీ ఎన్నికల సమరంలో ఆప్ ప్రభుత్వంపై బీజేపీ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా నక్కపల్లి మండల పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు సంబరాలు చేసుకొన్నారు. స్వీట్స్ పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు విశ్వాసాన్ని ఆప్ ప్రభుత్వం కోల్పోయిందని, పార్టీ నాయకులు చేసినటువంటి లిక్కర్ స్కాములు వలన పూర్తిగా ఆ ప్రభుత్వాన్ని ప్రజలు వారి చీపురుతో వారినే ఊడి చేసారని అన్నారు. భారతీయ జనతా పార్టీపై మతతత్వ పార్టీ అని ముద్ర వేయాలని ప్రజలకు దూరం చేయాలని అనుకొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఈ ఎన్నికలు బుద్ధి చెప్పాయి అన్నారు. కనీసం ఒక్క సీటు కూడా గెలవలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రజలకు ఏం సందేశం ఇవ్వగలరు అని అన్నారు. భారతదేశ ప్రజలు గల్లీ నుండి ఢిల్లీ వరకు బీజేపీ నే కావాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం వహించాలని కోరుకుంటున్నారు. శనివారం ఫలితాలు ఢిల్లీ ఎన్నికలు నిరూపించాయని ముఖ్యంగా ముస్లింస్ ఓటర్స్ ఎక్కువగా ఉన్న స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలవడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగువారు ఎక్కడున్నా వీరి మాట శిరసా వహించిన వారి కృషి వల్ల విజయానికి తోడ్పాటు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలినాటి నానాజీ, నున్న నూకేష్, భత్తుల నూకయ్య శెట్టి, పక్కుర్తి అప్పలరాజు, కోలనాటి అప్పారావు, కర్రి వాసు, ఈగల తాతీలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

నర్సీపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



నర్సీపట్నం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో తుని మధర్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో శనివారం నర్సీపట్నం కృష్ణాబజారులోని సంపత్ వినాయక ల్యాబ్ వద్ద ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. అమ్మ హాస్పటల్ డా.జీవీ.రాజు, ఆర్థోపెడిక్ డా.నూకరాజు, ఉమానారాయణ పిల్లల ఆసుపత్రి డా.పుల్లేటికుర్తి మల్లిఖార్జున్, రిషి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మురళీ, మధర్ బ్లడ్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ గుప్త తదితరులు ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. ఈ రక్తదాన శిబిరానికి అనేక మంది స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. యువత, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు రక్తదాన శిబిరంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. సుమారు 30 మంది వరకు రక్తదానం చేశారు. 50 ఏళ్లు పైబడిన వారు కూడా రక్తదాన శిబిరంలో పాల్గొని ఆదర్శంగా నిలిచారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పండ్లు, జ్యూస్ వంటివి ఇవ్వడంతో పాటు సర్టిఫికేట్లు అందించారు. హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టీ.మల్లేష్ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఇప్పటికీ ఏడు సార్లు రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈరోజు నిర్వహించిన 8వ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సికిల్ సెల్, ప్రమాదానికి గురైన క్షతగ్రాతులు, గర్భిణీలు సుమారు 300 మంది వరకు రక్తాన్ని అందించడం జరిగిందన్నారు. భవిష్యత్లో మరెన్ని శిబిరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## సుబ్బారాయుడుపాలెంలో శ్రీసీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

నర్సీపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 14వ వార్డు సుబ్బా రాయుడుపాలెంలో శనివారం శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఉదయం నుంచి గోపూజ, పునఃపూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రతిష్ఠ మహోత్సవానికి నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు బుల్లిదొర, తదితర నాయకులు హాజరై సీతారాములను దర్శించుకున్నారు.

## అనకాపల్లిలో అరాచకం

### పబ్లిక్ పార్కు గోడ కూల్చివేసిన వారిపై చర్యలేవీ? -తెర వెనుక షాడో ఎమ్మెల్యే?



అనకాపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

అనకాపల్లిలో కూటమి నాయకుల అండతో కొందరు బరి తెగించేస్తున్నారు. ప్రజలు ఈసడిం చుకుంటున్నా, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని తెలిసినా తగ్గడం లేదు. అధికార పార్టీ ముసుగులో కొంత మంది చేస్తున్న ఆగడాలు తెలిసినా తెర వెనుక షాడో ఎమ్మెల్యే ఉండడంతో కూటమి పార్టీల నాయకులు ఏమీ తెలియ నట్లు మిన్నకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.... అనకాపల్లి గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవం ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ ఒకరోజు ఉత్సవం కోసం గవరపాలెంలో ప్రసిద్ధి చెందిన పరమేశ్వరి పార్క్ గోడను కూల్చివేసారు. సుమారు వంద సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ పార్కు అంటే గవరపాలెం ప్రజలకు ప్రాణం. సాయంత్రం వేళల్లో మహిళలు, చిన్న పిల్లలతో సందడిగా ఉంటుంది. ఉదయం, సాయంత్రం వాకర్స్ తో కళకళలాడే పార్కుకు చుట్టూ బలమైన ప్రహరీ గోడ ఉంది. జీవీఎంసీ ఆధీనంలో ఉన్న ఈ పార్కు గోడను ఉత్సవం పేరిట కూల్చివేశారు. చాలా దశాబ్దాలుగా ఉత్సవం జరుగుతున్నా ఏనాడూ అడ్డురాని గోడ ఇపుడు అడ్డం ఎలా వచ్చింది ? గోడ కూల్చివేత కు పోలీసుల అనుమతి తీసుకున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. జీవీఎంసీ అనుమతి లేకుండా గోడ కూల్చడం ఏంటి? జీవీఎంసీ పరిధిలో పార్కుకు పోలీస్ అధికారులు ఎందుకు పర్మిషన్ ఇచ్చారు? సంఘటన జరిగి సుమారు పదిహేను రోజులు కావస్తున్నా కూల్చివేత పై చర్యలు చేపట్టకుండా జీవీఎంసీ అధికారులు ఎందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారు? ఒక పబ్లిక్ పార్కును తమకు నచ్చినట్లుగా చేసుకునే హక్కు వీరికి ఎవరిచ్చారు? ఇది నేరమని తెలీదా? ప్రజలు నడయాడటానికి రోడ్లకు అడ్డంగా స్టేజ్‌లు కట్టడం ఏంటీ? ప్రజలు నడవటానికంటూ పార్కు గోడలు కూల్చడం ఏంటి? గోడ కూల్చి గేటు అమర్చడం ఏంటి? సంవత్సరంలో ఒక రోజు ఉత్సవం కోసం ఇంత హంగామా అవసరమా? పరమేశ్వరీ పార్కు ముందు ఏర్పాటు చేసిన పార్వతీ పరమేశ్వరుల భారీ విగ్రహాలను పార్క్ లోపల ఏర్పాటు చేసుకుని ఉంటే బయట విశాలమైన స్థలంలో స్టేజ్ ప్రోగ్రాంలు పెట్టుకునే వీలు ఉండేదని గవరపాలెం ప్రాంతీయులే అంటున్నారు. ఇపుడు గోడ కూల్చిన వారు భవిష్యత్తులో అడ్డంగా ఉందని పార్కుని తొలగిస్తారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జరిగిన సంఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒక షాడో ఎమ్మెల్యే అండ చూసుకుని పార్కును ధ్వంసం చేసిన ఈ ఘటన చిలికి చినికి గాలివానగా మారే పరిస్థితి కనిపిస్తోంది.

## దార మల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు గ్రామ ఊరేగింపు

గొలుగొండ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



భీష్మ ఏకాదశి సందర్భంగా దారమఠం శ్రీ ఉమాదార మల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు గ్రామ సందర్శన కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. దారమటంలో ఉదయం స్వామివారి ఉత్సవ మూర్తులను రథంపైకి ఎక్కించి ఊరేగింపు ప్రారంభించారు. దారపాలెం, కొత్తపాలెం, గొలుగొండ జోగుం పేట జంక్షన్ కొత్త జోగంపేట జానకిరాంపురం, నరసింగ పల్లి పాత మల్లంపేట, హుక్కంపేట మీదుగా ఊరేగింపు ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఉమాదారు మల్లేశ్వర స్వామి దివ్య ఆశీస్సుల కోసం భక్తులు ఊరేగింపులో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ఆనంద్, అడిగర్ల అప్పలనాయుడుతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జేజి బాబు మృతి



అనకాపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మాజీ కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కోటిపల్లి జేజీబాబు శనివారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన ఐదేళ్లపాటు మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా వ్యవహరించారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు అలాగే మాజీ మంత్రి దాడి వీరభద్రకు అనుచరునిగా వ్యవహరించారు. ఆయన సోదరులు కోటిపల్లి వీరభద్రరావు కూడా కౌన్సిలర్‌గా చేశారు. కస్పా వీధికి చెందిన ఈయన విశ్వబ్రాహ్మణ సంఘానికి స్వర్ణకారుల సంఘానికి నాయకత్వం వహించారు. ఆయా సంఘాలలో కీలక బాధ్యతలు నిర్వహించారు. దాడి వీరభద్రరావుకు ముఖ్య అనుచరునిగా ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులుగా పనిచేస్తున్నారు. జేజి బాబుకు భార్య కుమారులు ఉన్నారు. ఆయన మరణవార్త విని పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ద్రిగ్భాంతి చెందారు. విశ్వబ్రాహ్మణ సంఘంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## శారదా జలాలు కలుషితం కాకుండా చూడండి.. ఫ్యాక్టరీ ఎండికి ఆర్డిఓ ఆదేశం



చోడవరం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

గోవాడ ఫ్యాక్టరీ వ్యర్థ కలుషితాలు వలన శారదా నది జలాలు కలుషితం కాకుండా తను చర్య చేపట్టాలని అనకాపల్లి ఆర్డీవో ఆయేషా గౌడ షుగర్స్ ఎండి వివిఎస్ నాయుడును ఆదేశించారు. ఫ్యాక్టరీలో వ్యర్థ పదార్థాలు శారదనదిలో కలవడం వల్ల చాపలు చనిపోవడంతో పాటు నీరు కలుషితమై అనారోగ్యాలు చోటుచేసుకుంటున్నాయని భోగాపురంతో పాటు పలువురు రైతులు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఆర్డిఓ ఆయేషా ఫ్యాక్టరీలో పరిశీలన జరిపి ఎండివిఎస్ నాయుడు, చీఫ్ కెమిస్ట్ ప్రసాద్‌లను వివరణ కోరారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ నుంచి శారద నదిలోకి వ్యర్థాలు చేరే కాలువను పరిసరాలను ఆర్డిఓ పరిశీలించారు. జీవీఎంసీ నీటి సరఫరా విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేఖర్ దీనికి సంబంధించిన పలు విషయాలను ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లారు. జరుగుతున్న తప్పిదాలను సరిదిద్దు భవిష్యత్తులో మరల ఎలాంటి సమస్యలు ఉత్పన్న కాకుండా చూడాలని సూచించారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ ఏ.రామారావు, ఉపతహసిల్దార్ టి.సత్యనారాయణ, ఎస్సై నాగ కార్తీక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏండి నిర్లక్ష్యం మూలంగా షుగర్ ఫ్యాక్టరీ అధోగతి

చోడవరం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



చోడవరం షుగర్ ఫ్యాక్టరీ నష్టాల్లో బాటలో పట్టడానికి స్థానిక శాసన సభ్యుడు, షుగర్ ఫ్యాక్టరీ ఎండి నిర్లక్ష్య వైఖరి కారణమని రైతు సంఘాలు ఆవేదన చెందుతున్నాయి. శనివారం చోడవరంలో సీనియర్ బిజెపి నాయకుడు ఏఆర్జి శర్మ ఆధ్వర్యంలో రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ సుగర్ ఫ్యాక్టరీ ఉదు తుఫాన్‌లో 100 కోట్లు అవినీతి ఏర్పడి ఆ సొమ్మును రైతులకు పంచాలని చాలా సందర్భాల్లో డిమాండ్ చేసిన ఇప్పుడున్న అధికార పార్టీ గతంలో అధికారి పార్టీగా ఉంటూ కనీసం అవినీతిత్వముని బయటికి తీసుకురావడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. దానివలన చోడవరం సుగర్ ఫ్యాక్టరీ నష్టాలు బాటలో పట్టిందని, ఈరోజుకి ఫ్యాక్టరీ స్టార్ట్ అయ్యి 15 రోజులు అయ్యిన నేటికీ సుమారుగా 20 సార్లు పైనే ఫ్యాక్టరీ ఆగిపోవడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీలో సరైన బైగాసిస్ నిలవగాని ఫైర్‌వుడ్ గాని నిలవంచుకోవడంలో అధికారులు వైఫల్యం చాట చెప్తుంది అన్నారు. శాసనసభ్యుడు ప్రత్యక్షంగా శ్రద్ధ తీసుకోకపోవడంతో ఫ్యాక్టరీ అగియిపోయిందన్నారు. రైతులు పూర్తిగా నష్టాలు బాట పడతా ఉన్నారని గత సంవత్సరం పేమెంట్‌లో నేటికీ జరగకపోయినా ఫ్యాక్టరీ మీద ఉన్న నమ్మకంతో రైతు చెరుకు పండించి ఫ్యాక్టరీ తీసుకొని వస్తే ఫ్యాక్టరీ ఆగిపోవడం వలన ఫ్యాక్టరీ వద్ద రైతులు ఇబ్బందులు పడతా ఉన్నారన్నారు. చెరుకు తీసుకొచ్చిన చెరుకు బండి పశువులకు మేత నీరు లేక విలవిల లాడుతూ ఫ్యాక్టరీ వద్ద ఇబ్బంది పడతా ఉన్నారు. షుగర్ ఫ్యాక్టరీ ఎండికి ఎటువంటి చలనం లేదన్నారు. స్థానిక శాసనసభ్యుడు కనీసం ఎండిని ప్రశ్నించకపోవడం వెనక ఏం మర్మం ఉందని ప్రశ్నించారు. వెంటనే స్థానిక శాసనసభ్యుడు చర్యలు చేపట్టి ఫ్యాక్టరీ క్రషింగ ఆగకుండా చర్యలు తీసుకొని షుగర్ ఫ్యాక్టరీ ఎండి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో షుగర్ ఫ్యాక్టరీ వద్ద ప్రత్యక్షంగా రైతులతో ఆందోళన చేయవలసి పరిస్థితి ఏర్పడతాదని సందర్భంగా రైతు సంఘాలు సమావేశాల్లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఖడేపల్లి సిల్క్ దండుపాటి తాతారావు, సదరం సూర్యనారాయణ, ఉగ్గిన వెంకటాచలం పాల్గొన్నారు.

## పయనీర్ అల్యూమినియం కంపెనీపై ఆందోళనకు తెర - విడుదలైన వాహనాలు

మాకవరపాలెం, జనవరి 8, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో పయనీర్ అల్యూమినియం ఫ్యాక్టరీపై పలు సమస్యలు సాధనకు చేపట్ట నిరసన కార్యక్రమానికి తాత్కాలిక తెరబడింది. ఈ మేరకు శనివారం శెట్టిపాలెం భీమబోయినపాలెం సర్పంచులు అల్లు రామునాయుడు, రుత్తల నందకిషోర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి పనీయర్ కంపెనీ అధికారులు దిగివచ్చి చర్చించడంతో సానుకూల పరిస్థితులు నెలకొన్నాయి. దీనిలో భాగంగా నాలుగవ రోజు నిరసన కార్యక్రమం కొనసాగుతున్న శిబిరానికి, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యంతో పాటు, పైనిర్ కంపెనీ అధికారులు శిబిరాన్ని చేరుకొని చర్చలు జరిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తరపున అల్లు రామునాయుడు తమ డిమాండ్లను తెలియజేస్తూ, తక్షణ పరిష్కారం కావాలంటూ పట్టు పట్టారు. ప్రధానంగా చెట్టుపాలెం రెవిన్యూ పరిధిలోని రాజుపేట నుంచి పయనీర్ కంపెనీ గేటు వరకు పూర్తిస్థాయి రోడ్డు విస్తరణ కార్యక్రమం తక్షణమే చేపట్టాలన్నారు. ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుతోపాటు, సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. భారీ వాహనాలు తరచూ తినడం వల్ల దుమ్ము, దూళి విపరీతంగా వస్తుందని, వాటర్ సర్వీస్ చేస్తూ పొల్యూషన్ తగ్గించాలన్నారు. ప్రతిరోజు 400 పైగా తిరిగే భార్య వాహనాలు దృష్టిలో ఉంచుకొని రోడ్డుకు ఇరువైపులా ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కంపెనీ చుట్టూ ఉన్న గ్రామాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి శుద్ధి మంచినీరు అందించాలన్నారు. పయనీర్ కంపెనీకి భూములు ఇచ్చిన రైతులకు అప్పటి అధికారులకు మధ్యజరిగిన ఒప్పందంలో అంశాలను, తక్షణమే పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. దీనిపై కంపెనీ తరపున హెచ్ఆర్ మేనేజర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, రామరాజు, తదితరులు చెందిన అధికారులు పై సమస్యలపై సానుకూలంగా స్పందించారు. కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆందోళనకారులు డిమాండ్ లో భాగంగా రోడ్డు తిరువైపులా ఉన్న భారీ చెట్లను తొలగించి, రోడ్డు విస్తరణ చేసే కార్యక్రమం ప్రారంభించారు. రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని పైనిర్ అల్యూమినియం కంపెనీకి ముడి సరుకు తరలించే ట్రాన్స్పోర్ట్ యాజమాన్యం చేపట్టింది. ఈ సందర్భంగా అల్లు నాయుడు కిషోర్ మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం ముందు తన డిమాండ్ల పెట్టడం జరిగిందని, ముందుగా రోడ్డు విస్తరణ కార్యక్రమం ప్రారంభించారని, ఇతర సమస్యలు అంశాలు వారీగా నెరవేరుస్తామంటూ ఇచ్చిన హామీ మేరకు తాత్కాలికంగా ఆందోళన విరమిస్తున్నట్లు ప్రకటించారు. సమస్యలు పరిష్కారం పూర్తిస్థాయిలో అయ్యేవరకు వదిలిపెట్టేది లేదన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా రవాణా శాఖ అధికారి(ఆర్‌టిఓ) వెంకటరావు మాకవరపాలెం ఎస్సై పి.దామోదరనాయుడు మండల టిడిపి అధ్యక్షులు ఆర్వై పాత్రుడు, ప్రధాన కార్యదర్శి వబ్బలరెడ్డి గోవింద, జెడ్ గంగవరం సర్పంచ్ దుంగల రమణ జి.వెంకటాపురం మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వెంకటరమణ టిడిపి నాయకులు రుత్తల వెంకటేశ్వరరావు (జమిందార్) జోగిపాత్రుడు, అడిగర్ల శ్రీనివాసరావు దుంగల నారాయణరావు మండల బిజెపి నాయకులు అడిగర్ల రాంబాబు, మండల తెలుగు మహిళా రుత్తల రమణమ్మ, సిద్ధబత్తుల శీను, చుక్క తాతబాబు, తదితరులు నిరసన కార్యక్రమంలో సంఘీభావం తెలియజేశారు.

## ముగిసిన శ్రీ వాసవి మాత శత జయంతి ఉత్సవాలు

అనకాపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి సహిత మహా కుంభాభిషేక మహోత్సవ భీష్మ ఏకాదశి శనివారం ఘనంగా జరిగింది. ఆలయ మండపంలో ఏ కోత్తర సహస్ర కలశ మండపారాధన నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ పూర్ణ హుతి, పరమహంస తమిళనాడు కుర్తాళం, సిద్దేశ్వరపేట ఉత్తరాధికారి శ్రీ దత్తీశ్వరానంద భారతీ స్వామి వారిచే శ్రీ వాసవి మాత మూలవిరాట్ విగ్రహానికి అభిషేకలు నిర్వహించి, ఆలయంలో వంద సంవత్సరాల క్రితం స్థాపించిన ఆలయ శిఖరానికి స్వామివారు మహా కుంభాభిషేకము నిర్వహించారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు శ్రీ వాసవి మాత దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. భారీ అన్న సమారాధన కూడా ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. సాయంత్రం శ్రీ నగరేశ్వర స్వామి జనార్ధన్ స్వామివార్ల వార్షిక తిరు కల్యాణ మహోత్సవం, పుష్పయాగం, నీ రాజుల మంత్ర పుష్పంపై కార్యక్రమాలు అన్ని రేజేటి శ్రీరామచార్యులు సంపూర్ణ పర్యవేక్షణలో జరుగుతాయని అని తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి వీరవెంకట సత్యనారాయణమూర్తి బేబీ, కొండమంచిదిలి కమలాకర శ్రీరామ్ ప్రసాద్ కమల, ఆధ్వర్యంలో జరుగును. ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవేముల చైర్మన్ కోరుకొండబుచ్చిరాజు, కోచైర్మన్ డా.గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉపాధ్యక్షులు వుప్పల రవిరామ్ జవహర్, సహాయ కార్యదర్శి గ్రంధి వివియుఎస్. మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

9-2pg7exHMNWJQE.qxd:9-2pg7exHMNWJQE.qxd 1/1/02 8:00 AM Page 1



## ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

అనకాపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



మేజర్ పంచాయితీ కసింకోట గవరపేట శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయం వద్ద గల గౌరీ పరమేశ్వర ఆలయం వద్ద భక్తులు గ్రామస్తులు శనివారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు జరిపారు. బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, తెలుగుదేశం నాయకులు దాడి రత్నాకర్ దంపతులు, కసింకోట ఎంపీ డీవో వివి రవికుమార్ శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శిం చుకుని ప్రత్యేక పూజలు జరిపారు. వీరికి ఉత్సవ కమిటీ వారు సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. రాత్రికి గ్రామంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను రథంపై కసింకోట పరవీధులలో ఊరేగింపు సాగించి అనంతరం స్థానిక శారదనదిలో నిమజ్జనం జరిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు వేగి గోపికృష్ణ, కాండ్రేగుల సతీష్, వేగి వెంకటరావు, వేగి దొరబాబు, ఆడారి నర్సింగరావు, వేగి సాయి, వేగి పాపారావు, పెంటకోట తాతారావు పాల్గొన్నారు. కసింకోట సిఐ అల్లు స్వామి, ఎస్సైలు మనోజ్ కుమార్, లక్ష్మణరావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



## కేంద్ర మంత్రిని కలసిన బుద్ధ

అనకాపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

నరసాపురం పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మని మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, భీమవరం నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిశీలకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎన్నికల సరళి గురించి ఇరువురూ మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కన్నూరు లక్ష్మణరావు, కన్నూరు వాసు, స్థానిక నాయకులు కలిశారు.

## పిఎం జన్మన్ సర్వే 11వ తేదీలోగా ఫిర్యాదులకు చివరు తేదీ : హౌసింగ్ పిడీ బాబు

పాడేరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



పాడేరు మండలం మోదాపల్లి పంచాయతీలో అల్లూరి జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ డీ.బాబు శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పిఎం జన్మన్ సంబంధించిన 2024-25 పీవిటిజీలు సెర్వే ఈ నెల 11వ తేదీలోగా పూర్తి చేయాలనీ కావునా గృహ సమస్యలపై ఫిర్యాదులు చేయాలనీ ఈ నెల 11వ తేదీ ఫిర్యాదులు చేయడానికి చివరి తేదీ అని పిడీ బాబు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో హౌసింగ్ ఏఈ ఈశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఢిల్లీ విజయం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన తీర్పు..

పాడేరు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త



బీజేపీ ఢిల్లీ విజయం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన తీర్పు అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెను మాక అన్నారు, శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ కోటపై విజయ శంఖారావం మోగిస్తున్న భారతీయ జనతా పార్టీ అందరు ప్రజలను ఆకట్టుకుని ఢిల్లీ అభివృద్ధిగా దిశగా నరేంద్ర మోడీజీ నాయకత్వంలో వికసిత్ భారత్ భాగంగా ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలను అందించిన మోడీజీ ఢిల్లీ ప్రజలు అభిమానమే కాకుండా ప్రపంచం తన వైపు మలుచుకుని దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజల్లో దృఢమైన నమ్మకంతో కమల దళానికి జై కొట్టిన ఢిల్లీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు రవికుమార్ తెలిపారు.

## బ్లడ్ క్యాన్సర్ బాధిత కుటుంబానికి 'దుమంతి'సాయం

కొయ్యూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో, కష్టంలో ఉన్న వారి కన్నీళ్లు తుడవడంలో ఎప్పుడూ ముందుండే కొయ్యూరు రెవిన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ మరొక్కసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడి, ఇటీవల మరణించిన మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన బాలుడు గోకిరి శ్యాంప్రకాష్ పెద్దకర్మ నిమిత్తం కొయ్యూరుకి చెందిన రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ తనవంతు సాయంగా శనివారం నిత్యావసర సరుకులు, నగదు అందజేసారు. గోకిరి శ్యామ్ ప్రకాష్ బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడి చివరికి గత వారం రోజుల క్రితం మరణించాడు. ఈ బాలుడు కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివేవాడు. ఈ బాలుడికి తల్లిదండ్రులు, తోడబుట్టిన వారు లేకపోవడంతో చిన్నానైన గోకిరి శ్రీను, వరుసకు నాన్నమ్మయిన రాజులమ్మ బాలుడి బాగోగులు చూసుకునేవారు, వీరు నిరుపేదలు కావడంతో మరణించిన బాలుడి దినకార్యం చేసే నిమిత్తము రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ, అలాగే తన శ్రేయోభిలాషులైన రత్నాజీ, బొంకు సుధాకర్, వికాస్ రెడ్డి సహకారంతో పెద్దకర్మకు సరిపడు ఆహార సామాగ్రి, ఖర్చుల నిమిత్తం ఇలా సాయం అందించారు. ఇటువంటి కష్టాలు ఏ పిల్లలకుకూడా రాకూడదని భగవంతుడ్ని వేడుకొన్నట్టు దుమంతి సత్యనారాయణ కన్నీటి పర్యంతమయ్యారు. అశోక్ లాల్, దుమంతి రామకృష్ణ, మొయిరిరమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బందును విజయవంతం చేయాలి

డుంబ్రిగుడ రూరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ఈనెల 11,12 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన పాత్రుడు వ్యాఖ్యలను ఖండిస్తూ మన్య ప్రాంతంలో ఈనెల 11,12 తేదీల్లో జరగబోయే బందును విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.చిరంజీవి, గణపతి, బాలరాజు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పీకర్ 1/70 చట్టానికి నిర్వర్యం చేయడానికి పూనుకునే మాటలు మాట్లాడి గిరిజనుల మనోభావాలను దెబ్బతీసేందుకు ప్రయత్నం చేస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఆయన వాక్యాలను ఖండిస్తూ చేస్తున్న బందును విజయవంతం చేయాలని వారు కోరారు.



## భద్రాచలం బస్ సర్వీస్‌లు పునరుద్ధరణ..

పాడేరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు ఆర్టీసీ డిపో నుంచి భద్రాచలం సర్వీస్ శనివారం నుంచి పునరుద్ధరించినట్లు డి.ఎం., ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. పాడేరు నుంచి ఉదయం 7:30కు, సాయంత్రం 4.30 గంలకు, రెండు సర్వీస్‌లు, అలాగే భద్రాచలం నుంచి ఉదయం 7:30కు, రాత్రి 8గంటలకు రెండు సర్వీసులు పంపిస్తున్నామన్నారు. ప్రజలు, ఉద్యోగులు ఈ టైమింగ్స్ గుర్తించుకుని సద్వినియోగం చేసుకోవాలని డి.ఎం., ఉమామహేశ్వర్ రెడ్డి చెప్పారు.

## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు..

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



మండలంలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎంపీడీవో ఉమామహే శ్వరరావు తెలిపారు. ముందస్తు ప్రణాళికలతో సమ్మర్ క్రాస్ కార్యక్రమంలో భాగంగా పాడైన బోర్లను గుర్తించి మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. గత మూడు రోజులుగా వివిధ గ్రామాలలో బోర్ల మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. మార్చి 15 వరకు బోర్ల మరమ్మత్తులు చేపడుతామని గ్రామాలలో మరమ్మత్తులకు గురైన బోర్ల సమాచారాన్ని తమకు అందించాలన్నారు.



## ఈ నెల 12వ తేదీ ఒక్కరోజే బంద్..

చింతపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం సవరణ చేయాలని చేసినవ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బంద్ ఈనెల 12న ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ ముట్టడం రాజబాబు స్పష్టం చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సభాపతి1/70 చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పూనుకునే మాటలను గిరిజనులు ముక్త కంఠంతో ఖండిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ రాష్ట్ర, జిల్లా కమిటీలు సుదీర్ఘ చర్చల అనంతరం ఈనెల 12వ తేదీ ఒక్కరోజు మన్యం బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. దానికి అనుబంధంగా అన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకతాటిపైకి వచ్చి అఖిలపక్ష మీటింగ్‌ను ఏర్పాటు చేసి ఫిబ్రవరి 11, 12 తేదీలలో రెండు రోజుల బంద్‌కు పిలుపునిచ్చినట్లు వివిధ పత్రికలు మీడియా ద్వారా తెలియ వచ్చినట్లు పేర్కొన్నారు. అయితే అందరూ ఏకతాటిపైకి రావడాన్నిఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ స్వాగతిస్తుందన్నారు. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి సుదీర్ఘంగా చర్చించి కరపత్రాలు గోడపత్రికలు బ్యానర్లు కూడా ముద్రించడం జరిగిందన్నారు. జేఏసీ జిల్లా కమిటీతో సమన్వయ పరిచి తీసుకున్న నిర్ణయం మేరకు ఈనెల 12వ తేదీ ఒక్కరోజు మాత్రమే బంద్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ విషయంలో ఏ విధమైన మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. కావున జేఏసీ సభ్యులు ఫిబ్రవరి 12న ఒక్కరోజు బంద్‌ను విజయవంతం చేయాలని, ఆ దిశగా కరపత్రాలు బ్యానర్లు గోడపత్రికలు గ్రామాలలోకి చేర్చడానికి బాధ్యతలు తీసుకోవాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## ఈనెల 11, 12 తేదీల్లో 48 గంటల నిరవధిక మన్యం బంద్ విజయవంతం చేయాలి..

పాడేరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



ఈ నెల11, 12వ తేదీల్లో జరగనున్న 48గంటల నిరవ ధిక మన్యం బంద్‌లో ప్రతి ఒక్క ఆదివాసీలు పాల్గొని సంపూర్ణంగా మన్యం బంద్ విజయవంతం సహకరించాలని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు విజ్ఞాప్తి చేసారు. పాడేరు శాసన సభ్యులు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సారథ్యంలో పాడేరు విఆర్ ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదివాసి, గిరిజన, ప్రజాసంఘాలు, అఖిలపక్ష సంఘాలు, పలు రాజకీయ పార్టీలు. విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, మహిళా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ ఈ బంద్‌లో గిరిజనులంతా ఏకతాటిపై వచ్చి గిరిజనుల హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం పోరాటాలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. స్పీకర్ అయ్యన్న వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 11,12 తేదీల్లో నిర్వహించే మన్యం బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ, డిఎల్ఓ కేంద్ర ప్రతినిధి ఎస్.మాణిక్యం తదితరులు మాట్లాడారు. అనంతరం మన్యం బంద్ పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు, వైఎస్ఆర్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షరాలు కే.పార్వతమ్మ, ఎస్టి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.సూర్యనారాయణ, సీఐటీయూ కార్యదర్శి సుందర్‌రావు, ఎపిటీఏఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.జగన్మోహన్ రావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమా మహేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పాచిపెంట శాంత కుమారి, ఆదివాసీ, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 13 నుండి పీసా శిక్షణలు.. ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

మండలంలో గల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతి నిధులు, నూతన పీసా కమిటీ వైస్ చైర్మన్, సెక్రటరీ, మహిళా సంఘ సభ్యులకు పీసా చట్టంపై ఈ నెల 13 తేదీ నుండి 22 తేదీ వరకూ శిక్షణలను ఇస్తున్నట్లు ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. 13 తేదీన గ్రామ సర్పంచులు, యం.పి.పి, జెడ్పిటిసి, ఎంపీ టీసీలు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఎంఈఓ ఆఫీస్, పిఆర్, రెవిన్యూ, పోలీస్, ఎ.పి.యం వెలుగు, సిడిపిఓ ఐసిడిఎస్, ఏఈ ఆర్.డబ్ల్యూ.ఎస్, ఏఇ.హౌసింగ్, ఎఇ ఇరిగేషన్, పీసా గ్రామసభ వైస్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలకు జరుగుతుందన్నారు. 14న అన్ని పంచాయితీల వార్డు మెంబర్లకు, 22 తేదీన సచివాలయ సిబ్బంది శిక్షణ జరుగుతుందన్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామ సమాఖ్య ప్రతినిధులకు ఈ నెల 15 తేదీన నుండి 22 తేదీ వరకు మండలంలో ఉన్న అన్ని మహిళా సంఘాల లీడర్లకు శిక్షణ ఉంటుందని అన్నారు. 15న అమీనాబాద్, బడదనాంపల్లి, చెరుకుంపాలెం, చికిలింత. 17న దూసర పాము గడఓకుర్తి, జడ్డంగి, 18న కింద్ర, కిర్రాబు, కొండపల్లి, 19న లబ్బర్తి, లాగరాయి, లోదొడ్డి మారే దుబాక, 20న రాజవోమ్మంగి, 21న శరభవరం, తంటికొండ, వాతంగి, 22న వంచంగి పంచాయితీలో అన్ని మహిళా సంఘ ప్రతినిధులకు శిక్షణను నిర్వహించబడుతుందని ఎంపీడీవో లోకుల యాదగిరే శ్వరరావు అన్నారు.

## గడుఓకుర్తి మాజీ సర్పంచ్ మృతి..

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



గడువకుర్తి మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు రాజమండ్రి ఆసుపత్రిలో హార్ట్ స్ట్రోక్‌తో వైద్య సేవలు పొందుతూ ఆకస్మికంగా శనివారం మరణించడం జరిగింది. ఆదివారం ఉదయం అంత్యక్రియలు స్వగ్రామం గొబ్బిలమడుగులో చేస్తారని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. గడుఓకుర్తి పంచాయితీ సర్పంచ్‌గా నాగేశ్వరరావు మూడు సార్లు పనిచేశారు. వీరి కుమార్తె సీతామహాలక్ష్మి ఒకసారి సర్పంచ్‌గా పనిచేయడం జరిగింది. మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులుగా పని చేశారు. గడుఓకుర్తి పంచాయతీలో టిడిపి పార్టీ కీలక నేత మరణం పార్టీకి తీరనిలోటని అరకు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అధ్యక్షులు, లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. జడ్పీటీసీ వడుగుల జ్యోతి, అంకం రవికుమార్, గడుఓకుర్తి సర్పంచ్ సవిరాల చంద్రుడు, గణజాల తాతారావు, పలువురు నాగేశ్వరరావు మృతి పట్ల సంతాపం తెలిపారు.

## బాల్య వివాహాలు నిర్మూలన అందరి భాధ్యత.. సూపర్ వైజర్ ఎస్.అమ్మాజీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త



బాల్య వివాహాలు నిర్మూలన ప్రతీ ఒక్కరి భాధ్యత అని లాగరాయి సెక్టార్ సూపర్ వైజర్ సింగిరెడ్డి అమ్మాజీ అన్నారు. 8న లబ్బర్తి అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నివారణపై కమిటీ, తల్లులు తో సమావేశాన్ని నిర్వహించారు. మహిళా పోలీస్ వరలక్ష్మి మాట్లాడుతూ 18 సం.వయస్సు దాటిన తరువాతే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాల్య వివాహాలు జరుగకుండా కమిటీ వారు కృషి చేయాలన్నారు. నెల్లిమెట్ల, లబ్బర్తి వర్కర్స్ లక్ష్మి, భవాని, విశ్రాంతి, పంచాయితీ కార్యదర్శి వంశీ, తల్లులు పాల్గొన్నారు. కిర్రాబు, తాళ్లపాలెంలో బాల్య వివాహాలు నివారణ పై సమావేశం అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. వర్కర్స్ పూర్ణిమ, వరలక్ష్మి, హెచ్.యం. నాగరాజు, సెక్రటరీ గోవింద్, మహిళా పోలీస్ దుర్గాభవాని, ఆశలు, తల్లులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 450 మంది ఉపాధి హామీ మేట్లు రిజిష్ట్రేషన్.. ఏ.పి.డి. రాంబాబు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



అడ్డతీగల క్లస్టర్ పరిధిలో గల మూడు మండలాల్లో 450 మంది మేట్లకు తమ పేర్లను రిజిస్ట్రేషను చేయిం చుకోవడం జరిగిందని ఏ.పి.డి. రాంబాబు వెల్లడిం చారు. శనివారం ప్రభాతవార్తతో అయన మాట్లా డుతూ ఉపాధి హామీలో ప్రతీ 50 మంది వేతనాదారు లకు ఒక మేట్ వంతున అడ్డతీగల, రాజవొమ్మంగి, గంగవరం మండలాల్లో 900 మేట్లు అవసరం కాగా 450 మంది రిజిస్ట్రేషన్‌ను చేయించుకొన్నట్లు వివరించారు. మూడు మండలాల్లో 26 వేలు జాబ్ కార్డులు ఉండగా వారిలో 5,500 మందికి 100 రోజులు పూర్తి కావడం జరిగిందన్నారు. మూడు మండలాల్లో 4,500 ఇంకుడు గుంటలు లక్ష్యమన్నారు. ఏడు మండలాల్లో 50 వేల ఎకరాల్లో జీడిమామిడి తోటలు ఉండగా వాటిలో 5 వేల ఎకరాలు తోటలు పునరుద్దరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఉద్యానవన సాగులో భాగంగా జీడిమామిడి, మామిడి, మునగ, పామాయిల్, కొబ్బరి సాగుకు ఉపాధిహామీ ద్వారా ప్రోత్సాహాన్ని ఇస్తున్నామని అన్నారు. పారమ్ ఫండ్స్, చెరువులు, అమృత సరోవర్ చెరువులు అభివృద్ధి పనులు, జీడిమామిడి తోటలు చుట్టూ కందకాల పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ.పి. డి.రాంబాబు, ఏ.పి. ఓ రెడ్డిబాబు పాల్గొన్నారు.

## జనని ధ్రువీకరణ పత్రాల జారీ ఆలస్యంతో విద్యార్థులకు తప్పని తిప్పలు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



జనని ధృవీకరణ పత్రాల జారీ ఆలస్యంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని అల్లూరి సీతారామరాజు జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి అన్నారు. విద్యార్థులకు ఆధార్ మార్పులకు జనని దృవీకరణ పత్రాలు తప్పనిసరిగా జత చేయాలన్న నిబంధనతో జనని ధ్రువీకరణ పత్రాలకై ప్రభుత్వ కార్యాలయాలలో అనేక మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు.నెలలు గడుస్తున్న నేటి వరకు ధ్రువీకరణ పత్రాలు అందకపోవడంతో పాఠశాలలలో కళాశాలలో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ధ్రువీకరణ పత్రాల కొరకు విద్యార్థుల తల్లిదండ్రులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న జారీ చేయకపోవడం సరి కాదన్నారు. విద్యార్థులకు ముఖ్యమైన ధ్రువీకరణ పత్రాల జారీ అంశంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు.తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టి దరఖాస్తులను పరిశీలించి విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.



## చెరుకుం పాకలు, కొత్త పాకలు రైతులకు అండగా ఉంటాం అరకు పార్లమెంటరీ సభ్యురాలు డా.గుమ్మ తనుజరాణి

చింతపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

చెరుకుం పాకలు, కొత్త పాకలు రైతులకు అండగా ఉంటామని అరకు పార్లమెంట్ సభ్యులు గుమ్మ తనూజ రాణి అన్నారు. శనివారం ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాడేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో కలిసి మండలంలోని చింతపల్లి మండలంలోని లోతుగెడ్డ పంచాయతీ చెరుకుం పాకలు, కొత్త పాకలు గ్రామస్తులు శ్రమదానంతో నిర్మించుకున్న చెక్ డ్యాంను జడ్పిటిసి పోతురాజు బాలయ్య, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, గూడెం కొత్తవీధి మండలం ఎంపీపీ బోయిన కుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధి కొరకు చెరుకుం పాకలు, కొత్త పాకలు గ్రామాలకు చెందిన రైతులు సమిష్టిగా తలపెట్టిన కార్యక్రమం అభినందనీయమని అన్నారు. లోతుగడ్డ పంచాయతీ మాజీ ఎంపీటీసీ పసుపులేటి అప్పన్నపడాల్, వైయస్సార్ సిపి జిల్లా పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సాగిన శ్రీరాములు, వైయస్ఆర్ సిపి యువ నాయకుడు పసుపులేటి యోసేపు, పసుపులేటి నడిపి పడాల్, కించే సతీష్, కిల్లో రామారావు, గుంట సమ్మో, పసుపులేటి వీరబాబు, పసుపులేటి సత్యనారాయణ, పసుపులేటి వీరన్న, ధనుర్జె, మంగ్ల, సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు అర్హులందరికి పక్కా గృహాలు

చింతపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

అర్హులందరికి పక్కా గృహాలు పంపిణీకి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని టీడీపీ నేత, లోతుగెడ్డ సర్పంచ్ చింతర్ల సునీల్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆదివాసీలకు ఒక్క పక్కా గృహం కట్టించినపాపన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీవీటీజీ, నాన్ పీవీటీజీలకు పక్కా గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గృహాలనిర్మించుకున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నియమ, నిబంధనలు ప్రకారం బిల్లులు అందజేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పక్కా గృహాలు మంజూరు చేయడంతో పాటు సకాలంలో బిల్లులు చెల్లిస్తుందన్నారు.

## గిరిజన మమత్స్యకారులకు లైసెన్స్ ఇవ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

పాడేరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:



మత్స్య శాఖ ఎందుకుందో అర్థంకాదు, గిరిజన మత్స్యకారులకు లైసెన్స్ ఇవ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసిన దారేలా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి గిరిజన మత్స్యకారులకు వలలు బోట్లు లైసెన్స్‌లు ఇవ్వడంలో గత వైసీపీ ప్రభుత్వం విఫలం అయిందని దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అన్నారు. ఈ సందర్భంగా పాండురంగస్వామి మాట్లాడు గత వైసీపీ ప్రభుత్వంలో గిరిజన మత్స్యకారులకు ఎటువంటి న్యాయం జరగలేదని గత వైసీపీ ప్రభుత్వంలో అధికారులకు గిరిజన మత్స్యకారుల సమస్య పరిష్కారం చేయాలనీ ఎన్ని వినతులు ఇచిన పరిస్కారం లేదని. కూటమి ప్రభుత్వం లో గిరిజన మత్స్యకారులకు న్యాయం జరగాలని కోరుతున్నాముని ఆరుకు మాజీ ఎమ్మెల్యే కిడారి. సర్వేశ్వర రావు హయాంలో గిరిజన మత్స్యకారుల కోసం సుజానకోట గ్రామ పంచాయతీలో పంజారంలో చెప్పపిలాల్ కార్యక్రమం చేశామని దారేలా జీపీ పెదపెట్ట సముద్రంలో చెపపిల్లలు వేశామని సుజనా కోట పంచాయతీ మత్స్యకారులకు వలలు బోట్లు ఇచమని ప్రజల సౌకర్థామ్ రంగభయాలు పంచాయతీ పట్నాపాడల్ పుట్ మాకవరం పంచాయతీ మాలిపుట్ నది పరివాక ప్రాంతాలలో ఉన్న గ్రామాలలో పడవ ఇవ్వడం జరిగిందని ముంచంగిపుట్టు మండలం పెదబయలు మండలంలో సుమారు 400 మంది గిరిజన మత్స్యకారకుటుంబాలు ఉన్నారని గిరిజన మత్స్యకార కుటుంబలకు ఆదుకోవాలని వాలా బాట్ లైసెన్స్ ఇవ్వాలని గతంలో జిల్లా కలెక్టర్‌ని కోరి ఉన్నామని మత్స్యశాఖ ఎందుకుందో అర్థం కావటం లేదని ఇప్పటి కైనా కలెక్టర్ స్పందించిగిరిజన మత్స్యకారుల సమస్య పరిస్కారస్తారని ఆశిస్తున్నామని సర్పంచ్ టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండీ కిషోర్ కుమార్ జంపారంగి తిరుపతి ఉన్నారు.

## రాష్ట్ర మన్యం బందును 11,12న జయప్రదం చేయండి..

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయం వద్ద శనివారం మండల కార్యదర్శి కొర్ర నర్సయ్య అధ్యక్షతన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొర్ర త్రినాథ్, సిపిఎం పార్టీకి చెందిన మండలం వైస్ ఎంపీపీ పాటు బోయి సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్ధంగా పదవిలో ఉన్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టం సవరణ చేయాలని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ స్పీకర్ ఉద్దేశ పూర్వకంగా మాట్లాడిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ఆదివాసులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రాంతంలో టూరిజం అభివృద్ధి కోసం హొటల్లు, రెస్టారెంట్లు, పార్కులకు వ్యవస్థగా మార్చి 1/70 చట్టాన్ని తూట్లు పొడిచే విధంగా వ్యాఖ్యలు సరికాదు అంటూ హెచ్చరించారు. ఆదివాసులకు తీవ్ర ద్రోహం చేయటమే షెడ్యూల్ ఏరియాలో టూరిజం అభివృద్ధి చట్టం సవరణ చేయాలని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు వ్యక్తిగతమా? ప్రభుత్వ విధానామా? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

## 'మారుమూల' తారురోడ్లు.. తగ్గిన గిరిజనుల ఇక్కట్లు

కొయ్యూరు, ఫిబ్రవరి8, ప్రభాతవార్త



కాలి నడకకు కూడా అతి కష్టంగా ఉండే మండలంలోని అతి మారుమూల గ్రామాల్లో కూటమి ప్రభుత్వ హయాంలో తారు రోడ్ల నిర్మాణాలు శరవేగం అందుకోవడంతో గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బూదరాళ్ల, మఠం భీమ వరం, యు.చీడిపాలెం, అంతాడ పంచా యతీలలో మారుమూల గ్రామాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ గ్రామాలకు సరైన రోడ్లు లేక ఆయా గిరిజనులు కాలినడక పైనే ఆధారపడేవారు. గర్భిణీలు, తీవ్ర అనారోగ్యానికి గురైన వారిని ఆసుపత్రికి తరలించడానికి డోలిమోతలకి పైనే ఆధారపడేవారు. కానీ ఇప్పుడిప్పుడే తారురోడ్ల నిర్మాణం అవుతుండడంతో గిరిజనులకు కొంత ప్రయాస తగ్గినట్టు అవుతోంది. మారుమూల గరిమండ - కన్నవరం తారు రోడ్డు నిర్మాణంతో సుమారు 20కి పైగా గ్రామాల గిరిజనులకు రవాణా సదుపాయం అందుబాటులోనికి వచ్చింది. శనివారం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు, కూనిశెట్టి చంద్రావు తదితర కూటమి నేతలు మారుమూల రోడ్లను పరిశీలించారు. ఇంకా రోడ్లు లేని గ్రామాలకు కూడా కూటమి ప్రభుత్వం హయాంలో నిర్మాణాలు చేపట్టనున్నట్టు నేతలు తెలిపారు.

## శివరాత్రి మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

పాడేరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త



ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు స్థానిక శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించు శివరాత్రి మహోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం సాయంత్రం ఆలయ కమిటీ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఆలయ అర్చకులు రామంగారు, గ్రామస్థుల ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు డా.తనర్భ నరసింగరావు, పాడేరు మేజరు పంచాయతి సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, వైస్ ఎంపీపీ గంగపూజారి శివకుమార్, పీసా కమిటీ సభ్యులు కొట్టగుల్లి సింహాచలం ముఖ్య అతిథులుగా విచ్చేసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు వంతినిబ రాజుబాబు, కొట్టగుల్లి రామారావు, కొట్టగుల్లి పోతురాజు, బెహరా సంతోష్, దాసరి నాగు, పలాసి బాలు, కొమ్మోజీ వెంకట రమణ, రొబ్బి శంకరరావు, కిముడు ప్రభాకర్, ఓం శాంతి సభ్యులు, గ్రామస్థులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి అందని పెన్షన్ అందేలా చేస్తాము.. ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

గూడెంకొత్తవీధి,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



మండలంలో పెదవలస గ్రామపంచాయితీకి చెందిన దివ్యాంగ బాలుడు కాకూరి బాబుని పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు పరామర్శించారు. బాలుడు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.అంగవైకల్యంతో బాధపడుతున్న బాలునికి గతంలో పెన్షన్ ఇచ్చేవారని ప్రస్తుతం పెన్షన్ అందడం లేదని తల్లిదండ్రులు ఎమ్మెల్యే ముందు వాపోయారు. అంగవైకల్యంతో బాధపడుతున్న తమ కుమారునికి పెన్షన్ మంజూరయ్యేలా సహాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. బాలుడి తల్లిదండ్రులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పెన్షన్ మంజూరయ్యేలా అధికారులతో మాట్లాడుతామని ధైర్యంగా ఉండాలంటూ భరోసా కల్పించారు.

## 12న జరిగే రాష్ట్రవ్యాప్త మన్యం బంద్‌ను విజయవంతం చేయండి...!

కూనవరం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎస్టీలు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేరని కించపరుస్తూ, 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టాన్ని సవరణ చేయడానికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కలెక్టర్లకు సూచించడాన్ని నిరసిస్తూ ఈనెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ కు అన్ని వర్గాల వారు పాల్గొని జయప్రదం చేయాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ పిలుపునిచ్చారు. కోతులగుట్ట గ్రామంలో సోడే ముత్తయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కుంజా అనిల్ మాట్లాడారు. ఎంతో బాధ్యతాయుతమైన స్పీకర్ పదవిలో ఉండి ఆదివాసి చట్టాలపై తనకు అవగాహన లేదని చెప్పడం దారుణం అన్నారు. ఆదివాసీలు కోట్లలో పెట్టుబడులు పెట్టలేరని హేళనగా మాట్లాడటం హేయమైన చర్యని అభివర్ణించారు. వెంటనే అయ్యన్నపాత్రుడు ఆదివాసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని కోరుతూ 8 డిమాండ్లతో కూడిన విషయాలతో బంద్కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ బంద్‌లో అన్ని వర్గాల వారు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పద్దం మహేష్, తెల్లం గంగరాజు, శ్యామల, రామిశెట్టి, తుష్టి రమేష్, సోడే అర్జున్, వినోద్, కార్తీక్, లింగరావు, తదితరులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I,B VANNURUSWAMY, residing at D.No. 8/5, Kalluhola, Bollanaguddam Post, Bommanahal, Anantapur declare that my son B RUTHWIK SAI name was wrongly entered in my service records by mistake as RUTHWIK SAI BOYA instead of B RUTHWIK SAI. Hence I declare that hereafter he will be treated as B RUTHWIK SAI. Both names are one and the same person only.
(Ro.No. 42129)

★ I,B VANNURUSWAMY, residing at D.No. 8/5, Kalluhola, Bollanaguddam Post, Bommanahal, Anantapur declare that my daughter B MANVITHA SRI name was wrongly entered in my service records by mistake as MANVITHA SRI BOYA instead of B MANVITHA SRI. Hence I declare that hereafter she will be treated as B MANVITHA SRI. Both names are one and the same person only.
(Ro.No. 42131)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# శ్రీవెంకటేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు

సీతంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సీతంపేటలో ఉన్న శ్రీతిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని భక్తులు దర్శించుకున్నారు. ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భామిని, కొత్తూరు, పాలకొండ మండలాల నుంచి భక్తులు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి తరలి వచ్చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాఘమాసం కావడం వివాహాలు అధికంగా అవుతుండడం వలన కళ్యాణ మండపం వినియోగంలోకి తీసుకు వస్తే మరింత ఆలయం అభివృద్ధి చెంది భక్తుల సందర్శన వీలు కలుగుతుందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు జోక్యం చేసుకుని కళ్యాణ మండం వినియోగంలోకి తీసుకు రావల్సిన అవసరం ఉందని పలువురు భక్తులు కోరుతున్నారు. గతంలో ఈ కళ్యాణ మండపంలో 14 వరకు వివాహాలు నిర్వహించారని అర్ధాంతరంగా కళ్యాణ మండపం నిలుపుదల చేయడంవలన భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

# పీయూసీ కమిటీ చైర్మన్ 'కూన'క శుభాకాంక్షలు



ఆముదాలవలస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ కమిటీ (పీయూసీ) చైర్మన్‌గా ఆముదాల వలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎంపిక కావడం పట్ల పలువురు టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న రవికుమార్‌కు ఇటువంటి బాధ్యతను అప్పగించడం వలన ఎంతో బాధ్యతతో పని చేస్తారని తెలియజేశారు. పీయూసీ చైర్మన్‌గా రవికమార్‌ను ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం, ఛానల్ చైర్మన్ సనపల ఢిల్లేశ్వరరావు, జనసేన మండల నాయకులు వీరగొట్టు బాల మురళి, తదితరులు రవికుమార్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ బాధ్యతను అప్పగించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం నారా చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# అన్నప్రసాదం వితరణ



ఆముదాలవలస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

పూజారిపేటలో శనివారం ప్రసాద వితరణ కార్యక్రమం కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం పిఎన్ కాలనీలో నివాసం ఉంటున్న దుంపల జగదీష్, స్వప్న దంపతులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. వృద్ధులకు, పేదలకు, వికలాంగులకు అన్నప్రసాద వితరణతో పాటు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను), పూజారిపేట యువత పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన

సీతంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

హెల్మెట్ వాడకంపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగిందని స్థానిక ఎస్సై అమ్మన్నరావు శనివారం తెలిపారు. ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ సమీపంలో వాహనదారులతో ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్ వాడడంవలన ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సంకల్పం కార్యక్రమం విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుందని, గంజాయి రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఏఎస్సై సంజీవ్, కృష్ణమూర్తి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన

జలుమూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్ర మంపై అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. శ్రీకాంత్ ఆదేశాల మేరకు డాక్టర్ చల్ల వంశీకృష్ణ ఆధ్వర్యంలో జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ఉద్దేశించి ఎఎన్ఎంలు, ఎంఎల్‌పిఎస్, ఆశాలు, సూపర్‌వైజర్లుతో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశం ఉద్దేశించి ఈ నెల 10న ఆల్బెండజోల్ 400మిల్లీ గ్రాముల మాత్రలు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు అన్నీ అంగన్వాడీ సెంటర్‌లలో ఉచితంగా ఇవ్వబడతాయి. 1-2 వయసు పిల్లలకు 1/2 మాత్ర ఆల్బెండజోల్, 2-19 వయసు పిల్లలకు 1 మాత్ర ఆల్బెండజోల్ 400 ఎంజీ ఇవ్వడం జరుగును హాజరు కాని పిల్లలకు మరల ఫిబ్రవరి 17న ఇవ్వబడును.

**ప్రత్యక్ష ప్రయోజనాలు..**

రక్తహీనతను నివారించును. పోషకాల గ్రహీతను మెరుగుపర్చును. శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడును.

**నులిపురుగుల సంక్రమణ నివారణకు సూత్రాలు..**

గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలి. ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగవలెను. ఆహారంపై మూతలు ఉంచవలెను. కూరగాయలు, పండ్లను శుభ్రమైన నీటితో కడగాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచవలెను. ఆరుబయట మలవిసర్జన చేయరాదు. ఏదైనా తినకముందు, తిన్న తర్వాత మరుగు దొడ్లను వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రపర్చుకోవలెను.



మండలంలో జాడుపూడి గ్రామ పంచాయతీ పరిధిలో గల బసవపుట్టుగ గ్రామంలో 'పల్లెపండుగ' కార్యక్రమం ద్వారా ఎంజిఎన్ఆర్‌జీఎస్ నిధులు సుమారు 5.40లక్షలతో నిర్మితమవుతున్న సీసీ రోడ్డు పనులను ఎంపీడీఓ తిరుమలరావు శనివారం పరిశీలించారు. (ప్రభాతవార్త-కంచిలి)

# అక్రమంగా మద్యం అమ్ముతున్న ముగ్గురి అరెస్ట్



రాజాం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా రాజాం మండలం పొగిరి గ్రామంలో రాజాం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీమ్ అక్రమంగా మద్యం అమ్మకాల ను నిరోధించే కార్యక్రమంలో భాగంగా దాడులు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 31 మద్యం సీసాలు సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడమైంది. ఈ సందర్భంగా సీఐ జైభీమ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా గాని అక్రమంగా మద్యం అమ్మకాలు చేసినా, గ్రామాల్లో గొలుసు దుకాణాల నిర్వహణకు వేలం పాటలు నిర్వహిస్తున్నా అటువంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ వాటిని నిర్వహిస్తున్నట్లయితే ఎక్సైజ్ సిబ్బందికి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరడమైంది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్ ఎస్సై మన్యాలు సిబ్బంది పాల్గొన్నారు.

# జీడిపప్పు ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

పాలకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



పాలకొండ మండలంలోని సిరికొండ సమీపంలో జీడిపప్పు ఫ్యాక్టరీ నిర్మాణానికి శనివారం పాలకొండ నగర పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లా కొండలరావు భూమిపూజ నిర్వహించి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ పాలకొండ పరిసర ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి తద్వారా జీవనోపాధి ఏర్పాటు చేసేందుకు ఈ ప్రాంతంలో జీడిపప్పు ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీని ఆధునిక పరిజ్ఞానంతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా ఎటువంటి కాలుష్యం లేకుండా నాణ్యమైన జీడిపప్పును నెలకొల్పడం జరుగుతుందన్నారు. బంకుపల్లి చిట్టిబాబు పూజలు నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రాణాయామం, ధ్యానసాధనతో ఆరోగ్యం



పాలకొండ, పిబ్రవరి 8 ప్రభాతవార్త

ప్రాణాయామం, ధ్యానసాధనతో సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని జనార్ధనరావు మాస్టారు తెలిపారు. ఆయన శనివారం జనసాధనతో కలిగే ఆరోగ్య సూత్రాలను వివరించారు ఔషదం లేని జీవితం కావాలనుకుంటే త్వరగా నిద్రపోవడం, త్వరగా మేల్కొనడం పెద్ద ఔషదమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం, సాయంత్రం కొంత వరకు నడవలిసన అవసరం ఉందన్నారు. ఉపవాసం అన్ని వ్యాధులకు ఔషధం అన్నారు. ప్రతి ఒక్కరూ కొన్ని నియమాలను పాటిస్తే చాలు సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చారు.

# సౌత్ ఈస్ట్‌కోస్ట్ జోన్‌లో ఇచ్ఛాపురం కలపాలి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సౌత్ ఈస్ట్‌కోస్ట్ జోన్‌లో ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌ను కలపాలని బిజెపి జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ జి.సాయికామేష్ కోరారు. విశాఖ పట్నం డివిజన్ ఏర్పాటు చేసి పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న స్టేషన్‌లను ఈస్ట్‌కోస్ట్‌లో ఉంచడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. రాష్ట్రమంతా ఒకే జోన్ పరిధిలో ఉండాలంటే ఇచ్ఛాపురం వరకు చేర్చడం వల్ల ఉద్యోగ అవకాశాలు, పదోన్నతులు, మౌళిక వసతులు మెరుగుపడతాయని అన్నారు. విశాఖ జోన్లఓ విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

# అప్పలనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన నేతలు



సంతకవిటి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ మాజీ చైర్మన్ కోళ్ల అప్పల నాయుడు తండ్రి కోళ్ల సూర్యనారాయణ ఇటీవల మరణించారు. శనివారం మండలం మామిడిపల్లి గ్రామంలో కోళ్ల సూర్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కోళ్ల అప్పలనాయుడును పరామర్శించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలిండియా తూర్పు కాపు చైర్మన్ పిసిని చంద్రశేఖర్. ఆయనతో పాటు రాజాం నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు గొర్లు గోవిందరావు, కెల్ల సూర్యనారాయణ, గుమ్మడి శాంతారావు, సంతకవిటి మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనావాస్, బండారు రామకృష్ణ ఉన్నారు.

# చెట్లతాండ్రలో ఘనంగా భీష్మ ఏకాదశి పండగ

## అరటి గెలలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు

సంతబొమ్మాళి, పిబ్రవరి 8 ప్రభాతవార్త





భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని చెట్లతాండ్ర గ్రామంలో అరటి గెలలు పండగ శనివారం ఘనంగా జరిగింది. శ్రీపరవస్తు అయ్యావారు ఆలయం (లక్ష్మీనరసింహస్వామి) వద్ద అరటి గెలలు పండగ రెండు రోజులు పాటు జరుగుతుంది. ఏటా భక్తులు అయ్యవారికి అరటి గెలలు కట్టి వారిమొక్కులు తీర్చుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. వేకువ జాము నుంచే అయ్యవారికి పూజలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ఆలయం చుట్టూ కర్రలతో పందిరి వేసి భక్తులు తెచ్చే అరటి గెలలు ఆ పందిరికి వేలాడదీస్తారు. ఈ ఉత్సవాలకు మండలం నలు మూలల నుంచి కాకుండా టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, పలాస, నరసన్నపేట, పాతపట్నం, శ్రీకాకుళం తదితర మండలాలకు చెందిన లక్షలాది మంది భక్తులు తరలి వచ్చి వారి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఒడిశా రాష్ట్రం నుంచి కూడా భక్తులు ఈ ఉత్సవాలక తరలి రావడం విశేషం. ఈ ఉత్సవాలకు టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి, టెక్కలి, కోటబొమ్మాళి జడ్జిలు జె.శ్రీనివాసరావు, బిఎంఆర్ ప్రసన్నలతలు వచ్చి పరవస్తు అయ్యవారును దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. అయితే సింహద్వారం వద్ద పక్కన ఏర్పాటు చేసిన అరటి గెలలు పందిరి మధ్య కుప్పకూలిపోయి అపశ్రుతి నెలకొంది. అయితే ఆ సమయంలో పందిరి కింద ఎవరు లేకపోవంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఈ పందిరి కూలిపోవడంతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఊరు చుట్టూ తిరిగి ఆలయంలోకి వెళ్లేలా బారికేడ్ ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఈ ఉత్సవాలకు ఈసారి ఎక్కువ మంది పోలీసులు రావడం కొంత మంది పోలీసులు ఓవర్ యాక్షన్ చేయడంతో భక్తులు, గ్రామస్తులు, కమిటీ సభ్యులు సైతం ఇబ్బందులు పడ్డారు. గతంలో కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తే ఈసారి అందుకు భిన్నంగా జరిగాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మహాఅన్నసమారాధన కార్యక్రమం విజయవంతం అయ్యింది. రాత్రి వేళల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీకాకుళం వార్త



# అలరిస్తోన్న తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు

## ఉత్సాహాన్ని నింపుతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేస్తోన్న పట్టణవాసులు




ఆముదాలవలస, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ఆముదాలవలస పట్టణంలో శ్రీపాలపోలమ్మ తల్లి ఆలయం ఆవరనలో రంగస్థలం కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. పోటీల్లో భాగంగా రెండో రోజు శనివారం స్వేచ్ఛ, పక్కింటి మొగుడు, చిగురు మేఘం నాటికలు ఎంతో ఆకట్టుకున్నాయి. కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఇటువంటి పోటీలను నిర్వహించడం వలన ఆముదాలవలస పట్టణం అంతా సందడి వాతావరణం నెలకొంది. ఇతర ప్రాంతాలకు చెందిన కళాకారులు సైతం ఈ పోటీల్లో పాల్గొనడంతో ఎంతో ఆనందంగా ఉందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కలల అంతరించిపోతున్న తరుణంలో ఇటువంటి పోటీలను నిర్వహించడం వలన ఎంతో ఆలోచింపజేస్తున్నాయని చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి పోటీలను నిర్వహించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్, పేడాడ ప్రతాప్, సనపల అన్నాజీరావు, సంజీవరావు, జనార్ధనరావు, వెంకటరమణ, పాపారావు, రాములు, శ్యామలరావు, నిర్వాహక కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్లాంట్‌పై అపోహాలు వద్దు

## తప్పదారి పట్టించే వారికి తిప్పికొట్టండి -ప్రజల రుణం తీర్చుకునేందుకు ఈ ప్రయత్నం -రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణనాయుడు



బూర్జ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు అన్యాయం జరుగుతుందనే అపోహాలు నమ్మవద్దని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణయాఉడు అన్నారు. శనివారం పెద్దపేట గ్రామంలో ఉన్న ఆయన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ఆముదాలవలస నియోజకవర్గం బూర్జ, సరుబుజ్జిలి మండలాల మధ్య కొండ ప్రాంతంలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో తెలుగుదేశం పార్టీ ముందుకు వస్తే వాటిని అడ్డుకునేందుకు అనేక మంది రాజకీయ నాయకులు అవగాహన లేని వ్యక్తుల కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని అటువంటి వారి మాటలను చేష్టను, ప్రయత్నాలను తిప్పి కొట్టాలని ఆయన స్పష్టం చేశారు. కొన్ని దశాబ్దాల కాలంగా శ్రీకాకుళం జిల్లా వెనుకబడి ఉందని చెప్పడమే తప్ప మన జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని ఆలోచన ఏఒక్కరికి రాలేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ముఖ్యంగా ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేయాలనే తపనతో ఉన్నారన్నారు. 2014-19 మధ్య అప్పటి ఎమ్మెల్యే కూన రవికుమార్ రోడ్లు, కాలువలు, తాగునీరు, సాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆముదాలవలస నియోజకవర్గాన్ని అందంగా తీర్చిదిద్దినప్పటికీ ప్రజలు వైఎస్సార్ పార్టీకి పట్టం కట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రజలకు నరకం చేపించారన్నారు. 30 వేల కోట్ల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేయవలిసన విద్యుత్ ప్లాంట్‌ను వ్యతిరేకించినట్లయితే శ్రీకాకుళం జిల్లా ప్రజలు దుర్భరమైన జీవితాన్ని అనుభవించాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితి రాకుండా ప్రజలు చైతన్యంతో వెనుకబాటును తరిమి కొట్టాలన్నారు. ఆముదాలవలస నియోజకవర్గానికి ఇది సువర్ణ అవకాశమన్నారు. ఈ పవర్‌ప్లాంట్ ఏర్పాటు అయినట్లయితే అనుబంధంగా సిమెంట్ ఫ్యాక్టరీ ఆటోమొబైల్ వంటి కర్మాగారాలు కూడా ఏర్పాటు అవుతాయన్నారు. గిరిజనులంతా సహకరిస్తూ మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రామకృష్ణనాయుడు కోరారు. విద్యావంతులు ఆదివాసీ సంక్షేమ పెద్దలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# చెన్నైలో వలస కూలి మృతి

సంతబొమ్మాళి, పిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలం మర్రిపాడు పంచాయతీ శెలగపేట గ్రామానికి చెందిన తామాడ సింహాచలం (54) అనే వలస కూలి చెన్నైలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. జీవనోపాధి కోసం చెన్నై వెళ్లి పైప్ లైనింగ్ వర్క్‌ను కొంత కాలంగా చేస్తున్నారు. శనివారం పైపులైనింగ్ వర్క్ చేస్తుండగా మట్టి జారిపడి సింహాచలం మీద పడడంతో మట్టి కింద ఉండిపోయి అక్కడక్కడ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# ఉపాధి హామీ పనులు పరిశీలన

కంచిలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



కంచిలి మండలంలో జరిగిన ఉపాధిహామీ సామాజిక పనులను సామాజిక తనిఖీ బృందం పరిశీలన చేశారు. శనివారం కంచిలి మండలంలో జలంత్రకోట, బెల్లుపడ, అంపురం, కత్తివరం గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీల నుంచి వివరాలు సేకరించి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ ఎం. తిరుపతిరావు, డిఆర్‌పీ పి.సత్య నారాయణ, కె.రామ కృష్ణ, ఎం.అప్పారావు బృందాలు పాల్గొన్నాయి.

## ఘనంగా ఉరుసు మహోత్సవం



విజయనగరం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి

సూఫీ ఆధ్యాత్మిక చక్రవర్తి, హాజరత్ సయ్యద్ షహీన్ షా బాబా ఖాదర్ వలీ (ర.అ.) వారి 66వ సూఫీ సుగంధ సుమహోత్సవాలు శనివారం బాబామెట్ట దర్గా, దర్బార్ షరీఫ్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు శనివారం ఉదయం ఆరు గంటలకు పవిత్ర ఖురాన్ షరీఫ్ పఠనంతో ఉరుసు మహోత్సవాలు మొదలయ్యాయి. అనంతరం ఖాదర్ బాబా దర్బార్ నుంచి ఆయన ప్రియ శిష్యులు హాజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదర్ బాబా వారి సూఫీ ఆధా ్యత్మిక వారసులు చీమలపాడు దర్గా పీఠాధిపతి మహ్మద్ ఖ్వాజా మొహియుద్దీన్ షా తాజ్ ఖాదరి, విజయనగరం సూఫీ దర్గా, దర్బార్ షరీఫ్ ముతావలి డాక్టర్ మహ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి నేతృత్వంలో అశేషంగా తరలివచ్చిన బాబా భక్తులు, ప్రేమికులతో కలిసి ఫకీర్ మేళా, డప్పు వాయిద్యాలతో మెట్టపై ఉన్న ఖాదర్ బాబా దర్గాకు ఊరేగింపుగా వెళ్ళి బాబా దివ్య సమాధికి సుగంధ పరిమళ ద్రవ్యాలను, పూలు, గజమాలలతో చాదర్ సమర్పించారు. విశ్వ శాంతి కోసం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం దర్బార్‌లో ఏర్పాటు చేసిన భారీ లంగర్ ఖానాలో దివ్య అన్న సమారాధనను ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదం అందించారు. విజయనగరం సూఫీ దర్గా, దర్బార్ షరీఫ్ ముతావలి డాక్టర్ మహ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి మాట్లాడుతూ సోమవారం చాదర్ సమర్పణ, దస్తార్ బందీ, భకు ్తలకు తబరుక్ ప్రసాదాల పంపిణీ, సలామ్ ఖుల్ షరీఫ్ తదితర కార్యక్రమాలతో ఉరుసు మహోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

## రికార్డులతో జిల్లాకు గుర్తింపు : జడ్పీచైర్మన్

చీపురుపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



పట్టణంలో శ్రీనివాసజూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఏడిఎన్ఎస్‌వి ప్రసాద్ వివిధ స్థాయిలలో రికార్డులను సాధించి జిల్లాకి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 177 దేశాలు విడుదల చేసిన రెడ్‌క్రాస్ స్టాంపులు సహకరించి నందుకు గాను ప్రసాద్ మాస్టారికి కెసిఆర్ బుక్ ఆఫ్ రికార్డు లభించడం అభినందనీయమన్నారు. రికార్డు గ్రహీత ప్రసాద్ మాస్టార్‌కు జడ్పీ చైర్మన్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గతంలో కూడా వివిధ విభాగాలలో ప్రత్యేకతను కనబరుస్తూ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం అభినందనీయమన్నారు. ప్రసాద్ మాస్టర్ కృషి వల్ల పదికి పైగా రికార్డులను అవార్డులను సాదించారని జడ్పీ చైర్మన్ ప్రసాద్ మాస్టార్‌ని అభినందించారు.

## ప్రశాంతంగా నవోదయ 9,11వ తరగతి ప్రవేశ పరీక్షలు



శృంగవరపుకోట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండలంలోని కిల్తంపాలెం నవోదయలో 9,11వ తరగతికి సంబందించి ఖాళీలను భర్తీ చేసేందుకు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తొమ్మిదోతరగతికి సంబందించి ఎస్.కోటలో నిర్వహించిన నాలుగు కేంద్రాల్లో 1021 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 684 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే 11వ తరగతికి సంబందించిన మండంలోని కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో నిర్వహించిన పరీక్షకు 565 మంది విద్యార్థులు హాజరు కావాల్సిన ఉండగా 317 మంది విద్యార్థులు హాజరయ్యారు. అటు ఎస్.కోటలో తొమి ్మదో తరగతి ఇటు కిల్తంపాలెంలో 11వ తరగతికి సంబందించి నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ఎటువంటి అవంతరాలు లేకుండా ప్రశాంతంగా జరిగాయని కిల్తంపాలెం నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలిపారు.

## కల్లెంపూడిలో వైభవంగా పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

లక్కవరపుకోట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలోని కల్లెంపూడి గ్రామంలో శనివారం రామభక్త హనుమాన్ జి సేవా మండలి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట పండితుల వేద మంత్రా నడుమ ప్రత్యేక పూజలు హోమాలతో వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనగా బారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఆధునిక టెక్నాలజీని ఉపయోగించాలి : వెంకయ్యనాయుడు



కొత్తవలస, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టుని, నూతనంగా నిర్మించిన డాక్టర్ విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ హాస్పటల్ భవనాన్ని సందర్శించడానికి ఫార్మర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఎం.వెంకయ్య నాయుడు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీని ఎంతవరకు ఉపయోగించాలో అంతవరకు మాత్రమే ఉపయోగించమని పిల్లలు యువత మొబైల్ ఫోన్స్ అలవాటుకు దూరంగా ఉండటం మంచిదన్నారు. ట్రస్టు చైర్మన్ చేస్తున్న సేవలను చూసి చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 35 మందికి పైగా కృత్రిమ అవయవాలను పంపిణీ చేశారు. వంద మంది వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ రావర్తి జగదీష్‌కుమార్, వైస్ చైర్మన్ డాక్టర్ ప్రభుద్, విఐఎంఎస్ హాస్పటల్ మెంబర్ రత్నాకర్ ట్రస్టు బృందం, యంగ్ ఇండియన్స్ బృందం, యువరాజ్ సింగ్ కేర్ ట్రస్టు బృందం పాల్గొన్నారు.

## దీనస్థితిలో సాలూరు మోటార్ లారీ పరిశ్రమ

సాలూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



రాష్ట్రంలో విజయవాడ తరువాత సాలూరు మోటారు లారీ పరిశ్రమ అతి పెద్దదిగా అలాగే వందలాది మంది లారీ యజమానులతో వేలాది కార్మికులతో ఉన్నత దిశగా పయనించేదని నేడు దీనస్థితిలోకి ఈ పరిశ్రమ వెళ్లి పోయిందని లారీ ఓనర్ గుళ్ల మజ్జి లక్ష్మణరావు ఆవేదన చెందారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ లారీ మోటారు పరిశ్రమపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులు, డీజిల్ ధరలు, రోడ్డు ట్యాక్స్,గ్రీన్ ట్యాక్స్ అలాగే స్పేర్ పార్ట్ ధరలు విపరీతంగా పెంచాయన్నారు. దీంతో లారీ యజమానులు ఆయన వేము ఆస్తులను ఊబిలోకి కూరుకుపోయామన్నారు. అంతేకాకుండా మన రాష్ట్రం కంటే ఇతర రాష్ట్రాల్లో డీజిల్ అలాగే గ్రీన్ ట్యాక్సులు తక్కువ ఉంటాయని స్పష్టం చేశారు. దీంతో లారీ ఓనర్స్ దారిద్ర్యం అనిపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మా ఆవేదన అర్థం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. అలాగే యజమానులకు ప్రభుత్వాలు ఆదుకోవాలని రాష్ట్ర రిపబ్లిక్ ఇన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు కోరారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

పాచిపెంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మద్యానికి బానిసై కుటుంబ సభ్యులను పట్టించుకోక పోవడంతో మద్యం సేవించవద్దని భార్య మందలించిందని కోపంతో పురుగు మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం మండలంలోని కర్రివలస గ్రామానికి చెందిన డి. శంకరరావు కొద్ది నెలలుగా మద్యం సేవిస్తూ ఇంట్లో డబ్బులు తరుచూ ఖర్చు పెట్టడంతో భార్య మందలించిందని ఇంటి దగ్గర చెప్పకుండ పొలానికి వెళ్లి పోయి పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలో పడి ఉండటంతో ఇతరుల గమనించి కుటుంబ సభ్యుల శంకరరావు (35) సాలూరు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు. శంకరరావు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య కోసం ఉమ్మడి జిల్లా విజయనగరం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా శనివారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులు విలేకర్లకు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ఎ.ఎస్.ఐ బి.మునలినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి తెలిపారు.

## అభివృద్ధికి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు

దత్తిరాజేరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తరువాత బిజెపి ఘన విజయం సాధించడం అభినందనీయమని గజపతినగరం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ వార్తా ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ అభివృద్ధి అనేది డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల సాధ్యమని ప్రచారం చేసిన ప్రధాని మోదీ పట్ల ఢిల్లీ ప్రజానీకం విశ్వసనీయత చూపి పెద్దఎత్తున బిజెపికి అధికారం కట్టబెట్టిన ఢిల్లీ ప్రజలకు రుణపడి ఉంటామని తెలియజేశారు. సామాన్యుడు పార్టీని స్థాపించిన కేజ్రీవాల్ తన ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం అవినీతి ఆరోపణలు యమునా నది కాలుష్యం దీనికి కేజ్రీవాల్ కారణమని ప్రచారాన్ని పెద్దఎత్తున ఢిల్లీ ప్రజలు నమ్మి ఆప్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారన్నారు. ఉత్తరాంధ్రలో టీచర్స్ ఎమ్మెల్సీ కోడ్ ఉన్నందువల్ల ఎటువంటి విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించరాదని బిజెపి నాయకులకు తెలియజేశారు.

## ఉపాధి హామీ పథకం పనులపై వేతనదారులకు అవగాహన



గరుగుబిల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు ఉపాధి హామీ పథకం పనులపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఎం.పి.ఎన్.ఆర్.ఇజి ఎస్టేట్ కౌన్సిల్ మెంబర్ అల్లు లావణ్య కుమార్ అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి, సంతోషపురం, గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబందించిన సమస్యలను ఎంజిఎస్ఆర్ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ లావణ్యకమార్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టేట్‌కౌన్సిల్ మెంబర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు తెలియజేసిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర పంచాయతీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. త్వరలోనే జరగబోయే కౌన్సిల్ సమావేశంలో వేతనదారులు తెలియజేసని సమస్యలపై చరి ంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

## గిరిజనులతో ఒకరోజు : కలెక్టర్

మక్కువ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



సంస్కృతి, సంప్రదాయాలు పట్ల అభివృద్ధి గల జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ గిరిజనులతో ఒకరోజు గిరిప వారి జీవన విధానాన్ని, సంస్కృతి, సాంప్రదాయాలను తెలుసుకోవాలని అనుకున్నారు. ఇందులో భాగంగా శనివారం శెలవు రోజు కావడంతో మక్కువ మండలంలోని మారుమూ లొద్ద ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ గిరిజనులతో మమేకమై వారి జీవన శైలిని పరిశీలించారు. ముఖాముఖి మాట్లాడారు. వారి సాంప్రదాయక వస్త్రధారణ, వస్తు ధారణపై తెలుసుకున్నారు. తీసుకునే ఆహారం విధానాలను పరిశీలించారు. గిరిజనులు పండించే పంటలు వాటిని వినియోగించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. సంతల్లో ఎక్కువగా విక్రయించే తద్వారా వచ్చే ఆదాయం కొద్దిపాటి పంట ద్వారా జీవనం గడుస్తుందని వారు వివరించారు. దీనికి మార్కెటింగ్ వంటి సదుపాయాలు కల్పించడం వలన మరింత విలువ ఆధారితతో అధిక ఆదాయం వచ్చే అవకాశాఉ ఉంటాయని జిల్లా కలెక్టర్ వివరించారు. అందుకు అవసరమగు ఏర్పాట్లకు చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. లొద్ద ప్రాంతంలో వాటర్ ఫాల్స్ ఎంతో రమణీయంగా ఉందని, ఎక్కువ మంది పర్యాటకులు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. పర్యాటకులు ఎక్కువ మంది లొద్ద జలపాతాన్ని పర్యటించడం ద్వారా చిన్నపాటి వ్యాపార కార్యకలాపాలు జరిగి ఆదాయ మార్గాలు పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రయాణించారు.

## ఘనంగా దేవుడు బాబు యాత్ర

రామభద్రపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



కొండకెంగువ గ్రామంలో శనివారం బీష్మఏకాదశి సందర్భంగా దేవుడుబాబు యాత్ర ఘనంగా జరిగింది. ఉదయం నుంచి చుట్టు పక్క ప్రాంతాల భక్తులు ధ్వజస్తంభం వద్ద దేవుడి బాబు విగ్రహం వద్ద ప్రత్యేక పూజుల నిర్వహించారు. అలాగే బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు దేవుని బాబుని దర్శించుకుని యాభై వేలు రూపాయలు సమర్పించారు. చిట్టి రమణరావు డాక్టర్ ఆధ్వర్యంలో యూత్ ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంకు క్యాంప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషమన్నారు. తప్పెదు గుళ్లు, కోలాటం మందుగుండు సామాగ్రితో ఊరేగింపు జరిపారు. యాత్రకు వచ్చే భక్తులకు అననదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ కంచుపల్లి సుజాత భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వెలమల ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పారాది సర్పంచ్ అల్లాడ బాస్కరరావు, కోట సిర్లాం సర్పంచ్ ప్రతినిధి టి. శ్రీనివాసరావు, కొండ కెంగువ సర్పంచ్ ప్రతినిధి కంచుపల్లి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ సిరిపురపు శ్రీనివాస్, రెడ్డి సత్యంనాయుడు, పలు గ్రామాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తరలింపుపై ఆర్డీవోకి ఫిర్యాదు చేసిన కోనూరు దళితులు

గరివిడి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలోని కోనూరు గ్రామ దళితులు తాము సాగు చేసుకుంటున్న వ్యవసాయ సాగు భూముల్లో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ఆ గ్రామ దళిత రైతులు చీపురుపల్లి ఆర్డీవోకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రతులను పాత్రికేయులకు వారు అందించారు. గత నలభై ఏళ్ళుగా ప్రభుత్వం ఇచ్చిన భూమిలో మామిడి, కొబ్బరి పంటలను పండించుకుని బతుకుతున్నామని వారు పేర్కొన్నారు. అయితే గ్రామ మాజీ సర్పంచ్, కొందరు వ్యక్తులు బలవంతంగా వాహనాలతో చెట్లు నరికివేసి ఇసుక తరలిస్తున్నారని వారు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆర్డీవో కార్యాలయం సిబ్బందికి అం దించామని ఫిర్యాదు దారులు పేర్కొన్నారు. ఆర్డీవోకి ఫిర్యాదు చేసిన వారిలో మజ్జి సీతమ్మ, బి. అప్పారావు, కొంద్రు ఎల్లారి, మజ్జి రమణ ఉన్నారు. కాగా ఆర్డీవో జి.సత్యవాణికి వివరణ కోరగా తన దృష్టిసి సమస్య రాలేదని వాస్తవమైతే రెవెన్యూ అధికారులు ద్వారా దర్యాప్తు చేయిస్తామని ఆమె స్పష్టం చేశారు.

## బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు : సిఐ

గజపతినగరం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్ట్‌షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ జనార్ధనరావు హెచ్చరించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ అక్రమ మద్యం, బెల్ట్ షాప్ నిర్వాహకులపై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. గత అక్టోబర్ నెల ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 47 మంది బెల్ట్‌షాపు నిర్వాహకులను అరెస్టు చేసి, వారిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో 102.6 లీటర్ల మద్యంను సీజ్ చేశామన్నారు. ఇందుకు సంబం దించి 37 మందిని సంబందిత తహశీల్దార్ల వద్ద హాజరు పరచి బైండ్ ఓవర్ కేసులు నమోదు చేశామన్నారు.

### బొండపల్లిలో...

మండలంలోని అయ్యన్న ఆగ్రహారం గ్రామంలో నిర్వహించిన దాడుల్లో తొమ్మిది మద్యం సీసాలతో బుత్తల లక్ష్మి అనే మహిళను అరెస్టు చేసినట్లు సిఐ జనార్ధన్‌రావు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్.ఐ పి.నరేంద్రకుమార్, ఎస్.కొండలరావు, హెచ్‌సిలు మహమ్మద్ జె.బాషా, సి.హెచ్.లోకాబిరామ్ పాల్గొన్నారు.

## పోర్ట్‌సిటీ పాఠశాలలో అంబరాన్ని తాకిన వార్షికోత్సవ వేడుకలు

విజయనగరం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త




పోర్ట్ సిటీ పాఠశాలలో 13వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ వార్షికోత్సవంలో ప్రారంభమైన శనివారం వంద మంది విద్యార్థులు నృత్యాలు, నాటికలు, యోగ, పిరమిడ్స్, త్వైకాండో, కోలాటం తదితర అంశాల్లో తమ ప్రతిభను కనబరిచి ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించే నృత్యాలతో పాటు మన దేశంలో గల కొన్ని రాష్ట్రాల వేషధారణ సాంస్కృతి సంప్రదాయాలకు సంబందించిన నృత్యాలు ప్రదర్శించారు. వివిధ దేశాల వేషధారణ, వారి యొక్క సాంస్కృతిక సంప్రదాయాలు తెలియజేసే విధంగా విద్యార్థులు ప్రదర్శించడాన్ని చూసి అందరూ ఆకర్షితులయ్యారు. ఈ వార్షికోవాత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పోర్ట్‌సిటీ పాఠశాల చైర్మన్ కె.ఎ.పి రాజు మాట్లాడుతూ నృత్యాలు నాటకాలు చూస్తున్నంత సేపు ప్రపంచమంతా ఒక్కసారి తిరిగి వచ్చినట్లు అనిపించే విధంగా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారని తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలియజేసేలా విద్యార్థులు నాటకాలు ప్రదర్శన ద్వారా చూపించారని విద్యార్థులను కొనియాడారు. 2023-24 సంవత్సరానికి గాను ఎకడమిక్ టాపర్స్ సెక్షన్ ప్రకారం ఎక్కువ మార్కులు సాదించిన వారికి శాతశాతం హాజరు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్‌చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు ఈ వార్షికోత్సవం విజయవంతం కావడానికి శిక్షణ ఇచ్చి కృషి చేసిన పాఠశాల సిబ్బందికి ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రశంసలు తెలియజేశారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## డీ-వార్మింగ్ కార్యక్రమానికి అంతా సిద్ధం

పార్వతీపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని (డీవార్మింగ్‌డే) పక్కగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.బాస్కరరావు సూచించారు. వైద్యాధికారులు, హెల్త్ సూపర్‌వైజర్స్‌కు శనివారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆయన పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించున్న డీవార్మింగ్ కార్యాక్రమంలో ఒక సంవత్సరంన ఉంచి 19 సంవత్సరాల పిల్లలు, విద్యార్థులకు అబ్బెండలోజ్ మాత్రలు వేయించాలని ముందుస్తుగా సిద్ధం చేసిన ప్రణాళిక ప్రణాలిక ప్రకారం అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మద్యాహ్నం భోజనం తరువాత అల్బెండోజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్ర బాగా నమిలి మింగేలా జాగ్రత్త పడాలన్నారు. కేంద్రాల్లో స్వచ్ఛమైన తాగునీరు సిద్ధం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ ఏంద్రంలో పిల్లలకు వయస్సు బట్టి నిర్దేశించిన మోతారు ప్రకారం వేయాలని, ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ నెల 17న మాప్‌ఆప్ కార్యక్రమంలో పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే అన్ని కేంద్రాలకు అలె ్బండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని, సంబందిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. డిఐఒ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ ఒ పోగ్రాం అధికారులు డాక్టర్ టి.జగన్మోహనరావు, డా.పి.ఎల్.రఘుకుమార్, డాక్టర్ ఎం.వినోద్, డాక్టర్ శ్రీధర్, డిఎస్ఒ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్‌లీగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, పిబ్రవరి 8ప్రభాతవార్త

బొబ్బిలిరాజాకళాశాలలో నిర్వహింస్తున్న ప్రీమియర్‌లీగ్ క్రికెట్‌టోర్నమెంట్‌తో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకెరంగారావు చేతులు మీదుగా టాస్‌వేసి ఆయనే బ్యాంటింగ్ చేసి ఆటను ప్రారంబించారు. తూముల కార్తీక్ బౌలింగ్‌చేయడంతో బేబినాయన బౌరీషాట్‌కొట్టి క్రీడాకారులను ఆనందింపజేసారు. వైజాగ్ ఎవిఎన్ కళాశాల, గరివిడి వాసుకళాశాల క్రీడాకారులు మొదట టీమ్ ఆటప్రారంభించారు. ఈ కార్యక్రమంకు టీడిపి సీనియర్‌లీడర్ బొత్సఅబ్బలు (అప్పారావు)చింతా శారధ,రాయపురెడ్డిరాము, ఎవిఎన్ కాలేజి 17 ఓవర్లుకే 89వికెట్లు చేసి అల్‌ఆవుట్ అయ్యారు. గరివిడి 90పరుగులు లక్ష్యంతో బరిలోకిదిగి విజయం సాదించారు.ఈకార్యక్రమానికి పాలూరు గణేష్,బొత్ససందీప్, పి.రమేస్, రమేష్‌ల సహాయ సహకారాలతో ముందుకు నడిపంచారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్ధిదవ నుంచే క్రీడా పోటీలలో పాల్గొనడం వ్యక్తులలో సమరస్యదోరణి ఏర్పడుతుందని అన్నారు. గెలుపు ఓటమిలు మీరు సరదాగా తీసుకొవాలని పిలుపునిచ్చారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణోత్సం.. తిలకించి పులకించిన భక్తజనం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో శనివారం రాత్రి సీతారాముల తిరుక్కళ్యాణ మహోత్సవం కన్నులపండుగగా జరిగింది. దేవస్థానం ఆవరణలో పూలు, విద్యుత్ కాంతుల మద్య అందంగా అలంకరించిన కళ్యాణ వేదికపై సీతారామ లక్ష్మణులను వేంచేపు చేసి అర్చక స్వాములు సీతారాముల కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. విశ్వక్షేణ పూజతో ఈ కళ్యాణోత్సవం ప్రారంభమయింది. కళ్యాణోత్సవం తిలకించేందుకు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వందలాది మందిభక్తులు దేవస్థానానికి చేరుకున్నారు. కళ్యాణోత్సవం శనివారం అర్ధరాత్రి రెండున్నర గంటల వరకు సాగింది. కళ్యాణోత్సవానికి ముందు నవ వధూవరులను వేర్వేరుగా ఊరేగింపు చేసే ఎదురు సన్నాహ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం సీతారామలక్ష్మణులను అశ్వ,గరుడ, హంస వాహనాలపై రామతీర్థం ప్రధాన వీధుల్లో ఊరేగింపు సాంప్రదాయాలను పాటించారు. ఈ కార్యక్రమంలో భక్తులుకూడా ఊరేగింపులో పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందించారు. ఊరేగింపు అనంతరం సీతారామలక్ష్మణులను సుందరంగా తీర్చిదిద్దిన కళ్యాణమండపంపై వేంచేపు చేసి కళ్యాణోత్సవ ఘట్టాలను ప్రారంభించారు. కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చక స్వాములు ఖండవిల్లి సాయి రామాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కిరణ ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్, రామ్‌గోపాల్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని ఆద్యంతం దేవస్తానం కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లుచేశారు. వరుడు శ్రీరామచంద్రుడి ప్రతినిదులుగా ఆలయ దర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు తరపున దేవస్థానం అధికారులు పాల్గొని శ్రీరామచంద్రునికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే వధువు సీతమ్మ తరపున అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం పూసపాటిరేగ కు చెందిన ఏకుల రామారావు కుటుంబీకులు హాజరై వివాహ సామగ్రిని సమకూర్చారు. సమారు మూడు గంటల పాటు జరిగిన సీతారాముల కళ్యాణోత్సవాన్ని భక్తులు కనులార్పకుండా చూసి ఆనందించారు. కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులతో దేవస్థానం ఆవరణ కళ కళలాడింది. భక్తుల కోసం దేవస్థానం అధికారులు ఏరా ్పటుచేసిన టెంట్లు నిండాయి. మొత్తం ఘట్టాలలో సీతమ్మ తలపై శ్రీరామ చంద్రుడు జీలకర్ర బెల్లంపెట్టిన సన్నివేశం, తలంబ్రాలు చల్లుకున్న సన్నివేశం చూసి భక్తులు తరించారు. కళ్యాణోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ పర్యవేక్షణలో నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాలి : యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

నెల్లిమర్ల, పిబ్రవరి 8 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునే బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రుతోపాటు ఉపాధ్యాయులు తీసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం నెల్లిమర్ల మండలంలోని పర్యటించి యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జి.ఓ నం.117 పేరుతో గత ప్రభుత్వం పాఠశాల విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందని, ఈ ప్రభుత్వం మోడల్ స్కూల్స్, ఫౌండేషన్ స్కూల్స్‌పేరిట మారుస్తూ కొత్త విధానానికి తెర లేపే ప్రయత్నం చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. గతంలో 12.500 ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయని, వీటిలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం లేదని, ప్రస్తుతం మోడల్ స్కూల్స్ స్థాపిస్తామని చెప్పి దాని కోసం చేస్తున్న కసరత్తులో మరిన్ని ఎక్కువ పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మరే ప్రమాదంఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పిల్లల సంఖ్య ఎక్కువ ఉన్న చోట మోడల్ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చాలని, మిగిలిన పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని ఆయన సూచించారు. 12వ పిఆర్‌సి కమీషన్ చైర్మన్‌ను ప్రభుత్వం తక్షణమే నియమించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ఉద్యమాల ప్రజల పక్షాన నిలబడే పిడిఎఫ్ ఎంఎల్‌సిలలు బలపరిచిన కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని ఉపాధ్యాయులకు ఆయన విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.వి.రమణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కె.శ్రీనివాసరావు, జెఎవిఆర్‌కె ఈశ్వరరావు,జిల్లా కార్యదర్శిలు పతివాడ త్రినాధ్, మద్దిల రాజు, హరి మోహన్ పాల్గొన్నారు

## ప్రశాంతంగా ప్రజ్ఞ వికాసం పరీక్ష



కురుపాం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఎస్ఎఫ్, యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం కురుపాం మండలం కేంద్రంలో కిశోర్ చంద్రదేవ్ డిగ్రీ కళాశాలలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రజ్ఞ వికాసం పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.రాజు మాట్లాడుతూ కురుపాంలో నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు ఐదువందల మంది విద్యార్థులు పాల్గొని పరీక్ష రాశారన్నారు. ప్రతి సంవత్సరం కూడా పదోతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ముందు ప్రజ్ఞా వికాసం పరీక్ష నిర్వహించడం జరుగు తుందన్నారు. పరీక్ష రాయడం వల్ల విద్యార్థులు పబ్లిక్ పరీక్ష రాసి ముందు ఎటువంటి భయం ఆందోళన లేకుండా ప్రశాంతంగా రాస్తారని ఊహించిన దాని కంటే అధికంగా విద్యార్థులు వచ్చి పరీక్ష రాయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా మండల స్థాయలో పాల్గొన్న విద్యార్థులు అందరికీ పార్టిసిపేషన సర్టిఫికేట్ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్మంలో ఎస్ఎఫ్ఐ కురుపాం నియోజకవర్గ బాధ్యులు ఎం.శివ, ఎస్ఎస్ఐ మండల నాయకులు బి.విష్ణు, కె.నితిష్, కిశోర్‌చంద్రదేవ్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు జి.వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 'మజాకా'లో నటించడం అదృష్టం

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కిధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్ను, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అన్ను విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.


హీరోయిన్ అన్ను

**మీ పూర్తి పేరు అన్ను అంబానీ నా?** అంబానీ అనేది చాలా పాపులర్ సర్ నేమ్. అయితే నా ఇంటిపేరు అది కాదు. అసలు అంబానీ అనే పేరు నాకు ఎలా వచ్చిందో కూడా తెలీదు. నా వికీపీడియాలో కూడా అదే పేరు వుంది. అక్కడ ఎలా మార్చాలో కూడా తెలీదు. మీలాంటి వారు ఎవరైనా హెల్ప్ చేస్తే బావుంటుంది.(నవ్వుతూ) నా పేరు అన్ను. **రెండు, మూడు సినిమాల తర్వాత మళ్ళీ తెరపై కనిపించకపోవడానికి కారణం?** నేను 15 ఏళ్లకే ఇండస్ట్రీలో వచ్చేశాను. అప్పటికి అంత ఎమోషనల్ మెచ్యురిటీ లేదు. ఒకవేళ మన్మధుడు నా 25 ఏళ్ల వయసులో చేసి వుంటే సినిమాల్లోనే కొనసాగడానికి అలోచించేదాన్ని. అప్పటికి నా చదువు కూడా పూర్తి కాలేదు. లండన్ వెళ్ళిపోయాను. కాలేజ్ పూర్తి చేసి మాస్టర్స్ చేశాను. సైకాలజిస్ట్ అయ్యాను. సొంతగా క్లినిక్ పెట్టాను. 24 ఏళ్లకి పెళ్లి చేసుకున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. **మీ రీఎంట్రీ కోసం ఈ కథని సెలెక్ట్ చేసుకోవడానికి కారణం?** మజాకా లవ్లీ స్టోరీ. నాకు చాలా నచ్చింది. ప్రసన్న ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. నవ్వుతూనే వున్నాను. నా క్యారెక్టర్‌కు చాలా ఇంపార్టెన్స్ వుంది. చాలా హెవీ రోల్. 23 ఏళ్ల తర్వాత నేను మళ్ళీ తెరపై కనిపిస్తున్న ఈ సినిమా అందరిని అలరిస్తుందని, నా పెర్ఫార్మెన్స్‌ని అందరూ ఇష్టపడతారనే నమ్మకం వుంది. **20 ఏళ్ల తర్వాత మళ్ళీ సెట్స్ లోకి రావడం ఎలా అనిపించింది?** చాలా నెర్వస్ ఫీలయ్యాను. న్యూ కమ్మర్‌లానే అనిపించింది. అయితే టీంలో అందరూ ఎంతోసపోర్ట్ చేశారు. రెండురోజులు తర్వాత కుదురుకుంది.

# 'అఖండ:2' ఫైట్ షూటింగ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ ఆది పినిశెట్టి తన కెరీర్‌లో ఒక ఎక్సయిటింగ్ చాప్టర్‌ని మార్క్ చేస్తూ, ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రను పోషించబోతున్నారు. సరైనోడు సినిమాలో ఆదిని ఇంటెన్స్ పాత్రలో చూపించిన దర్శకుడు బోయపాటి శ్రీనుతో ఆయన కలిసి చేస్తున్న రెండవ సినిమా ఇది. అన్ని పాత్రలకు గొప్ప ప్రాముఖ్యత ఇవ్వడంలో పేరుపొందిన బోయపాటి, ఆది పాత్రను ఫెరోషియస్‌గా రూపొందించారు, ఇది తన కెరీర్‌లో మోస్ట్ ఇంపాక్ట్ పాత్రలలో ఒకటిగా నిలుస్తుంది. ఆది ఈ మూవీలో కొత్త లుక్ లో కనిపించనున్నారు. బాలకృష్ణ, ఆది మధ్య జరిగే ఫేస్ ఆఫ్ అభిమానులకు ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లింగ్ విజువల్ ఫీస్ట్ అందించబోతోంది. ప్రస్తుతం, ఈ సినిమా షూటింగ్ అన్నపూర్ణ 7 ఎకర్స్‌లో ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ నిర్మించిన గ్రాండ్ సెట్‌లో జరిగుతోంది, అక్కడ బ్రెత్ టేకింగ్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సీక్వెన్స్‌ను రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ పర్యవేక్షిస్తున్నారు. బాలకృష్ణ, ఆది పినిశెట్టి ఇద్దరూ ఈ యాక్షన్‌ప్యాక్డ్ షూట్‌లో పాల్గొంటున్నారు, వారి పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను తమ సీట్ల ఎడ్జ్ లో ఉంచుతాయి. ఈ సన్నివేశం సినిమా లోని మెయిన్ హైలైట్లలో ఒకటిగా ఉండనుంది. బాలకృష్ణ పాత్రను మోఎస్ట్ డైనమిక్‌గా రూపొందించారు బోయపాటి. భారీ బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్‌గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. అఖండ 2 పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలోకి రానుంది.



నటీనటులు: గాడ్ ఆఫ్ మాస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను.

# తెలుగులో హారిసన్ ఫోర్డ్ క్లాసిక్ మార్వెల్- కెప్టెన్ అమెరికా

థ్రిల్లింగ్ యాక్షన్ సన్నివేశాలు, పవర్ ఫుల్ ఫైట్‌లతో కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ చిత్రం ఫిబ్రవరి 14న విడుదల కానుంది, ఇది ఎంసియు యొక్క ఆరవ భాగం. లెజెండరీ నటుడు హారిసన్ ఫోర్డ్ పోషించిన రెడ్ హల్క్ పాత్రను పరిచయం చేయడంతో ఈ చిత్రం ఏమి ఈసారి ఏమి చెప్పబోతుందో చూడటానికి అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల అవుతుంది. కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ చిత్రీకరణ సమయంలో ఎంసియులోకి (మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్) అడుగుపెడుతున్నప్పుడు తన అనుభవాన్ని పంచుకుంటూ, ఫోర్డ్ తనపాత్ర యొక్క పవర్ ఫుల్ డైనమిక్స్‌తో పాటు రాజకీయ కుట్రలో మునిగిపోవడం గురించి చెప్పాడు. కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ హై స్టేక్స్ యాక్షన్‌ను ఆకర్షణీ యమైన కథనంతో ఎలా మిళితం చేస్తుందో ఆయన హైలైట్ చేస్తూ, అవును, దీనికి చాలా పొలిటికల్ థ్రిల్లర్ అంశం ఉంది. కొన్ని అద్భుతమైన విషయాలు ఉన్నాయి, బలమైన భావోద్వేగ పాత్ర కథ కూడా ఉంది. మార్వెల్ పాత్రలు ఖచ్చితంగా వారి వ్యక్తిత్వాలకు చెందిన ఆసక్తికరమైన అంశాలను కలిగి ఉంటాయి, అధ్యక్షుడి పాత్రలో నేను వెతుకుతున్నది భావోద్వేగ వాస్తవికత, చుట్టూ జరుగుతున్న అన్ని అద్భుతమైన విషయాలకు కొంత మానవ ప్రవర్తన మరియు సందర్భాన్ని అందిస్తుంది. అన్నారు. జూలియస్ ఓనా దర్శకత్వం వహించిన కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్, ఆంథోనీ మాకీ, హారిసన్ ఫోర్డ్, డానీ రామిరేజ్, షిరా హాస్, జోషా రోక్మోర్, కార్ల్ లంబ్లీ, లివ్ టైలర్, టిమ్ బ్లేక్ నెల్సన్ నటించారు.



# 'జాక్ కొంచెం క్రాస్' టీజర్ రిలీజ్

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ పుట్టిన రోజు సందర్భంగా 'జాక్ కొంచెం క్రాక్' నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. సిద్దు బర్త్ డే స్పెషల్‌గా మేకర్లు జాక్ టీజర్‌ను విడుదల చేశారు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. సిద్ధ, భాస్కర్ కాంబోలో అదిరిపోయే ఓ వినోదాత్మక చిత్రం రాబోతోందనీ టీజర్ స్పష్టంగా చెబుతోంది. టీజర్‌లో సీనియర్ నటుడు నరేష్, సిద్దు మధ్య వచ్చే తండ్రీ కొడుకులకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు నవ్వులు పంచుతాయని అర్థం అవుతుంది. ఇక హీరోల పాత్రలోని డిఫరెంట్ షేడ్స్ ఈ టీజర్‌లో చూపించాడు. అసలు హీరో ఏంటి? ఏ ఉద్యోగం చేస్తున్నాడు?



అతని లక్ష్యం ఏంటి? అతని గమ్యం ఏంటి? ఆ పోరాటాలు ఏంటి? ఈ ప్రేమ కథ ఏంటి? అని ఇలా రకరకాల ప్రశ్నలు తలెత్తేలా, సినిమా మీద ఆసక్తి పెంచేలా టీజర్‌ను కట్ చేశారు. సిద్దు నుంచి మరొక బ్లాక్ బస్టర్ రాబోతోందని ఈ టీజర్ చెప్పకనే చెబుతోంది. సిద్దు స్టైలిష్ లుక్స్, యాక్టింగ్‌కు మరోసారి ఆడియెన్స్ మెస్మరైజ్ కానున్నారు. వైష్ణవి చైతన్య, సిద్దు జంట చాలా రిఫ్రెషింగ్‌గా అనిపిస్తోంది. బొమ్మరిల్లు భాస్కర్ ఈ సారి తన శైలిని పూర్తిగా పక్కన పెట్టి ఏదో సందేశాన్ని ఇస్తూనే కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్‌ను జోడించారని అర్థం అవుతోంది. ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, బ్రహ్మాజీ వంటి వారు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అచ్చు రాజమణి స్వరాలు సమకుర్చారు.


అవనీత్ కౌర్ నయా లుక్

# 14న 'బ్రహ్మా ఆనందం'

మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మా ఆనందం' అనే చిత్రం ఫిబ్రవరి 14న రాబోతోంది. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు ఆర్‌వీఎస్ నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. విజయవంతమైన నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను భారీఎత్తున నిర్మించారు. ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మీడియాతో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే?

'బ్రహ్మానందం' టైటిల్ మాకు దొరకలేదు. 'బ్రహ్మా ఆనందం' అని చివరకు మార్చాను. మా టీంలోని కో డైరెక్టర్ వీరు ఆ టైటిల్‌ను డిజైన్ చేశారు. నా ప్రతీ సినిమాను సొంతంగానే నిర్మించాను. ఈ మూవీని కూడా నా బ్యానర్ మీదే సొంతంగానే తీశాను. ఎలాంటి కొలాబరేషన్ పెట్టుకోలేదు. తాత, మనవడు రిలేషన్, కథ నాకు బాగా నచ్చింది. మంచి ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. మా తాత కూడా నన్ను సక్సెస్ ఫుల్‌గా చూడాలని అనుకున్నారు. కానీ మళ్లీ రావా టైంలోనే ఆయన స్వర్గస్తులయ్యారు. మా తాతకి నివాళిలా ఈ సినిమా ఉంటుందని కథకు ఒకే చెప్పా. బ్రహ్మానందం అనే టైటిల్‌తోనే దర్శకుడు అప్రోచ్ అయ్యారు. బ్రహ్మానందం నటించకపోతే ఈ సినిమా తీయలేం. అదే విషయాన్ని ఆయనకు కూడా చెప్పాం. కథ విన్న తరువాత బ్రహ్మానందంకి కూడా చాలా నచ్చింది. ఇంత వరకు ఆయన్ను చూడనటువంటి పాత్రల్లో, ఎమోషన్స్‌లో చూస్తారు. ప్రస్తుతం బ్రహ్మానందం ఎక్కువగా సినిమాల్ని చేయడం లేదు. చాలా సెలెక్టివ్‌గా పాత్రల్ని ఎంచుకుంటున్నారు. రంగమార్తాండ చూశాక ఆడియెన్స్ బ్రహ్మానందంని చూసే కోణం మారిపోయింది. కమెడియన్ అంటే కేవలం నవ్విస్తారనే ముద్ర వేస్తాం. కానీ బ్రహ్మానందం అద్భుతమైన నటులు.

ఈ కథ నచ్చి బ్రహ్మానందం వెంటనే ఒకే చెప్పారు. హీరో పాత్ర కోసం చాలా మందిని ట్రై చేశాం. వెన్నెల కిషోర్ పేరుని బ్రహ్మానందం రికమండ్‌చేశారు. ఆయనకు కూడా స్క్రిప్ట్‌పంపాం. ఆయన స్క్రిప్ట్ చదువుకున్నారు. హీరో బ్రహ్మా కారెక్టర్ కాకుండా.. ఫ్రెండ్ కారెక్టర్ గిరి బాగుంటుంది చేస్తానని వెన్నెల కిషోర్‌అన్నారు. ఆ తరువాత రాజా గౌతమ్ పేరు చర్చల్లోకి వచ్చింది. కానీ అతను చేస్తే బాగుంటుందా?అని నాలో అనుమానం కలిగింది. కానీ రాజాని కలిసిన తరువాత అభిప్రాయం మారింది. అతని షేక్ హ్యాండ్‌ఇచ్చిన విధానం నాకునచ్చింది.సినిమాని కొన్ని లెక్కలతో తీస్తే కచ్చితంగా లాభాలు వస్తాయి. మనం ఎవరిని టార్గెట్ చేస్తున్నామో తెలుసుకోవాలి.


నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా

# మోడ్రన్ లుక్‌లో ఈషా రెబ్బా

మోడ్రన్ లుక్‌లో మెరిసిపోయింది అచ్చ తెలుగు అందం ఈషారెబ్బా. వైట్ టాప్, డెనిమ్ జీన్స్‌లో గ్లామర్ హోయలతో ఆకట్టుకుంటున్న ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తెలుగులో సరైన కమర్షియల్ హిట్ కోసం చాలా రోజులుగా ఎదురుచూస్తోంది ఈషారెబ్బా. అంతకుముందు ఆ తర్వాత మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈషారెబ్బా అమీతుమీ, అ! సినిమాలో విజయాలను అందుకున్నది. అంతకుముందు ఆ తర్వాత మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈషా రెబ్బా అమీతుమీ, అ! సినిమాలో విజయాలను అందుకున్నది. ప్రస్తుతం మలయాళ మూవీ జయ జయ జయ జయహే తెలుగు రీమేక్‌లో ఛాలెంజింగ్ రోల్ చేస్తోంది ఈషారెబ్బా. ఈ రీమేక్‌లో తరుణ్ భాస్కర్ హీరోగా నటిస్తోన్నాడు. త్రీ రోజెస్ వెబ్‌సిరీస్ సీజన్ 2తో త్వరలోనే తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది ఈషా రెబ్బా. రొమాంటిక్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ త్వరలో ఆహాఓటీటీ స్ట్రీమింగ్ కాబోతోంది. త్రీ రోజెస్ వెబ్‌సిరీస్ సీజన్ 2తో త్వరలోనే తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది ఈషా రెబ్బా. రొమాంటిక్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ త్వరలో ఆహా ఓటీటీ స్ట్రీమింగ్ కాబోతోంది. తెలుగులో దయా, మాయా బజార్ ఫర్ సేల్‌తో పాటు మరికొన్ని వెబ్‌సిరీస్‌లు చేసింది. తెలుగులో దయా, మాయా బజార్ ఫర్ సేల్‌తో పాటుమరికొన్ని వెబ్‌సిరీస్‌లు చేసింది.


ఈషా రెబ్బా

# హిస్టారికల్ మూవీ 'రజాకార్'

బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రజాకార్. ఈ చిత్రాన్ని సమర్‌వీర్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. యాట సత్యనారాయణ దరకత్వం వహించారు. 1940 దశకంలో రజాకార్లు సాగించిన అకృత్యాలకు తెరరూపమిచ్చిందీ మూవీ. గతేడాది మార్చి 15న థియేటర్స్‌లో రిలీజై మంచి విజయాన్ని అందుకున్న రజాకార్ సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ప్రతి రివ్యూలోనూ సినిమా మేకింగ్, సీన్స్ బాగున్నాయంటూ విశ్లేషకులు అప్రిషియేట్ చేశారు. థియేట్రికల్ రిలీజ్ అయిన పది నెలల తర్వాత రజాకార్ మూవీ ఓటీటీలోకి వచ్చింది. గత నెల 24వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న రజాకార్ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. స్టార్ హీరోలతో పోటీ పడుతూ ఈ సినిమా నం.1 ప్లేస్‌లో ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50మిలియన్ మినిట్స్ ప్లస్ వ్యూయర్ షిప్ అందుకుని దూసుకెళుతోంది. రజాకార్ వ్యవస్థను నేపథ్యంగా ఎంచుకుని కథే హీరోగా దర్శకుడు యాట సత్యనారాయణ ఈ సినిమాను రూపొందించారు. ఆద్యంతం ఆకట్టుకునేలా రజాకార్ సినిమాను దర్శకుడు యాట సత్యనారాయణ తెరకెక్కించిన తీరు సాధారణ ప్రేక్షకుల నుంచి సినీ ప్రముఖుల దాకా అందరి ప్రశంసలు అందుకుంటోంది. సాంకేతిక నిపుణుల ప్రతిభతో పాటు బాబీ సింహ, వేదిక, అనిష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ నటన ఈ సినిమాకు ఆకర్షణగా నిలుస్తోంది.



# 'ఒక పథకం ప్రకారం' సక్సెస్ మీట్

సంచలన దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు సాయి రామ్ శంకర్ నటించిన సీట్ ఎడ్జ్ సస్పెన్స్ థ్రిల్లర్ ఒక పథకం ప్రకారం. వినోద్ విహాన్ ఫిల్మ్స్ విహారి సినిమా హౌస్ ప్రై.లి. బ్యానర్స్ మీద గార్లపాటి రమేష్ తో కలిసి దర్శకుడు వినోద్ కుమార్ విజయన్ నిర్మించారు. ఈచిత్రం ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీలక్ష్మి ఫిలిమ్స్‌పై బాపిరాజు ఈ మూవీని రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రిలీజ్ చేశారు. సినిమాకు వస్తున్న స్పందన పట్ల యూనిట్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. విలన్ ఎవరో కనిపెడితే పదివేలు ఇస్తామని చిత్రయూనిట్ ప్రకటించిన ఆఫర్‌తో సినిమామీద అందరికీ ఆసక్తి ఏర్పడింది. దీంతో సినిమాకు మంచి ఓపెనింగ్ వచ్చాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి వస్తున్న ఆదరణను చూసిన చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ప్రీమియర్ షోలో 18 మంది మీడియా సభ్యులు విలన్ ఎవరనేది ఇంటర్వెల్ కంటే ముందు సీక్రెట్ చిట్స్ ద్వారా తెలిపారు. ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల చొప్పున 18 వేల రూపాయలను దర్శక నిర్మాతలు ఇచ్చారు. హీరో సాయి రామ్ శంకర్ మాట్లాడుతూ, 'ఒక పథకం ప్రకారం' సినిమాను చాలా చోట్ల రిలీజ్ చేశారు. చూసిన ప్రతీ ఒక్కరూ అద్భుతంగా ఉందని అంటున్నారు. మేం అనుకున్నట్టుగానే అందరికీ రీచ్ అయింది. సముద్రఖని పాత్రకు అందరూ కనెక్ట్ అవుతున్నారు. పెద్ద ఓపెనింగ్స్ అని చెప్పను గానీ.. మా కథ, మా సినిమా బలంగా ఉందని చెప్పగలను. మా మూవీని చూసిన వారంతా మెచ్చుకుంటున్నారు. ఇకపై మీడియా సపోర్ట్ చేసి మరింత ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. మా అందరికీ ఈ సినిమాతో గుర్తింపు వచ్చింది. విలన్‌ను కనిపెడితే పది వేలు ఇస్తామని ప్రకటించాం. చాలా చోట్ల లక్కీ డిప్ ద్వారా ఆడియెన్స్‌కు డబ్బులు ఇచ్చాం. ప్రేక్షకుల దగ్గరకు మా సినిమాను మరింతగా తీసుకెళ్లేందుకు మీడియా సహకరించాలి" అని అన్నారు. దర్శక, నిర్మాత వినోద్ విజయన్ మాట్లాడుతూ, "ఒక పథకం ప్రకారం' సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని చోట్ల నుంచి మాకు ఆదరణ లభిస్తోంది. మీడియా మరింతగా సపోర్ట్ చేస్తూ మా సినిమాను ఆడియెన్స్ వద్దకు తీసుకెళ్లాలి' అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత గార్లపాటి రమేష్ కూడా పాల్గొన్నారు.



9-2pg10.qxd OK:9-2pg10.qxd 1/1/02 8:04 AM Page 1



# హీటెక్కిన ఛాంపియన్స్ టోర్నీ




## ప్రారంభానికి ముందే వివాదాలు రచ్చ చేస్తున్న ఐసిసి నిర్ణయాలు

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి మరో 10 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నమెంట్ ఈ నెల 19 నుంచి పాకిస్తాన్, దుబాయ్‌లలో ప్రారంభం కానుంది. ఈ ఐసిసి టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. అన్ని జట్లు తమ జట్లను ప్రకటించాయి. టోర్నమెంట్ షెడ్యూల్ కూడా ప్రకటించారు. అయితే, మినీ వరల్డ్ కప్‌గా పేరుగాంచిన ఈ ఐసిసి టోర్నమెంట్‌కు సంబంధించి ఈ సారి అనేక వివాదాలు తలెత్తాయి. అందులో ప్రధాన వివాదాలను గుర్చి తెలుసుకుంటే పాకిస్తాన్ పర్యటనకు టీమిండియా నిరాకరణ ఒకటిగా ఉంది. చాలా కాలం తర్వాత, పాకిస్తాన్ ఐసిసి టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. కానీ, భద్రతా కారణాల దృష్ట్యా టీం ఇండియా పాకిస్తాన్ వెళ్లడానికి నిరాకరించింది. ఆ తరువాత ఐసిసి హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించింది. భారత జట్టు ఇకపై తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడుతుంది. టీం ఇండియా సెమీఫైనల్స్‌కు చేరుకుని, ఆ తర్వాత ఫైనల్స్‌కు చేరుకున్నా, ఈ మ్యాచ్‌లు దుబాయ్‌లోనే జరుగుతాయి. లేకుంటే అవి పాకిస్తాన్‌లోనే జరుగుతాయి. మరో వివాదం పాకిస్తాన్ కూడా భారతదేశానికి రావడానికి నో అంటోంది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్తాన్ వెళ్లడానికి భారతదేశం నిరాకరించినప్పుడు, పాకిస్తాన్ కూడా తన కఠిన వైఖరిని ప్రదర్శించింది. రాబోయే ఐసిసి టోర్నమెంట్ కోసం పాకిస్తాన్ జట్టు భారతదేశానికి వెళ్లడానికి కూడా నిరాకరించింది. భారతదేశం లాగే, పాకిస్తాన్ కూడా తన మ్యాచ్ కోసం హైబ్రిడ్ మోడల్‌ను డిమాండ్ చేసింది. ఇక ఇంగ్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ మ్యాచ్‌పై వివాదం చెలరేగింది.

2021లో తాలిబన్లు తిరిగి అధికారంలోకి వచ్చాక ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళా క్రీడలను నిషేధించారు. దీని కారణంగా, ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టు కూడా రద్దు చేశారు. మహిళలు బయటకు వెళ్ళే హక్కు, వారి విద్య, అన్ని రకాల హక్కులు తీసివేశారు. అఫ్ఘాన్‌లో మహిళలపై జరుగుతున్న దారుణాలను దృష్టిలో ఉంచుకుని, ఇంగ్లాండ్‌కు చెందిన కొంతమంది రాజకీయ నాయకులు ఛాంపియన్స్ ట్రోఫీలో ఇంగ్లాండ్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో మ్యాచ్‌లు ఆడకూడదని అభ్యర్థిస్తూ ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుకు ఒక లేఖ రాశారు. అయితే, ఐసిసి దీనికి సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అలాగే టీం ఇండియా జెర్సీపై గందరగోళం నెలకొంది. సాధారణంగా టోర్నమెంట్ నిర్వహించే దేశం పేరు అన్ని జట్ల జెర్సీలపై ఉంటుంది. కానీ, భారత జెర్సీపై పాకిస్తాన్ పేరు ఉండదని నివేదికలు వచ్చాయి. ఈ విషయంపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఐసిసికి ఫిర్యాదు చేసింది. అయితే, తరువాత టీం ఇండియా జెర్సీపై పాకిస్తాన్ పేరు ఉంటుందని స్పష్టమైంది. కాగా భారత మ్యాచ్ రిఫరీ, అంపైర్ల వివాదాలు కూడా తలెత్తింది. ఛాంపియన్స్ ట్రోఫీకి అంపైర్లు, మ్యాచ్ రిఫరీలను ఐసిసి ఇటీవల ప్రకటించింది. అందులో ఒక్క భారతీయుడి పేరు కూడా లేదు. ఈ ట్రోఫీ జాబితాలో భారత అంపైర్ నితిన్ మీనన్‌ను చేర్చాలని బిసిసిఐ కోరింది. కానీ, వ్యక్తిగత కారణాల వల్ల నితిన్ పాకిస్తాన్‌కు వెళ్లడానికి నిరాకరించాడు. ఈ విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఛాంపియన్స్ ట్రోఫీని వివాదాలు వెంటాడుతున్నాయి.




## ఇంటర్నేషనల్ లీగ్ టి20 టోర్నీలో.. ముంబై ఇండియన్స్ ఔట్

### 6 వికెట్ల తేడాతో షార్జా వారియర్స్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ లీగ్ టి20 టోర్నీలో (ఐఎల్‌టి20-2025) డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్‌కు షాక్ తగిలింది. ప్రస్తుత ఎడిషన్లో ఆ జట్టు ఎలిమినేటర్ మ్యాచ్‌లో నాకౌటైంది. షార్జా వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎంఐ ఎమిరేట్స్ 6 వికెట్ల తేడాతో పరాజయంపాలై, టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 146 పరుగులు మాత్రమే చేసింది. 42 పరుగులు (22 బంతుల్లో; 6 ఫోర్లు, సిక్స్) చేసిన నికోలస్ పూరన్ ముంబై ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. టామ్ బాంటన్ (29), విల్ జాక్స్ (18), కుసాల్ పెరేరా (18), అకీల్ హుసేన్ (15) రెండంకెల స్కోర్లు చేశారు. భారీ హిట్టర్లు ఆండ్రీ ఫ్లెచర్ (0), బెవాన్ జాకబ్స్ (7), రొమారియో షెపర్డ్ (7) దారుణంగా విఫలమయ్యారు. వారియర్జ్ బౌలర్లలో టిమ్ సౌథీ 2, ఆడమ్ మిల్నే, దిల్షన్ మధుషంక, అస్టన్ అగర్, హర్మీత్ సింగ్, రోహన్ ముస్తఫా తలో వికెట్ పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వారియర్జ్ 18.5 ఓవర్లలో లక్ష్యాన్ని చేరుకుంది. టామ్ కొహ్లెర్ కాడ్‌మోర్ (40), జాన్సన్ ఛార్లెస్ (36) వారియర్జ్ విజయానికి గట్టి పునాది వేయగా, టిమ్ సీఫర్ట్ (40 నాటౌట్), రోహన్ ముస్తఫా (2 నాటౌట్) వారియర్జ్‌ను విజయ తీరాలకు చేర్చారు. జేసన్ రాయ్ (26) ఓ మోస్తరు స్కోర్ చేశాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో ముహమ్మద్ రోహిద్ ఖాన్ 3, ఫజల్ హక్ ఫారూకీ ఓ వికెట్ పడగొట్టారు. ఈ గెలుపు అనంతరం వారియర్జ్ రెండో క్వాలిఫయర్‌లో డెసర్ట్ వైపర్స్‌ను ఢీకొంటుంది. ఈ మ్యాచ్‌లో విజేత ఈ నెల 9న జరిగే ఫైనల్లో దుబాయ్ క్యాపిటల్స్‌తో అమీతుమీ తేల్చుకుంటుంది. కాగా, యూఏఈ వేదికగా జరిగే ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో ఇప్పటి వరకూ రెండు ఎడిషన్లు జరిగాయి. తొలి ఎడిషన్‌లో గల్ఫ్ జెయింట్స్ ఛాంపియన్‌గా నిలువగా, రెండో సీజన్లో ఎంఐ ఎమిరేట్స్ విజేతగానిలిచింది. గత ఎడిషన్ ఫైనల్లో ఎమిరేట్స్ దుబాయ్ క్యాపిటల్స్‌పై విజయం సాధించింది. ఈసీజన్‌లో క్యాపిటల్స్ అందరి కంటే ముందే ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంది.

## పోరాడి ఓడిన రిత్విక్ జోడీ

**న్యూఢిల్లీ:** డాలస్ ఓపెన్ ఏటీపీ-500 టెన్నిస్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ పోరాటం తొలి రౌండ్‌లో నేముగిసింది. అమెరికాలోని టెక్సస్‌లో జరుగుతున్న ఈ ఏటీపీ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల డబుల్స్ విభాగంలో తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన రిత్విక్, కొలంబియాకు చెందిన నికోలస్ బారింటోస్ ద్వయం 6-7 (4/7), 7-5, 6-10తో సూపర్ టైబ్రేక్‌లో అమెరికా జంట రాజీవ్ రామ్-ఆస్టిన్ క్రాయిసెక్ చేతిలో ఓడిపోయింది. 1 గంట 57 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రిత్విక్-బారింటోస్ మూడు ఏస్లు సంధించి, రెండు డబుల్ ఫాల్టులు చేశారు. తమ సర్వీస్ను ఒకసారి కోల్పోయి ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేశారు. అయితే నిర్ణాయక సూపర్ టైబ్రేక్‌లో అనుభవజ్ఞులైన రాజీవ్ రామ్, క్రాయిసెక్ పైచేయి సాధించి విజయాన్ని ఖరారు చేసుకున్నారు. రిత్విక్-బారింటోస్‌లకు 11,840 డాలర్ల (రూ.10 లక్షల 38 వేలు) ప్రైజ్ మనీ లభించింది. గత ఏడాది అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో నిలకడగా రాణించిన రిత్విక్, గత వారం భారత్-టోగో జట్ల మధ్య న్యూఢిల్లీలో జరిగిన వరల్డ్ గ్రూప్ ప్లే ఆఫ్ మ్యాచ్ ద్వారా డేవిస్ కప్‌లో అరగేంట్రం చేశాడు.

## ముంబై ఓపెన్ టోర్నీలో.. సెమీస్‌కు మాయ




**న్యూఢిల్లీ:** ముంబై ఓపెన్ డబ్ల్యూటీఏ-125 టోర్నీలో సంచలన ప్రదర్శన కొనసాగిస్తూ భారత టీనేజ్ టెన్నిస్ స్టార్ మాయ రాజేశ్వరన్ రేవతి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో 15 ఏళ్ల మాయ 6-4, 3-6, 6-2తో ప్రపంచ 285వ ర్యాంకర్, జపాన్‌కు చెందిన మి యామగుచి పై గెలిచింది. రెండు గంటలపాటు సాగిన ఈ మ్యాచ్‌లో మాయ ఐదు ఏస్లు సంధించి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఆరుసార్లు బ్రేక్ చేసింది. స్పెయిన్‌లోని రాఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ పొందుతున్న మాయ సెమీఫైనల్లో ప్రపంచ 117వ ర్యాంకర్, స్విట్జర్లాండ్‌కు చెందిన జిల్ టెచ్‌మన్‌తో తలపడనుంది. ఇక భారత మూడో ర్యాంకర్, తెలంగాణకు చెందిన భమిడిపాటి శ్రీవల్లి రష్మిక పోరాటం ఈ టోరీల్నో ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో రష్మిక 2-6, 2-6తో జిల్ టెచ్మన్ చేతిలో ఓడిపో యింది. క్వార్టర్ ఫైనల్లో ఓటమి పాలైన రష్మికకు 3,450 డాలర్ల (రూ. 3 లక్షలు) ప్రైజ్ మనీతో పాటు, 27 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## పాకిస్తాన్‌కు భారీ షాక్



### ఫుట్‌బాల్ సమాఖ్యపై నిషేధం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య (ఎఫ్ఐఎఫ్ఎ (ఫిఫా)) పాకిస్తాన్ ఫుట్‌బాల్ సమాఖ్యపై (పిఎస్ఎఫ్) సస్పెన్షన్ వేటు వేసింది. ఫిఫా నియమావళికి అనుగుణంగా పాక్ ఫుట్‌బాల్ సమాఖ్య నిర్వహణ జరగకపోవడంతో ఆ దేశ సమాఖ్యపై నిషేధం విధించింది. ఫిఫా నియమావళి ప్రకారం నడుచుకునేలా పీఎఫ్ఎఫ్ నిబంధనల్ని సవరించుకోవాలని, తద్వారా దేశంలో ఆటపై జవాబుదారీతనం పెరగాలని ఫిఫా ఇటీవల పలు సూచనల్ని చేసింది. అయితే పీఎఫ్ఎఫ్ వాటిని పెడచెవిన పెట్టింది. చివరి సారిగా నిబంధనలను అమలు చేయకపోయినట్లయితే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. దీంతోపాటు, పాక్ ఫుట్‌బాల్‌జట్లపై నిషేధాజ్ఞులుంటాయని హెచ్చరించింది. అయినా వాటిని ఏమాత్రం ఖాతరు చేయ కుండా నిబంధనల్లో సవరణలు చేయకపోవడంతో అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్య తాజాగా పాకిస్థాన్ ఫుట్‌బాల్ సమాఖ్యను సస్పెండ్ చేసింది. అదేవిధంగా తాము సూచించిన సవరణలు పూర్తి చేసే వరకూ నిషేధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. కాగా 2019 జూన్‌లో ఫిఫా నియమించిన కమిటీనే పీఎఫ్ఎఫ్ వ్యవహారాలను చక్కబెడుతోంది. కానీ హరూన్ మాలిక్ నేతృత్వంలోని ఈ కమిటీని అక్కడి ప్రభుత్వం శాసించడంతో ఎన్నికల నిర్వహణ, నిబంధనల్లో సవరణల ప్రక్రియ మాత్రం చేపట్టలేకపోయింది. ఈ నేపథ్యంలో హరూన్ తమపై వేటు తప్పదని ఇటీవల పార్లమెంటరీ ప్యానెల్ దృష్టికి తెచ్చినా అక్కడి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఫిఫా నియమావళికి తగ్గ మార్పులు,చేర్పులకు పాక్ ప్రభుత్వ ఆజమాయిషీలోని సమాఖ్య సిద్ధంగా లేదని హరూన్ మాలిక్ ఇటీవల అంతర్జాతీయ ఫుట్‌బాల్ సంఘాల సమాఖ్యకు నివేదించాడు.

## ఇపిఎఫ్ఒ గడువు పెంపు

**ముంబై, ఫిబ్రవరి 8:** యూనివర్సల్ అకౌంట్ నంబర్ యాక్టివేట్ జనవరి 15 నుండి ఫిబ్రవరి 15 వరకు గడువు పొడిగిస్తున్నట్లు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ప్రకటించింది. యూఏఎన్ యాక్టివేషన్, ఆధార్ సీడింగ్ కోసం గడువు 2025 ఫిబ్రవరి 15 వరకు పొడిగించాం అని ఫిబ్రవరి 2 నాటి సర్క్యులర్‌లో ఇపిఎఫ్ఒ గుర్తించింది. యూఏఎన్, యూనివర్సల్ అకౌంట్ నంబర్ అనేది ఇపిఎఫ్ఒద్వారా సభ్యులకు కేటాయించే ఒక విశిష్టమైన 12అంకెల సంఖ్య. ఇది ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను నిర్వహరణకు కీలకం. ఇది వివిధ కంపెనీల నుండి అన్ని ఈపీఎఫ్ ఖాతాలను ఒకే ఖాతాలోకి లింక్ చేస్తుంది. ఉద్యోగాలు మారేటప్పుడు నిధులను సులభంగా బదిలీ చేయడంలో యూఏఎన్ సురక్షిత ప్రామాణీకరణ ద్వారా ఖాతా సమాచారం, లావాదేవీలు ప్రతిని రక్షిస్తూ భద్రతను పెంచు తుంది. అదనంగా వివిధ కంపె నీల కింద సృష్టించిన ఎక్కువ పీఎఫ్ ఖాతాలను ఏకీకృతం చేసి ఇబ్బందిని తొలగిస్తుంది, ఉద్యోగుల పదవీ విరమణ పొదుపు ప్రక్రియను క్రమబద్ధీకరించడంలో




యూఏఎన్ జనరేట్ చేయడానికి అవసరమైన పత్రాలలో పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, గుర్తింపు రుజువు (పాస్పోర్ట్, ఓటరు ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ నేషనల్), చిరునామా రుజువు, బ్యాంక్ ఖాతా వివరాలు మొదలై నవి ఉన్నాయి. సంఘటిత రంగంలో ఉపాధిని పెంచడమే లక్ష్యం గా 2024 బడ్జెట్‌లో ఎంప్లాయీ లింక్డ్ ఇన్‌సెంటివ్ పథకాలను ప్రవేశపెట్టారు. ఇవి అటు యాజమాన్యాలతోపాటు ఇటు మొదటి సారి ఉద్యోగులకు ఇద్దరికీ ప్రయోజనాలను అందిస్తాయి. ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరూ ఇపిఎఫ్ఒలో నమోదు చేసుకో వాలి. ప్రస్తుతం మూడు ఈఎస్ఐ పథకాలు ఉన్నాయి. వాటిలో స్కీమ్ఎ అనేది మొదటి సారి ఉద్యోగులకు వర్తిస్తుంది. స్కీమ్‌బి తయారీ రంగంలోని కార్మికులకు, స్కీమ్‌సీ యాజమాన్యాలకు మద్దతు ఉంది. ఇపిఎఫ్ఒకి సంబంధించిన ఇఎస్ఐ పథకం కింద ప్రయోజనాలను పొందడం కోసం యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ అకౌంట్ ఆధార్‌తో లింక్ చేయడం తప్పనిసరి.

## టాప్‌గేర్‌లో ఆటో రిటైల్ మార్కెట్..

**ముంబై, ఫిబ్రవరి 8:** దేశమంతటా 26,500 డీలర్ షిప్‌లతో ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏడీఏ) ఏర్పడింది. దీని అధ్యక్షుడు సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం, జనవరిలో అన్ని రకాల విభాగాలలో పెరుగుదల నెలకొంది. టూ వీలర్స్, త్రీ వీలర్, ట్రాక్టర్, కమర్షియల్ వెహికల్స్ ఇలా ప్రతి వాహన వర్గం సానుకూల ధోరణి కనబరిచింది. వినియోగదారుల విశ్వాసం, స్థిరమైన మార్కెట్ పునరుద్ధరణకు ఇది నిదర్శనంగా నిలిచింది. గతనెలలో ప్యాసింజర్ వాహనాల రిటైల్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 16 శాతం పెరిగి 4,65,920 యూనిట్లకు చేరుకున్నాయి. వీటి డిమాండ్ బాగా పెరిగిందని చాలా మంది డీలర్లు చెబుతున్నారు. ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు గత నెలలో 15.2 లక్షల యూనిట్ల వద్ద కొనసాగాయి. గత సంవత్సరం ఇదే నెలలో 14.6 లక్షల యూనిట్లతో పోల్చితే నాలుగు శాతం పెరుగుదల నమోదైంది. గ్రామీల ప్రాంతాల కన్నా పట్టణాల్లో వాహనాల కొనుగోళ్లలో స్వల్ప పెరుగుదల కనిపించింది. గతేడాదితో పోల్చితే నాలుగు నుంచి ఐదు శాతం ఎక్కువగా నమోదైంది. వాహనాల అమ్మకాలు పెరుగుదల వెనుక ఉన్న కారణాలను కూడా ఎఫ్ఏడీఏ ప్రతినిధులు వెల్లడించారు. కొత్త మోడల్ వాహనాల విడుదల, వివాహాల సీజన్, మెరుగైన ఫైనాన్సింగ్ వంటివి దీనికి కారణమని



తెలిపారు. అయితే పెరుగుతున్న వడ్డీరేట్లు, గ్రామీణ ద్రవ్యత సవాళ్లు, మార్కెట్ అనిశ్చిత గురించి ఆందోళనలు ఇప్పటికీ ఉన్నాయన్నారు. కానీ మార్కెట్ పెరుగుతూ ఉండడంపై సంతోషం వ్యక్తంచేశారు. వాణిజ్య వాహనాల అమ్మకాలు గతేడాదితో పోల్చితే 8 శాతం పెరిగి 99,425 యూనిట్లకు చేరుకున్నాయి.ట్రాక్టర్ విక్రయాలు 5 శాతం పెరిగి 93,381కి చేరాయి. ఇక త్రీ వీలర్ రిటైల్ అమ్మకాలు ఏడు శాతం పెరిగి 1,07,033గా నమోద య్యాయి. ఏది ఏమైనా నూతన సంవత్సరంలో ఆటోమొబైల్ మార్కెట్‌కు మంచి శుభారంభం లభించింది. తాజా సర్వే ప్రకారం.. దాదాపు సగం మంది డీలర్లు (46 శాతం) ఈ ఫిబ్రవరిలో కూడా అమ్మకాలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. మరో 43శాతం మంది మాత్రం స్థిరంగా కొనసాగుతాయన్నారు.

## వాణిజ్యం

## అకౌంట్ అగ్రిగేషన్‌కు ఫోన్‌పే గుడ్‌బై

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఫిన్ టెక్ ప్లాట్‌ఫామ్ ఫోన్‌పే అకౌంట్ అగ్రిగేషన్ (ఎఎ) వ్యాపారం నుంచి వైదొలిగినట్లు ప్రకటించింది. ఈ సేవలను సరిపడా ఒప్పందాన్ని పొందలేకపోయినట్లు తెలిపింది. ఎన్‌బిఎఫ్‌సి- ఎఎ లైసెన్స్‌ను ఆర్బీఐకి స్వాధీనం నిర్ణయించినట్లు, అకౌంట్ అగ్రిగేషన్ కార్యకలాపాలను మూసివేసే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. తన యూజర్ల ఆమోదం మేరకు వారి ఆర్థిక బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూట్‌లతో పంచుకోవడం ద్వారా రుణాలు, క్రెడిట్ కార్డులు తదితర సేవలు అందించేందుకు ఈ లైసెన్స్ కింద అనుమతి ఉంటుంది. 2023జూన్‌లో ఫోన్‌పేకుఎన్‌బిఎఫ్‌సి-ఎఎ లైసెన్స్ రావడం విశేషం."రెండేళ్ల లోపే మా ఎఎ ప్లాట్‌ఫామ్ 5 కోట్ల మంది భారతీ యులను చేర్చు కోవడం గర్వకారణంగా ఉంది. పోటీ ప్రాధాన్యతల దృష్ట్యా ఎక్కువ మంది ఫైనాన్షియల్ ఇన్ఫర్మేషన్ ప్రొవైడర్లను మా ప్లాట్‌ఫామ్ వైపు ఆకర్షించలేకపోయాం. దీంతో ఫోన్‌పే గ్రూప్ అకౌంట్ అగ్రిగేషన్ వ్యాపారం నుండి వైదొలగాలని నిర్ణయించుకుంది. దీనికి బదులుమార్కెట్లో ఉన్న ఇతర ఎఎలతో జట్టు కడతాం"అనిఫోన్‌పే ప్రకటించింది.





## అస్మితా పటేల్‌పై సెబి ఉక్కుపాదం!

**ముంబై, ఫిబ్రవరి 8:** భారతీయ స్టాక్ మార్కెట్లను రెగ్యులేటర్ సెబి పర్యవేక్షిస్తోంది. అయితే చాలా మంది ఫిన్‌ఫ్లూయన్సర్ల ఆగడాలకు చెక్ పెట్టాలని నిర్ణయిం చింది. ఇన్వెస్టర్లకు ఎక్కువ రాబడులను ఆశజూపి భారీగా సొమ్ము చేసుకోవ టంపై కఠినంగా వ్యవహరించా లని సెబి నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రెగ్యులేటర్ సెబి చర్యలతో చాలా మంది చిక్కుకుంటున్నారు. ఆన్‌లైన్ ద్వారా స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులకు టిప్స్ అందిస్తున్న అస్మితా జితేష్ పటేల్ అనే ఫిన్‌ఫ్లూయన్సర్‌పై సెబి చర్యలు చేపట్టింది. సెబి చట్టాల ప్రకారం రిజిస్టర్ కాని ఆమె పెట్టుబడిదారులకు చిట్కాలను అందిస్తోందని సెబి గుర్తిం చింది. వాస్తవానికి ఆమెను స్టాక్ మార్కెట్‌లో షీ వోల్ఫ్, ఆప్షన్స్ క్వీన్ అని పిలుస్తుంటారు. ఆమె పెట్టుబడిదారులకు ట్రేడింగ్ గురించి కోర్సులను కూడా నిర్వహిస్తుం డేది. దీనికోసం వారి నుంచి భారీగా రుసు ములు వసూలు చేస్తుండేది. అయితే కోర్సుల్లో ఆమె చెప్పిన టెక్నిక్స్ ఫాలో అయితే మంచి లాభాలను పొందవచ్చని భావించిన ట్రేడర్లు నష్టాలను చూశారు. ఆమె మాటలు నమ్మి నష్టాలను మూటకట్టుకున్న చాలా మంది పెట్టుబడిదారులు వరుసగా చేసిన ఫిర్యాదులపై మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీ చర్యలు తీసుకునేందుకు రంగం లోకి దిగింది. పెట్టుబడి కోర్సులు, చిట్కాల పేరుతో సంపాదిం చిన రూ.104 కోట్లలో రూ.54 కోట్లను స్వాధీనం చేసుకుంది. అస్మితా జితేష్ పటేల్ నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానెల్‌కు 5 లక్షలకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఇదే సమయంలో ఇతర సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, లింక్డ్‌ఇన్, ట్విట్టర్లలో కూడా భారీగానే ఫాలోవర్లను ఆమె కలిగి ఉంది. అస్మితకు అస్మితా పటేల్ గ్లోబల్ స్కూల్ ఆఫ్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీని స్థాపించింది. కంపెనీ వ్యవస్థాపకురాలుగా ఉన్న ఆమె ఈక్విటీ మార్కెట్లలో ట్రేడింగ్ చేయాలని భావిస్తున్న చాలా మంది ఔత్సాహికులకు ట్రేడింగ్ కోర్సులను ఈ కంపెనీ కొంత రుసుముకు నేర్పిస్తుంటుంది. వరుసగా వచ్చిన ఫిర్యాదులపై సెబీ స్పందిస్తూ ప్రస్తుతం ఆమెపై చర్యలకు ఉపక్రమించింది. సెబీ వద్ద రిజిస్టర్డ్ కాని వారు స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై టిప్స్ ఇవ్వటాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే.




## టాటా ఎఐఎ నుంచి కొత్త పెన్షన్ ప్లాన్

**ముంబై, ఫిబ్రవరి 8:** టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఎఐఎ) స్మార్ట్‌పెన్షన్ సెక్యూర్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఇది కొత్త తరం పదవీ విరమణ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన వినోద యూనిట్‌లింక్ పెన్షన్ ప్లాన్, ద్వితీయ ఆదాయ మార్గాలను సృష్టించడం నుండి పదవీ విరమణ పొదుపులను పొందడం వరకు ఈ ప్లాన్ ఆర్థిక భద్రత, స్వాతంత్రం కోరుకునే డిజిటల్ వినియోగదారులు, ప్రొఫెషనల్స్ ఆకాంక్షలను తీరుస్తుంది. ముందస్తు పదవీ విరమణ ప్రణాళిక: 45సంవత్సరాల వయస్సు నుండి పదవీ విరమణ చేయడానికి పూర్తి సౌలభ్యం. ఈక్విటీలో 100శాతం నిధులను కేటాయించే ఎంపికతో వివిధ ఫండ్స్‌లో పెట్టుబడులకు అవకాశం. ఎటువంటి ఖర్చు లేకుండా, ఎన్ని సార్లయినా ఒక ఫండ్ నుంచి మరో ఫండ్‌కు మారే వెసులు బాటు. మీ మొత్తం ప్రీమి యాన్ని మీకు నచ్చిన ఫండ్స్‌లో పెట్టుబడి పెడతారు. ఇది మీడబ్బు వృద్ధి చెందడానికి, కలల పదవీ విరమణకు మార్గం సుగమం చేస్తుంది. ఆన్‌లైన్ కొనుగోలుతో ఫండ్ బూస్టర్లు, లాయల్టీ జోడింపులు ఉంటాయి. ఫార్మసీ కొనుగోళ్లు, రోగనిర్ధారణ పరీక్షలపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందించే హెల్త్ ఈ బడ్డీ సర్వీస్, కస్టమర్ ఫార్మసీ కొనుగోళ్లు, రోగనిర్ధారణ పరీక్షలపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందించే హెల్త్ బడ్డీ సర్వీస్. కస్టమర్ హెల్త్ సెక్యూర్ రైను పర్సన్ ద్వారా ఓపీడీ సేవలను కూడా ఎంచుకోవచ్చు. 80సీసీసీ కింద పన్ను ఆదా. మెచ్యూరిటీ సమయంలో లంప్సమ్‌పై 60శాతం పన్ను రహితం. ఆపద సమయంలో కుటుంబ అవసరాలను తీర్చడానికి అంతర్నిర్మిత ప్రీమియం మినహాయింపు ఎంపిక. వివిధ అవసరాలకు సరిపోయేలా టాటా ఎఐఎ ప్లాన్లను రూపొందించింది.




స్మార్ట్‌పెన్షన్ సెక్యూర్ ప్లాన్‌లో స్మార్ట్ పెన్షన్ సెక్యూర్, స్మార్ట్ పెన్షన్ సెక్యూర్ ప్లస్ అనే రెండు ఎంపికలు ఉన్నాయి. ప్రణాళిక ప్రవేశ వయస్సు 35 నుండి 75 సంవత్సరాలు. వెస్టింగ్ వయస్సు 45 సంవత్సరాల నుండి రూపొందించబడింది.

## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఫిబ్రవరి 8:** దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుదల బాటపట్టాయి. క్రితం రోజున పెరుగుదలకు బ్రేకిచ్చిన పసిడి ధరలు శనివారం స్వల్పంగా పెరిగాయి. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంకు గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీరేట్లు, నగల మార్కెట్లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు వంటి ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.79,450, 24 క్యారెట్ల పసిడి ధర 10గ్రాములకు రూ.86,670 వద్ద ఉన్నాయి. శుక్రవారంతో పోలిస్తే రూ.150, రూ.160 చొప్పున పెరిగాయి. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.86,820, 22 క్యారెట్ల ధర రూ.79,960గా ఉన్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.79,450గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.86,670గా ఉన్నాయి. దేశవ్యాప్తంగా వెండి ధరల్లో శనివారం ఎలాంటి కదలిక లేదు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ రూ.1,07,000 వద్ద, ఢిల్లీలో రూ.99,500 వద్ద నిలకడగా ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.